ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం : fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

9-5-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 98 పేజీలు : 10+4 వెల : 6.50


నేడు ఇంటర్ ఫలితాలు వెల్లడి 2లో

**పసిబిడ్డను రూ. 3 లక్షలకు అమ్మిన తల్లి అరెస్టు** 5లో

## మణిపూర్ నుంచి హైదరాబాద్‌కు
# తెలంగాణ విద్యార్థులు
## రెండు ప్రత్యేక విమానాల్లో రాక



సోమవారం మణిపూర్ నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ చేరుకున్న తెలంగాణ విద్యార్థులు

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** అల్లర్లతో అట్టుడుకుతున్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో చిక్కుకున్న తెలంగాణ విద్యార్థులు 106మంది సోమవారం రెండు ప్రత్యేక విమానాల్లో హైదరాబాద్‌కు చేరుకున్నారు. మణిపూర్ రాజధాని ఇంఫాల్ నుంచి రెండు ప్రత్యేక విమానాలు కోల్‌కతా మీదుగా నేరుగా శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్నాయి. మొదటి విమానం మధ్యాహ్నం రాగా రెండవది సాయంత్రం వచ్చింది. మొదటి విమానంలో 72 మంది, రెండవ విమానంలో 34 మంది వున్నారు. కాగా మణీపూర్ నుంచి వచ్చిన విద్యార్థులకు రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి స్వాగతం పలికారు. ఆయన వెంట స్థానిక ఎంఎల్‌ఏ ≫2

## టెక్సాస్ కాల్పుల్లో రంగారెడ్డి జడ్జి కుమార్తె మృతి



ఐశ్వర్య (ఫైల్)

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్),/ నేరేడుచర్లటౌన్ మే 8 ప్రభాతవార్త:** అమెరికాలో మరోసారి తుపాకీ పేలింది. ఈ తుపాకీ పేలుళ్లలో హైదరాబాద్ యువతి ఐశ్వర్య మూల్యం చెల్లించుకోవలసి వచ్చింది. అమెరికాలో విద్యాభ్యాసం కోసం వెళ్లి అక్కడే ఉద్యోగం చేస్తూ ఆమె స్థిరపడింది. కూతురి మరణం వార్తతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. నగరంలోని సరూర్‌నగర్‌కు చెందిన రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయమూర్తి నర్సిరెడ్డి అరుణల కూతురు తాటికొండ ఐశ్వర్యారెడ్డి(27) టెక్సాస్‌లోని ప్రీమియం అవుట్‌లెట్ మాల్‌లో జరిగిన కాల్పుల్లో మృతి చెందింది. వీరి స్వస్థలం నల్గొండ జిల్లా నేరేడుచర్ల. కాగా మృదురాలి తండ్రి నర్సిరెడ్డి న్యాయవాది వృత్తి చేస్తూ అంచలంచెలుగా ఎదిగి ≫7



నార్సింగిలో సోమవారం హరేకృష్ణ హెరిటేజ్ టవర్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న సిఎం కెసిఆర్

## మత మౌఢ్యం రగిల్చే వారితోనే
# ముప్పు

**హరేకృష్ణ హెరిటేజ్ టవర్ భూమిపూజలో సిఎం కెసిఆర్**

రూ.25 కోట్లు ప్రకటించిన సిఎం

7లో

**సింగరేణిని ప్రైవేటీకరిస్తే**

## రామగుండం అగ్నిగుండమే

**గోదావరిఖని సభలో కేంద్రానికి మంత్రి కెటిఆర్ వార్నింగ్**

2లో

# ఇది నియంత సర్కార్

తెలంగాణ బిఆర్ఎస్ నేతల జాగీరు కాదు..

యువత బలిదానాల వల్లే తెలంగాణ సాకారమైంది..

ఉద్యోగాలు భర్తీ చేయలేదు కానీ పేపర్ లీక్ చేశారు

**నిరుద్యోగ భృతి రూ.4వేలు, ఉద్యమకారులకు రూ.25వేల పెన్షన్**

**సోనియమ్మ బిడ్డగా మాటిస్తున్నా.. యూత్ డిక్లరేషన్ అమలు చేస్తాం**

కాంగ్రెస్ యువ సంఘర్షణ సభలో ప్రియాంక

హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ పోస్టర్ ఆవిష్కరణ



సభలో ప్రసంగిస్తున్న ప్రియాంక గాంధీ



సోమవారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ యువ సంఘర్షణ సభకు హాజరైన అసంఖ్యాక ప్రజలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే8:** తెలంగాణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సరూర్‌నగర్‌లో నిర్వహించిన' యువ సంఘర్షణ' సభకు ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ అగ్ర నేత, ఎఐసిసి జాతీయ కార్యదర్శి ప్రియాంక గాంధీకి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. సోమవారం ఆమె కర్ణాటకలో ఎన్నికల ప్రచారం ముగించుకుని నేరుగా బేగంపేట ఏయిర్‌పోర్టుకు ప్రత్యేక విమానంలో చేరుకున్నారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో సరూర్‌నగర్‌కు చేరుకున్నారు. సాయంత్రం సరూర్‌నగర్ స్టేడియంలో జరిగిన కాంగ్రెస్ సభకు హాజరయ్యారు. అత్యంత వేడిలోనూ ≫2

# పర్మిషన్ ఉంటేనే ప్రకటనలు

## ప్రైవేటు జూ॥కాలేజీల అడ్వర్‌టైజ్‌మెంట్లపై మానిటరింగ్ కమిటీ

**ఐదుగురు సభ్యులతో ఏర్పాటు**

**ఉత్తర్వులు జారీ చేసిన ఇంటర్ బోర్డు**

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలు ఇకపై తమ ఇష్టానుసారం పత్రికలు, ఛానల్స్‌లో ప్రచారం చేసుకోవడానికి వీలు లేదు. ఇకపై పత్రికలు, ఛానల్స్‌లో ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలు ప్రచారం చేసుకోవడానికి ఇవ్వదలచిన అడ్వటైజ్‌మెంట్స్‌పై ముందుగానే ఇంటర్‌బోర్డు అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అడ్వటైజ్‌మెంట్స్‌ను మానిటరింగ్ చేయడానికి ఇంటర్ బోర్డు 5 సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఇకపై ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలు ఇవ్వాలనుకున్న అడ్వటైజ్‌మెంట్స్‌ను ముందుగానే ఈ కమిటీకి సమర్పించాల్సి ఉంటుంది. కమిటీ అనుమతించిన తరువాతనే వాటిని ప్రచారం చేసుకోవాల్సి ఉంటుందని ఇంటర్ బోర్డు కార్యదర్శి సోమవారం జారీ చేసిన ఆర్డర్స్‌లో పేర్కొన్నారు. కమిటీలో కంట్రోలర్‌ఆఫ్ ఎగ్జామ్స్(సీవోఈ), జాయింట్ సెక్రటరీ (ఎగ్జామ్స్), జాయింట్ సెక్రటరీ(అడ్మినిస్ట్రేషన్), జాయింట్ సెక్రటరీ(అకడమిక్), పబ్లిక్ రిలేషన్స్ ≫2






హైదరాబాద్ సరూర్‌నగర్‌లో కాంగ్రెస్ నిర్వహించిన బహిరంగ సభలో యూత్ డిక్లరేషన్‌ను విడుదల చేస్తున్న ప్రియాంక గాంధీ



ప్రియాంక గాంధీకి పోచంపల్లి చీరను అందజేస్తున్న భట్టి. చిత్రంలో రేవంత్, థాకరే, షబ్బీర్ అలీ, మధుయాష్కి, విహెచ్ తదితరులు

# ఇది నియంత సర్కార్

≫ సభకు భారీ ఎత్తున తరలివచ్చారని. తనకు ప్రేమ పూర్వకంగా స్వాగతం పలికిన ప్రతి ఒక్కరికి ప్రియాంకగాంధీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జైబోలో తెలంగాణ అంటూ ప్రసంగాన్ని ప్రారంభించారు. ' తెలంగాణ... ఇది కేవలం ఒక పటంలోని ప్రాంతం మాత్రమే కాదు. ఇక్కడి ప్రజలకు తెలంగాణ నేల కాదు, తల్లి వంటిదని, రాష్ట్ర సాధన కోసం శ్రీకాంతాచారి లాంటి ఎంతో మంది యువత ప్రాణత్యాగం చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మిత్రు లారా అంటూ తెలుగులో ప్రసంగించటే ప్రయత్నం చేశారు. ఈ సభలో కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.' అమరవీరులు ఏ ఆకాంక్షల,లక్ష్యాల కోసం ఉద్యమంలో చేరి ప్రాణాలు అర్పించారో, అవి నెరవేరలేదు. నీళ్లు,నిధులు,నియామకాల కోసం యువత ఉద్యమించారు. తెలంగాణ కోసం ఎందరో బలిదానాలు చేశారు. మా కుటుంబం కూడా ఎన్నో త్యాగాలు చేసింది. ఆ బాధ ఏంటో మాకు తెలుసు. యువత బలిదానాల వల్లే తెలంగాణ స్వప్నం సాధ్యమైందన్నారు. రాష్ట్ర ఏర్పాటు నిర్ణయం చాలా కఠినమైంది. తెలంగాణ ఇవ్వాలనే నిర్ణయం అంత ఈజీగా చేసింది కాదు. ఇందుకోసం సోనియా ఎంతో మథన పడ్డారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలన్న తపన సోనియాకు ఉంది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ప్రత్యేక రాష్ట్రం ఇవ్వలేదు. ప్రజల ఆకాంక్షలు నెరవేరాలనే ఆమె రాష్ట్ర ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాకపోయినా ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని భావించాం. కానీ అలా జరగలేదని పేర్కొన్నారు.

సోనియా తెలంగాణ ఇచ్చి 9 ఏళ్లయినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని ఆరోపించారు. ఆత్మబలిదానాలు వృథా కావద్దని సోనియా తెలంగాణ ఇచ్చారని, తెలంగాణ కోసం అన్ని వర్గాల వారు పోరాడారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నియంతృత్వంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రభుత్వం కాదు, నయా జాగీర్దార్ తరహాలో బిఆర్ఎస్ పాలన కొనసాగుతోందని, బిఆర్ఎస్ నేతలు తెలంగాణను తమ జాగీరులా భావిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని కెసిఆర్ హామీ ఇచ్చారని, ఇంటికో ఉద్యోగం వచ్చిందా? అని ప్రజలను ఉద్దేశించి ప్రశ్నించారు. ఐదేళ్లుగాకుండా టిఎస్‌పిఎస్‌సి ప్రశ్న పత్రాలు లీక్ చేశారని ఆరోపించారు. ఉద్యోగాల భర్తీ చేయట్లేదని, నిరుద్యోగ భృతి ఇవ్వట్లేదన్నారు. రాష్ట్రంలో 30లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని, ప్రభుత్వ వర్సిటీలు ఏర్పాటు కావడం లేదని,ప్రభుత్వ వర్సిటీలు ఏర్పాటు కావడం లేదన్నారు. ప్రైవేటు యూనివర్సిటీలవల్లనే విద్యార్థులను దోచుకుంటున్నారని తెలిపారు.తెలంగాణ ఏర్పడ్డాక 8వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ప్రియాంక తెలిపారు. నిరుద్యోగ భృతి రూ.3వేలు ఇస్తామన్నారు. ఇప్పుడు ఏమైంది? అని ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు రూ.4వేలు భృతి ఇస్తామని ప్రకటించారు. యువతకు రూ10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు ఇస్తామని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు రూ. 25వేల గౌరవ పెన్షన్ ఇస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామని, ప్రైవేట్ సంస్థల్లో 75శాతం ఉద్యోగాలు స్థానికులేనని ప్రకటించారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలు లేక లక్షలాది మంది నిరుద్యోగులు అల్లాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మరో పక్కో పరీక్షల పేపర్లు లీక్ అవుతున్నాయని, పేపర్ లీక్‌పై ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. బడ్జెట్‌లో విద్యకు కేటాయింపులు తగ్గించారని ధ్వజమెత్తారు. ప్రతి వ్యక్తిపై రూ.వేల అప్పులు మోపారని ఆరోపించారు.

**ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి**

దేశం కోసం నా కుటుంబీకులు కూడా అమరులయ్యారు. దేశం ఇందిరాగాంధీ,రాజీవ్‌గాంధీ కూడా అమరులయ్యారని పేర్కొన్నారు. ఇందిరమ్మ చనిపోయి ఏళ్లు గడిచినా ఆమెను ప్రజలు స్మరించుకున్నారని, నేను ఇందిరమ్మను స్మరిస్తూ సరికొత్త ఇందిరాగాంధీలా ఆమె ఆశయాలు నెరవేర్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడ చూసినా కాంగ్రెస్ చేసిన పనులను పేర్లు మార్చి తమవిగా చెప్పుకొంటున్నారన్నారు. మీరు మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మీ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల వేళ విజ్ఞతతో వ్యవహరించకపోతే నష్టపోయేది ప్రజలేనని తెలిపారు. ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన బాధ్యత రాష్ట్ర ఊయువతపై ఉందన్నారు. యువతను జాగృతం చేయడానికే ఇక్కడికి వచ్చానని, తెలంగాణను పరరిక్షించుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర యువతపై ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలు నెరవేరుస్తామన్నారు. అలా జరగకపోతే మమ్మల్ని పక్కన పెట్టండీ, తెలంగాణ ప్రజలను ఇకపై కలుస్తూనే ఉంటానని తెలిపారు.ఈ సభ ద్వారా యూత్ డిక్లరేషన్‌ను ప్రకటిస్తున్నామని, మే అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీల ప్రతి ఒక్కటి నెరవేర్చుతామన్నారు. హామీలను వేదికపై ఉన్న కాంగ్రెస్ పెద్దలందరూ నెరవేర్చుతారని, ఒకవేళ హామీలు నెరవేర్చకపోతే మళ్లీ అధికారంలోకి రాకుండా కాంగ్రెస్ పార్టీని పక్కన పెట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఉద్యోగ నియామకాల కోసం తప్పకుండా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని, యువతీ యువతుల కోసం ప్రత్యేకంగా నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ చేస్తామన్నారు. సోనియమ్మా బిడ్డగా మాట ఇస్తున్నా, కాంగ్రెస్ ప్రభుత్వంలో యూత్ డిక్లరేషన్ అమలు చేసి తీరుతామని పేర్కొన్నారు. కాంగ్రెస్ అబద్ధపు వాగ్దానాలు చేయని, ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తామని ప్రియాంకగాంధీ ప్రకటించారు.

**షెడ్యూల్‌లో మార్పులు, తిరిగి ఢిల్లీకి పయనం**

సరూర్‌నగర్ సభ ఆలస్యం కారణంగా ప్రియాంకగాంధీ షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. సూర్యాస్తమయం కావడంతో ఆమె రోడు మార్గాన బేగంపేట్ ఎయిర్‌పోర్టుకు వెళ్లారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి పయనమయ్యారు.

# పర్మిషన్ ఉంటేనే ప్రకటనలు

≫ ఆఫీసర్(పీఆర్‌వో)తో కమిటీని ఏర్పాటు చేసింది. కాలేజీలు తమ కాలేజీకి సంబంధించిన వివరాలను.. అలాగే విద్యార్థులు సాధించిన విజయాలను ప్రచారం చేసుకోవడానికి ఇవ్వాల్సిన అడ్వటైజ్‌మెంట్ వివరాలను ముందుగానే ఆయా కాలేజీలు కమిటీకి సమర్పించాల్సి ఉంటుంది. కాలేజీలు సమర్పించిన వాటిలో ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే కమిటీ ప్రతిపాదించనుంది. అలా కమిటీ అనుమతి పొందిన తరువాత మాత్రమే ఆయా కాలేజీలు తాము అనుకున్న వివరాలను అడ్వటైజ్‌మెంట్స్ రూపంలో ఇవ్వాల్సి ఉంటుంది. అనుమతి కోసం కాలేజీలు పీఆర్‌వోకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అలా దరఖాస్తు చేసుకున్న అనంతరం కమిటీ స్క్రూటినీ చేస్తుంది. కమిటీ స్క్రూటినీ చేసి అనుమతి ఇచ్చిన అనంతరం ఆయా కాలేజీలు రూపొందించుకున్న అడ్వటైజ్‌మెంట్స్‌ను పత్రికలు, ఛానళ్ల ద్వారా ప్రచారం చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఇప్పటి వరకు రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలు తమ ఇష్టానుసారంగా తమకు నచ్చిన విషయాలతో పత్రికలు, ఛానళ్లల్లో ప్రచారం చేసుకునేవి. కానీ ఇకపై అలా కాకుండా వారు ఇవ్వాలనుకున్న ప్రకటనలను ఇంటర్ బోర్డు ఏర్పాటు చేసిన మానిటరింగ్ కమిటీ అనుమతి ఇస్తేనే ప్రకటనలను పత్రికలు, ఛానళ్ల ద్వారా ప్రచారం చేసుకోవాల్సి ఉంటుంది. రాష్ట్రంలో సుమారు 1500 పైగా ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలున్నాయి. వాటలో సుమారు 500 వరకు కార్పొరేట్ కాలేజీలున్నాయి.. వాటితోపాటు మరో 200 నుంచి 300 వరకు ప్రైవేటు కాలేజీలు కూడా పత్రికలు, ఛానళ్లలో ప్రకటనలు జారీ చేస్తున్నాయి. ఇకపై ఆయా కాలేజీలన్నీ కూడా తమ ప్రకటనలను ఇంటర్ బోర్డు ఏర్పాటు చేసిన మానిటరింగ్ కమిటీ అనుమతి పొందిన తరువాతనే ప్రచారం చేసుకోవాల్సి ఉంటుంది.

# సింగరేణిని ప్రైవేటీకరిస్తే రామగుండం అగ్నిగుండమే

## గోదావరిఖని సభలో కేంద్రానికి మంత్రి కెటిఆర్ వార్నింగ్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థను ప్రైవేటీకరిస్తే ఊరుకునేది లేదని రాష్ట్ర ఐటి, పురపాలక శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కేంద్రాన్ని హెచ్చరించారు. రామగుండం నియోజక వర్గంలో మంత్రి కెటిఆర్ సోమవారం పర్యటించారు. నగర పాలక సంస్థ పరిధిలో 112.65కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి పైలాన్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అధ్యక్షతన నిర్వహించిన రామగుండం నవ నిర్మాణ బహిరంగ సభలో మంత్రి కెటిఆర్ పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రానికి కొంగు బంగారంలా ఉన్న సింగరేణి సంస్థను ప్రైవేట్ వ్యక్తులకు దారాదత్తం చేయాలని కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కారును కుట్రలు పన్నుతుందని ఆయన ఆరోపించారు. ఈ పరంపరలోనే తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి సంస్థ పరిధిలోని నాలుగు బొగ్గు బ్లాక్‌లను బహిరంగంగా నాలుగు బొగ్గు బ్లాక్‌లను వేలం వేయాలని కేంద్ర సర్కారు ప్రకటించిందని ఆయన గుర్తు చేశారు. సింగరేణి పరిధిలో ఉన్న బొగ్గు బాక్టలను ప్రైవేట్ పరం చేస్తే సింగరేణి కార్మికులు చూస్తూ ఊరుకోరని రామగుండం అగ్ని గుండంగా మారుతుందని కేంద్రాన్ని హెచ్చరించారు.హైదరాబాద్‌కు ఇవాళ ప్రియాంక గాంధీ వచ్చి కుటుంబ పాలన జరుగుతుందని విమర్శించడం గొంగట్లో కూర్చొన్ని ఈకలు ఏరినట్లుందని ఉదహరించారు. కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలం అయ్యినందు వల్లనే దేశంలో అనేక ప్రాంతీయ పార్టీలు అధికారాన్ని కొనసాగిస్తున్నాయని ఆయన అన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మున్సిపల్ అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరిన మేరకు వంద కోట్ల రూపాయలు మంజూరు చేస్తామని కెటిఆర్ ప్రకటించారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభలో రాష్ట్ర మంత్రులు మహమూద్ అలీ, ఇంద్రకరణ్ రెడ్డి, పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత, శాసన మండలి చీఫ్ విప్ భాను ప్రసాద్ రావు, ఎమ్మెల్సీ ఎల్.రమణ, ప్రభుత్వ విప్ బాల్కసుమన్, ఎమ్మెల్యేలు దాసరి మనోహర్ రెడ్డి, దివాకర్ రావు తదితరులున్నారు.

# హైదరాబాద్‌కు తెలంగాణ విద్యార్థులు

≫ ప్రకాష్ గౌడ్‌తో పాటు సీనియర్ ఐఎఎస్ అధికారులు జయేష్ రంజన్, జిఎడి కార్యదర్శి శేషాద్రి, ఢిల్లీలో తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, పోలీసు సంక్షేమ విభాగం అద నపు డిజి అభిలాష్ బిస్త్, సిఐడి చీఫ్ మహేష్ భగవత్, గ్రే హౌండ్స్ అదనపు డిజి విజయ్ కుమార్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్, మహిళా భద్రత విభాగం డిఐజి సుమతి తదితరులు స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులతో పాటు వారి వెంట వచ్చిన సాధారణ పౌరులను వారి స్వస్థలాలకు పంపేందుకు సర్కారు బస్సులు ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మణిపూర్ నుంచి వచ్చిన విద్యార్థులు, సాధారణ పౌరుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వాస్తవానికి ఆదివారం సాయంత్రమే వీరంతా హైదరాబాద్‌కు రావాల్సి వున్నా మణిపూర్ రాజధాని ఇంపాల్‌లో వాతావరణం బాగాలేక పోవడంతో ఆలస్యమయ్యింది. మణిపూర్‌లో గిరిజనులు, గిరిజనేతరుల మధ్య రిజర్వేషన్ల విషయంలో చెలరేగిన వివాదం హింసాత్మకంగా మారడంతో అక్కడ నిట్, ఐఐటిలో చదువుకుంటున్న తెలంగాణ విద్యార్థు లతో పాటు ఇతరులు ఇబ్బందులకు గురికాగా వీరిని వెంటనే హైదరాబాద్‌కు రప్పించేందుకు సర్కారు చర్యలు తీసుకోవడంతో పాటు అక్కడ చిక్కుకున్న వారికోసం ప్ర త్యేకంగా హెల్ప్‌లైన్ కూడా ఏర్పాటు చేయడం తెలిసిందే. ఇదే సమయంలో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, డిజిపి అంజనీ కుమార్‌లు ఈ విషయంలో కేంద్ర హోం శాఖ ఉన్నతాధికారులు, మణిపూర్ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ పరిస్థితులను పర్యవేక్షించారు. సర్కారు చేబట్టిన చర్యలు ఫలించి మణిపూర్‌లో చిక్కుకున్న వారంతా సోమవారం హైదరాబాద్‌కు సురక్షితంగా చేరుకున్నారు.

**భవిష్యత్తులో ఇబ్బందులు లేకుండా చూస్తాం...మంత్రి మల్లారెడ్డి హామీ**

ఇదిలావుండగా మణిపూర్‌లో చదువుకుంటూ అల్లర్ల కారణంగా అర్థాంతరంగా వెనక్కు వచ్చిన తెలంగాణ విద్యార్థులకు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని మంత్రి మల్లారెడ్డి హామీ ఇచ్చారు. మణీపూర్ నుంచి క్షేమంగా హైదరాబాద్ చేరుకున్న విద్యార్థులతో ఆయన కొద్దిసేపు మాట్లాడి వారి సమస్యలను తెలుసు కున్నారు. అక్కడ చదువుకుంటున్న విద్యార్థులకు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటామని ఆయన తెలిపారు. మణిపూర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొనకుంటే విద్యార్థుల చదువులకు ఇక్కడే ఏదో ఒక ఏర్పాటు చేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. విద్యార్థులు ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. కాగా మణిపూర్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన విద్యార్థులు మాట్లాడుతూ తాము కొన్ని రోజుల పాటు అక్కడ తీవ్రంగా ఇబ్బందులకు గురైనట్లు తెలిపారు. హాస్టళ్లలోనే వుండాల్సి వచ్చిందని, భయాందోళనల మధ్య గడపాల్సి వచ్చిందని వారు తెలిపారు. కాగా తమ పిల్లలను క్షేమంగా హైదరాబాద్‌కు తీసుకువచ్చినందు కు విద్యార్థుల తల్లిదండ్రులు తెలంగాణ సర్కారుకు కృతజ్ఞతలు తెలిపారు.

**వారం - వర్జ్యం**

9-5-2023 మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తె భరణి
చవితి సా.05-25; మూల రా.07-11
వర్జ్యం సా.05-39 ల 07-11
తిరిగి తె.04-13 ల 05-43
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

**వార్తాఫలం**

**మేషం:** వ్యాపారులకు యథాతథం. విద్యార్థులకు పరీక్షల్లో విజయం.

**వృషభం:** సామాన్య ధన లాభం. శుభ కార్యాలకు అనుకూలం.

**మిథునం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**కర్కాటకం:** వ్యాపారులకు పోటీ అధికం. బాల్య మిత్రులను కలుసుకుంటారు.

**సింహం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. విద్యార్థులకు అపూర్వ విజయం.

**కన్య:** ఉత్సాహంగా గడుస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**తుల:** వాహన యోగం. సాహిత్య సభల్లో పాల్గొంటారు. ఖర్చులను నియంత్రిస్తారు.

**వృశ్చికం:** క్రయ-విక్రయాలు సామాన్యం. రుణాలు లభిస్తాయి. ప్రయాణ సూచన.

**ధనుస్సు:** ఖర్చులధికం. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. శుభ వార్తలు వింటారు.

**మకరం:** రుణాలు చేస్తారు. చోర భయం పొంచి వుంది, అప్రమత్తంగా ఉండండి.

**కుంభం:** వృథా సంచారం చేస్తారు. అద నపు ఆదాయ మార్గాలకై అన్వేషిస్తారు.

**మీనం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. ఆలోచనల్లో స్థిరత్వం ఏర్పడుతుంది.

-పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# నేడు ఇంటర్ ఫలితాలు

## విడుదల చేయనున్న మంత్రి సబిత

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మార్చి 15 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫలితాలను నేడు(మంగళవారం) విడుదల చేయనున్నారు. ఇంటర్ ఫలితాలను నేడు(మంగళవారం) విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి నాంపల్లిలోని ఇంటర్ బోర్డులో విడుదల చేయనున్నారు. ఇంటర్ మొదటి సంవత్సరంతోపాటు ద్వితీయ సంవత్సరం ఫలితాలను కూడా నేడే విడుదల చేయనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మార్చి 15 నుంచి ఏప్రిల 04 వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరిగాయి. ఇంటర్ పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 1473 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలను ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించారు.

పరీక్షలకు 9,47,699 మంది పరీక్ష ఫీజును చెల్లించగా.. ఫీజు చెల్లించిన వారిలో 96 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. రాష్ట్రంలో 14 కేంద్రాల్లో ఇంటర్ మూల్యాంకనం ప్రక్రియను నిర్వహించారు. ఇంటర్ సంస్కృతం జవాబు పత్రాలకు సంబంధించిన మూల్యాంకనాన్ని మార్చి 24 నుంచే ప్రారంభించగా.. సబ్జెక్టులు.. మిగిలిన లాంగ్వేజెస్‌కు సంబంధించి మొత్తం 4 విడతల్లో మూల్యాంకనాన్ని పూర్తి చేశారు.

# కర్ణాటకలో ముగిసిన ప్రచారం



బెంగళూరులో సోమవారం ఆర్టీసీ బస్సులో ఎన్నికల ప్రచారం చేస్తున్న రాహుల్

## చివరి రోజున రాహుల్ వినూత్న ప్రచారం

## బస్సులో మహిళలతో ముచ్చటించిన కాంగ్రెస్ నేత

**బెంగళూరు, మే 8:** కర్ణాటకలో ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. కర్నాటక అసెంబ్లీలో మొత్తం 224 స్థానాలుండగా.. ఈ నెల 10న ఒకే విడతలో పోలింగ్ జరగనున్నది. 13న ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 2613మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లను ఎన్నికల సంఘం ఇప్పటికే పూర్తి చేసింది. అవసరమైన భద్రతా ఏర్పాట్లపై దృష్టి సారించింది. ముందస్తు సర్వేల ప్రకారం ప్రధాన పోటీ అధికార బిజెపి, ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ మధ్యేనని వెల్లడైంది. అయితే, జెడి(ఎస్) కూడా కొన్ని స్థానాలు గెలుచుకోనున్నది.

చివరిరోజు ప్రచారంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఒకింత వెరైటీని ప్రదర్శించారు. బెంగళూర్ కన్నింగ్‌హామ్ రోడ్డు పక్కన ఉన్న కేఫ్ కాఫీ డ్డే షాపులో ఓ కప్పు కాఫీ తాగారు. పక్కనే బిఎంటిసి బస్టాప్ ఉండగా, అక్కడ ఉన్న విద్యార్థులు, మహిళా ఉద్యోగులతో ఆ రాష్ట్ర సమస్యలపై ముచ్చటించారు. ఆ తర్వాత బస్సులో ప్రయాణిస్తూ మహిళలతో మాట కలిపారు. తమ ప్రభుత్వం అధికారం చేపడితే మహిళలకు ప్రకటించిన గృహలక్ష్మి పథనం, రాష్ట్రంలోని బస్సుల్లో ఉచిత ప్రయాణం గురించి వారికి వివరించారు. గృహలక్ష్మి పథకం కింద ఇంటి యజమానురాలికి నెలకు రూ.2000 చొప్పున ఇస్తామని కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో పేర్కొంది.

కాంగ్రెస్ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించినవారిలో ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే, యుపిఎ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ, ఆ పార్టీ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ, పిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్, మాజీ సిఎం సిద్ధరామయ్య, తదితరులున్నారు.

**25 నియోజకవర్గాల్లో ప్రధాని మోడీ ప్రచారం**

మరోవైపు కర్నాటకలో మరోసారి అధికారం చేపట్టేందుకు బిజెపి తన సర్వశక్తుల్నీ వడ్డింది. డబుల్‌ఇంజిన్ సర్కార్ అంటూ ఇతర రాష్ట్రాల్లో ఇచ్చిన నినాదాన్నే ఇక్కడా వల్లె వేసింది. ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేసి..వాటిని లింగాయతులు, వక్కలింగ వర్గాలకు కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. చివరి దశ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీని రంగంలోకి దించింది. 25 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో భారీ బహిరంగసభలు, మెగా రోడ్‌షోలను ప్రధాని నిర్వహించారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్‌షా,రాజ్‌నాథ్‌సింగ్, నితిన్ గడ్కరీ, స్మృతి ఇరానీ, యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్, మధ్యప్రదేశ్ సిఎంశివరాజ్‌సింగ్ చౌహాన్, అస్సాం సిఎం బిశ్వ శర్మ, కర్నాటక సిఎం బసవరాజ్ బొమ్మై, మాజీ సిఎం యెడియూరప్ప, కన్నడ సినిమా హీరో కిచ్చా సుదీప్, తదితర నేతలు తమ అభ్యర్థుల తరఫున జోరుగా ప్రచారం సాగించారు. జెడిఎస్ ప్రచారం మాత్రం ఏమంత హడావుడి లేకుండా సాగింది. రైతులకు పలు సంక్షేమ పథకాలను ఈ పార్టీ ప్రకటించింది. ప్రధానంగా రైతులు, వ్యవసాయ రంగం అభివృద్ధి ఎజెండాను ఈ పార్టీ తమ ఎన్నికల ప్రచారంలో చెప్పుకుంది. జెడిఎస్ వ్యవస్థాపకుడు హెచ్‌డి దేవగౌడ, ఆయన కుమారుడు, మాజీ సిఎం కుమారస్వామి, తదితర నేతలు తమ అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించారు.

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:08/05/23

DAY - SINGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 187148
2nd Prize Rs.7000/- 10186
3rd Prize Rs.3500/-
17016 18800 19047 22636 24415
25689 51953 58263 84196 89772
4th Prize Rs.200/-
1033 2756 3785 3832 4579 4873 5545
7311 8756 9667
5th Prize Rs.100/-
0620 0912 1930 3213 3923 4320 5746
6339 7023 8527
6th Prize Rs.50/-
0001 1089 3037 4504 5776 7485 9222
0008 1491 3238 4758 5865 7496 9242
0073 1629 3326 4835 5900 7513 9414
0097 1634 3418 4933 5910 7516 9446
0254 1790 3528 5011 6049 7540 9572
0315 1819 3716 5072 6127 7667 9590
0328 2083 3786 5092 6252 7735 9654
0492 2188 3807 5210 7070 8311 9742
0532 2244 3812 5234 7078 8419 9801
0557 2331 4054 5243 7101 8683 9923
0700 2795 4110 5334 7180 8862
0788 2891 4141 5355 7203 8961
0914 2910 4341 5523 7264 8986
1057 2977 4494 5525 7344 9041
1083 3008 4502 5578 7449 9104

DAY - KUIL SERIES Dr No:186
1st Prize Rs.100000/- 568793
2nd Prize Rs.7000/- 46297
3rd Prize Rs.3500/-
43636 52129 52627 54217 57131
71978 90774 93737 94669 98746
4th Prize Rs.200/-
0891 1922 3148 3914 4260 5408 5498
9224 9244 9933
5th Prize Rs.100/-
0304 3391 4009 4407 5025 5314 5418
5611 6277 6574
6th Prize Rs.50/-
0023 1932 2937 4352 5637 6636 8850
0099 2053 3046 4463 5638 6637 8855
0314 2087 3120 4572 5666 6662 8923
0604 2117 3204 4670 5749 6796 8962
0650 2245 3254 4788 5869 6840 9255
0756 2317 3343 4823 5880 6883 9328
0791 2410 3384 4844 5999 6891 9356
0853 2469 3467 4881 6020 7647 9626
1113 2545 3556 4942 6032 7874 9673
1174 2578 3617 5031 6330 7962 9800
1367 2604 3625 5034 6349 8156
1394 2668 3901 5172 6427 8198
1744 2705 4088 5277 6470 8317
1781 2867 4104 5427 6488 8445
1785 2932 4168 5519 6562 8754

**ROSA DEAR ROYAL MONDAY**
DrawDate on:08/05/23

DAY - ROSA SERIES Dr No:186
1st Prize Rs.100000/- 419442
2nd Prize Rs.7000/- 00931
3rd Prize Rs.3500/-
00926 06204 15716 16060 18648
20944 21307 33045 64580 66531
4th Prize Rs.200/-
2278 2496 3077 3733 4536 4623 6135
6957 9069 9734
5th Prize Rs.100/-
1095 3251 4848 5109 5290 5990 6144
8575 9830 9898
6th Prize Rs.50/-
0089 1454 2609 4018 5508 7702 9204
0133 1489 2839 4028 5524 7776 9326
0181 1650 2902 4052 5630 7807 9362
0222 1795 2928 4072 5707 7865 9486
0223 1818 2936 4326 5726 7916 9567
0343 1837 3079 4416 5952 7998 9585
0450 1871 3093 4428 6055 8260 9693
0454 1885 3423 4532 6339 8373 9808
0659 1888 3446 4686 6420 8585 9952
0685 1917 3585 4921 6753 8636 9964
0718 2055 3859 5032 6826 8649
0748 2112 3896 5069 7147 8660
0833 2211 3942 5214 7203 8720
1115 2506 3976 5249 7207 8738
1128 2578 3988 5265 7598 8770

DAY - DEAR SERIES Dr No:186
1st Prize Rs.100000/- 836827
2nd Prize Rs.7000/- 98098
3rd Prize Rs.3500/-
13960 22952 26995 32924 43336
60634 68469 78079 87465 94449
4th Prize Rs.200/-
0389 0430 0733 1351 4984 5478 5692
6899 8338 9443
5th Prize Rs.100/-
0926 2016 2358 4288 5092 5251 5312
7731 8263 8772
6th Prize Rs.50/-
0056 2072 3857 5041 6171 7805 9046
0203 2149 3861 5413 6239 7874 9047
0225 2218 3947 5440 6328 7907 9087
0392 2401 4033 5455 6387 7976 9208
0534 2414 4158 5583 6509 8028 9317
0562 2537 4233 5730 6529 8052 9619
0645 2608 4374 5811 7027 8148 9653
0920 2690 4441 5860 7098 8166 9742
0984 2782 4478 5885 7143 8168 9799
0993 2821 4587 5895 7171 8242 9947
1157 3068 4600 5916 7242 8523
1244 3099 4644 5918 7525 8542
1246 3161 4707 6073 7531 8896
1247 3250 4886 6083 7605 8959
1730 3539 4971 6100 7709 8961

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:08/05/23

DAY - THANGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 162134
2nd Prize Rs.7000/- 38605
3rd Prize Rs.3500/-
14652 26442 34228 35497 39613
49299 54692 65648 65961 89970
4th Prize Rs.200/-
0078 0943 1928 2522 3098 4376 4387
4865 6647 8007
5th Prize Rs.100/-
1306 2596 2629 2648 3407 4243 4365
8781 9018 9027
6th Prize Rs.50/-
0116 2004 4022 4934 5886 7008 8484
0306 2054 4025 4975 5889 7105 8688
0491 2175 4105 4979 6068 7290 8771
1062 2297 4131 5147 6077 7577 8951
1194 2729 4143 5313 6334 7857 9020
1253 2953 4258 5394 6337 7864 9186
1298 3267 4545 5500 6344 7928 9418
1345 3436 4597 5505 6388 8000 9509
1454 3445 4645 5581 6511 8011 9662
1485 3635 4664 5696 6518 8041 9678
1512 3718 4738 5750 6589 8080
1688 3729 4747 5772 6822 8270
1782 3755 4760 5784 6935 8331
1843 3863 4837 5825 6958 8354
1938 3906 4847 5845 6966 8364

DAY - VAIRAM SERIES Dr No:45
1st Prize Rs.50000/- 276185
2nd Prize Rs.7000/- 34754
3rd Prize Rs.3500/-
02188 15130 22100 24494 31475
39195 44573 63806 85828 93918
4th Prize Rs.200/-
0348 1993 2429 3320 4029 4121 4944
4970 6460 8826
5th Prize Rs.100/-
0921 1033 1910 2065 2555 3173 5167
6585 7503 9098
6th Prize Rs.50/-
0059 1322 3022 4916 6591 7831 8858
0134 1426 3104 5046 6700 7880 8865
0213 1461 3127 5148 6737 7937 8921
0229 1496 3565 5184 6750 7962 8975
0302 1574 3676 5353 6837 8259 9007
0385 1636 3731 5376 6980 8316 9497
0391 1638 3943 5444 7167 8332 9541
0400 1795 3978 5491 7177 8430 9742
0475 1922 4280 5693 7325 8439 9911
0556 1934 4346 5800 7407 8457 9977
0754 1985 4619 5881 7550 8491
0864 2533 4746 5900 7578 8538
1219 2796 4813 6216 7582 8666
1252 2856 4833 6298 7693 8687
1307 2931 4849 6519 7771 8800

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:08/05/23

DAY - NALLANERAM SERIES Dr No:186
1st Prize Rs.50000/- 314967
2nd Prize Rs.7000/- 24860
3rd Prize Rs.3500/-
02814 05697 29260 45347 50457
50941 76450 76820 90856 92572
4th Prize Rs.200/-
2187 4657 5150 5434 6896 7162 8044
9196 9268 9668
5th Prize Rs.100/-
1100 1398 2864 3070 4336 5015 6903
7857 8703 9413
6th Prize Rs.50/-
0213 2230 3641 4812 6034 7689 8972
0219 2409 3646 4866 6121 7770 9029
0280 2419 3683 4919 6222 7785 9044
0338 2497 3694 5218 6304 7937 9053
0449 2662 3703 5222 6383 7958 9088
0543 2733 3704 5229 6479 7967 9215
0630 2836 3964 5235 6525 8191 9316
0696 3091 3965 5306 6802 8346 9519
0885 3103 4000 5411 7225 8465 9520
1261 3110 4062 5490 7238 8595 9628
1437 3119 4260 5645 7257 8610
1510 3248 4395 5730 7271 8825
1612 3565 4597 5749 7347 8830
1849 3596 4693 5876 7530 8840
2160 3600 4807 5940 7671 8890

DAY - MANI SERIES Dr No:45
1st Prize Rs.50000/- 593355
2nd Prize Rs.7000/- 60331
3rd Prize Rs.3500/-
20898 24212 36996 57121 63620
67269 83460 93224 96377 99842
4th Prize Rs.200/-
0856 1413 1597 2024 5801 6189 6730
7250 7384 8883
5th Prize Rs.100/-
1644 3106 4774 4896 5448 5932 6047
7693 7965 8312
6th Prize Rs.50/-
0058 0871 2272 3785 5420 6760 8656
0078 0997 2335 4363 5852 6852 8861
0113 1217 2392 4427 5860 6862 8976
0133 1392 2497 4429 5966 6868 9216
0227 1460 2507 4470 6104 6987 9524
0304 1563 2565 4600 6186 7041 9593
0369 1565 2645 4676 6425 7182 9664
0635 1768 3096 4835 6451 7295 9779
0679 1840 3163 4866 6461 7361 9799
0704 1976 3212 4982 6481 7441 9984
0708 1977 3229 5044 6540 7595
0732 2017 3362 5157 6608 7893
0828 2045 3395 5192 6699 8322
0839 2080 3577 5202 6735 8329
0848 2197 3745 5203 6744 8469

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:08/05/23

DAY - KUMARAN SERIES Dr No:186
1st Prize Rs.50000/- 168345
2nd Prize Rs.7000/- 78644
3rd Prize Rs.3500/-
25157 28818 29602 30564 39569
47295 59637 66093 79029 97757
4th Prize Rs.200/-
0372 0622 1410 1943 2626 3186 6026
8029 9671 9985
5th Prize Rs.100/-
0544 0631 1163 1550 3840 4687 4717
4957 7715 7805
6th Prize Rs.50/-
0006 1991 3170 4978 6062 7862 9103
0163 2087 3383 5148 6122 7894 9201
0222 2103 3528 5169 6126 7954 9378
0313 2116 3707 5183 6185 8068 9381
0590 2138 3794 5243 6193 8158 9407
0612 2237 4055 5503 6271 8275 9531
0653 2321 4223 5506 6278 8342 9571
0821 2533 4310 5510 6320 8481 9582
0987 2631 4514 5533 6529 8521 9598
1133 2653 4563 5541 6752 8629 9752
1179 2708 4651 5583 6763 8761
1209 2718 4720 5639 6818 8801
1279 2735 4850 5664 6941 8803
1581 2918 4929 5674 7450 8900
1699 3082 4956 6015 7624 8930

DAY - VISHNU SERIES Dr No:186
1st Prize Rs.50000/- 643133
2nd Prize Rs.7000/- 34317
3rd Prize Rs.3500/-
03766 06356 18224 29101 41669
46239 48435 52957 58506 81282
4th Prize Rs.200/-
0867 2932 3086 4862 5160 5727 6377
9232 9672 9792
5th Prize Rs.100/-
1139 1442 2330 3704 3739 4318 5271
6598 8946 9926
6th Prize Rs.50/-
0011 1649 2928 4359 5997 7394 8960
0085 1832 2941 4411 6104 7453 9095
0089 1842 3256 4655 6126 7625 9106
0292 1885 3284 4798 6166 7790 9160
0434 1897 3321 4808 6178 7824 9388
0484 2044 3450 4894 6246 8000 9416
0524 2069 3484 4899 6604 8005 9524
0642 2073 3721 4998 6710 8041 9574
0704 2086 3856 5207 6783 8175 9700
0751 2228 4062 5225 6825 8284 9739
1237 2253 4141 5394 6866 8656
1455 2580 4183 5491 7144 8672
1475 2648 4205 5527 7153 8674
1500 2791 4264 5811 7306 8717
1614 2854 4352 5918 7331 8908

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:08/05/23

DAY - SWARNALAXMI SERIES Dr No:186
1st Prize Rs.50000/- 532728
2nd Prize Rs.7000/- 65136
3rd Prize Rs.3500/-
19148 21207 32516 43429 54352
65620 76217 76674 87868 98913
4th Prize Rs.200/-
0094 1708 3137 3579 3766 4001 5051
6565 7361 7450
5th Prize Rs.100/-
0847 1013 1996 2147 2803 3563 7183
7824 8333 9886
6th Prize Rs.50/-
0066 1541 3216 4603 6117 7614 9150
0137 1570 3221 4722 6123 7712 9160
0395 1751 3391 4733 6393 7896 9194
0557 1913 3649 4905 6499 7988 9382
0631 2022 3884 4932 6548 8005 9420
0782 2069 4145 5092 6587 8081 9481
0960 2131 4189 5109 6637 8173 9542
1191 2132 4225 5447 6821 8519 9568
1224 2219 4290 5619 6882 8533 9655
1250 2815 4329 5642 6946 8535 9975
1260 2839 4341 5842 7028 8585
1297 2960 4357 5937 7054 8865
1347 3120 4538 6045 7057 9074
1442 3158 4551 6056 7391 9080
1444 3192 4559 6109 7464 9102

DAY - LION SERIES Dr No:45
1st Prize Rs.50000/- 218221
2nd Prize Rs.7000/- 42921
3rd Prize Rs.3500/-
18836 29200 29985 31711 42404
53490 64704 75592 86331 97183
4th Prize Rs.200/-
1180 3603 3618 4174 5387 6161 6504
8271 8872 9800
5th Prize Rs.100/-
1800 2184 3060 3607 3997 4383 7770
8158 8371 8525
6th Prize Rs.50/-
0002 2045 3244 4609 6125 7370 8748
0034 2143 3289 4667 6137 7385 8900
0062 2380 3451 4730 6171 7451 8908
0206 2387 3581 4758 6172 7494 8947
0325 2637 3646 4949 6220 7541 9121
0497 2703 3664 4955 6452 7545 9212
0527 2743 3676 5319 6540 7558 9353
0585 2755 3777 5512 6619 7653 9412
0710 2757 3991 5578 6621 7666 9903
0769 2784 4069 5848 6739 7976 9992
0857 2895 4105 5928 6741 8129
1067 2969 4111 5935 6766 8319
1329 2998 4120 6003 6939 8334
1553 3017 4275 6042 7009 8376
1836 3028 4472 6092 7247 8493

# యూత్ కమిషన్‌తో యువతను ఆదుకుంటాం



## రూ.10 లక్షల వడ్డీలేని రుణాలు అందిస్తాం
## ఉద్యమకారులపై కేసులు ఎత్తేస్తాం
## నిరుద్యోగులకు రూ.4 వేల భృతి
## యువ సంఘర్షణ సభలో యూత్ డిక్లరేషన్
## వెల్లడించిన టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న అమరులను ఉద్యమ వీరులను గుర్తించి వారి కుటుంబాలకు రూ.25వేల పెన్షన్ అందిస్తామని, ఉద్యమ కారులపై కేసులు ఎత్తేసి గుర్తింపుకార్డు అందిస్తామని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ప్రకటించారు. సోమవారం సరూర్‌నగర్ స్టేడియంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన యువ సంఘర్షణ సభలో యూత్ డిక్లరేషన్‌ను రేవంత్‌రెడ్డిని ప్రకటించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ యువత భవితే కాంగ్రెస్ నినాదం, అమరుల ఆశయ సాధన కాంగ్రెస్ విధానం అన్నారు. మనకు అండగా ఉండాలని ప్రియాంక గాంధీ వచ్చారన్నారు. తెలంగాణలోని వర్సిటీలు ఆత్మగౌరవ ప్రతీకలు అన్నారు. మన రాష్ట్రం మన కొలువులు అన్న నినాదంతో యువతీయువకులు లాఠీ దెబ్బలు తిన్నారన్నారు. ప్రాణాలు అర్పించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉద్యోగుల సంఖ్య 12.50లక్షల, విభజన తరువాత తెలంగాణాకు 5.30లక్షల ఉద్యోగులను కేటాయించారన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత 1.7లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా కెసిఆర్ చెప్పారు. బిస్వాల్ కమిటీ నివేదిక ప్రకారం 2లక్షల ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని, కెసిఆర్ పాలనలో యువతకు న్యాయం జరగదన్నారు. అందుకే నిరుద్యోగులకు అండగా నిలబడేందుకు ప్రియాంకగాంధీ ఇక్కడకు వచ్చారన్నారు. అందులో భాగంగానే అధికారంలో పార్టీ అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు, విద్యార్థులకు ఏమీ చేయబోతుందో వివరించేందుకు హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ ప్రకటించినట్లు తెలిపారు. ఈ డిక్లరేషన్‌లో ప్రధానంగా ఐదు అంశాలనున ప్రధానంగా ప్రస్తావించినట్లు రేవంత్ పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హామీలు నెరవేరుస్తామని ప్రియాంకగాంధీ సమక్షంలో రేవంత్‌రెడ్డి ప్రకటించారు. డిక్లరేషన్‌లో తెలంగాణ పోరాడిన వారిని స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తిస్తామని తెలిపారు. అలాగే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం రూ.25వేల గౌరవ పెన్షన్ ఇస్తామని రేవంత్‌రెడ్డి తెలిపారు. అదేవిధంగా తెలంగాణ సమరయోధులపై ఉన్న అక్రమ కేసులు ఎత్తివేస్తామన్నారు. కాంగ్రెస్ వచ్చిన యేడాదిలోనే రూ.2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామి ఇచ్చారు. ప్రతి యేడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు జూన్ 2న నోటిఫికేషన్, సెప్టెంబరులో నియామక పత్రాలు అందించనున్నట్లు చెప్పారు. నిరుద్యోగులకురూ.4000 నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. టిఎస్‌పిఎస్‌సి రాజకీయ నిరుద్యోగుల పునరావాస కేంద్రంగా మారిందని మండిపడ్డారు. ఉద్యోగాల భర్తీకి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి జిల్లాలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. సరూర్‌నగర్ సభ ప్రారంభానికి ముందు ఎల్‌బినగర్ తొలి అమరుడు శ్రీకాంతచారి విగ్రహానికి నివాళులు అర్పించారు.

### హైదరాబాద్ యూత్ డిక్లరేషన్

అమరవీరుల ఉద్యమకారుల త్యాగాలను గుర్తింపు. తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమాలలో ప్రాణాలర్పించిన యువతీ, యువకులకు ఉద్యమ అమరవీరులుగా గుర్తించి, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం, తల్లి, తండ్రి, భార్యకు రూ.25000 నెలవారి అమరవీరులకు గౌరవ పెన్షన్ ఇవ్వనున్నట్లు తెలిపారు.ఉద్యమంలో పాల్గొన్న యువతపై నమోదైన కేసులను ఎత్తివేయడంతో పాటు జూన్ 2న వారికి తెలంగాణ ఉద్యమకారులుగా ప్రభుత్వం గుర్తింపు కార్డు అందిస్తుందన్నారు. పారదర్శకంగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేస్తామన్నారు. మొదటి యేడాదిలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేయనున్నట్లు తెలిపారు.మొదటి యేడాది ఎస్సీ, బిసి,మైనార్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ప్రతి యేడాది జూన్ 2వ తేది నాటికి అన్ని శాఖల్లోని ఖాళీలతో జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి, సెప్టెంబరు 17వ తేది లోపు పూర్తిచేస్తామన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించే వరకు ప్రతినెల రూ.4000 నిరుద్యోగు భృతి చెల్లింపు, ప్రత్యేక చట్టంతో టిఎస్‌పిఎస్‌సి ప్రక్షాళన చేసి యూపిఎస్‌పి తరహాలో పునరుద్దరణ చేయనున్నట్లు తెలిపారు.

నిరుద్యోగ నిర్మూలన కాంగ్రెస్ హాయంలో నిరుద్యోగ రహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చి దిద్దేందుకు సెంట్రలైజ్డ్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పోర్టలను ఏర్పాటు చేసి ఏడు జోన్‌లో ఎంప్లాయి మెంట్ ఎక్స్ఛేంజ్లను, ప్రతి జిల్లాలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను నెలకొల్పడం, ప్రభుత్వం రాయతీలు పొందిన ప్రైవేటు కంపెనీల్లో తెలంగాణ యువతను 75 రిజర్వేషన్ కల్పన.

విద్య, ఉపాధి అవకాశాలను మెరుగు పరిచేందుకు యూత్ కమిషన్‌ను ఏర్పాటు చేసి రూ.10లక్షల వరకు వడ్డీ లేని రుణ సదుపాయ కల్పన.

ప్రత్యేక గల్ఫ్ విభాగం ఏర్పాటుతో గల్ఫ్ ఏజెంట్ల నియంత్రణ, గల్ఫ్ దేశాల్లో మెరుగైన ఉపాధి కల్పనతో పాటు, గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తగిన చర్యలు, ఫీజు రీయంబర్స్‌మెంట్, మెరుగైన ఉన్నత విద్య, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, ఈడబ్ల్యుఎస్ వర్గాల విద్యార్థులందరికి ఫీజు రీయంబర్స్‌మెంట్‌లో పాత బకాయిలు పూర్తిగా చెల్లింపు. పాలమూరు, తెలంగాణ, మహాత్మగాంధీ, శాతవాహన యూనివర్సిటీలను, ఇంటిగ్రేటెడ్ యూనివర్సిటీలుగా మార్చడంతో పాటు, ఆదిలాబాద్, ఖమ్మం, మెదక్‌లలో నూతన ఇంటిగ్రేటెడ్ యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తామన్నారు.

బాసరలోని రాజీవ్‌గాంధీ ఐఐటి తరహాలో నాలుగు నూతన ఐఐటిలను ఏర్పాటు చేసి గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించనున్నట్లు తెలిపారు. అమెరికాలోని ఐఎంజి అకాడమీ తరహాలో అన్ని వసతులతో కూడిన ప్రపంచస్థాయి క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసి, గ్రామీణ క్రీడకారులను ప్రోత్సాహించడం చేయనున్నట్లు తెలిపారు.

పోలీసులు, ఆర్‌టిసి ఉద్యోగుల పిల్లల కోసంన వరంగల్, హైదరాబాద్‌లలో రెండు విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేసి ఆరవ తరగతి నుంచి పట్టభద్రులయ్యేందుకు వరకు నాణ్యతమైన విద్యను అందించనున్నట్లు తెలిపారు. యువ మహిళా సాధికారతలో భాగంగా 18 సంవత్సరాలు పైబడి, చదువుకొనే ప్రతి యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్ల అందజేయనున్నట్లు తెలిపారు.

# చుక్కలు చూపిస్తున్న అల్లం

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** ఇప్పటికే నిత్యవసర ధరలు పెరిగి విని యోగదారులకు చుక్కలు చూపిస్తున్న తరుణంలో తాజాగా అల్లం ధర ఒక్కసారిగా పెరిగింది. ఏ కూర వండినా అల్లం తప్పనిసరిగా వేయం సర్వ సాధారణం. ఇక మాంసాహారంలో అల్లం విధిగా వేయాల్సిందే. అలాంటి అల్లం ధర దేశవ్యాప్తంగా భారీగా పెరిగింది. బహిరంగ మార్కెట్‌లో కిలో 250 రూపాయల నుండి 350 రూపాయల వరకూ ధర పలుకుతోంది. ఈ విధంగా మార్కెట్ అల్లం ధర ఒక్కసారిగా 150 రూపాయల నుండి 200 రూపాయల వరకూ పెరగడంతో సామాన్యులు షాక్ అవుతున్నారు.

# ఎవరితోనో మాట్లాడించడం కాదు దమ్ముంటే నువ్వే చర్చకు రా

## చంద్రబాబుకు ఎపి మంత్రి మేరుగు నాగార్జున సవాల్

**సచివాలయం,మే8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో దళిత సంక్షేమం గురించి ఎవరితోనో మాట్లాడించడం కాదు నువ్వు మనిషివైతే.. రాజకీయాల్లో కొనసాగాలని అనుకుంటే నువ్వే బహిరంగ చర్చకు రా అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు సవాల్ చేశారు. రాష్ట్ర సచివాలయంలో సోమవారం జరిగిన మీడియా ప్రతినిధుల సమావేశంలో నాగార్జున మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే చర్యలు చేపడుతుంటే చంద్రబాబు నాయుడు రైతుల వద్దకు వెళ్లి బురద రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు హయాంలో ఇలాంటి ప్రకృతి విపత్తులు ఏర్పడినప్పుడు ఆయన ఎప్పుడూ కనీసం స్పందించిన దాఖలాల్లేవని ఆరోపించారు. టీడీపీ ఐదేళ్ల పాలనలో కంటే వైసీపీ మూడున్నరేళ్ల కాలంలోనే దళిత సంక్షేమానికి ఎక్కువ నిధులు ఖర్చు చేసిందని నిరూపించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఎస్సీ కార్పొరేషన్ గురించి మాట్లాడుతున్న చంద్రబాబు, లోకేష్‌కు దమ్ముంటే టీడీపీ హయాంలో ఎస్సీ కార్పొరేషన్‌లో జరిగిన అవినీతిపై చర్చించడానికి రావాలని కూడా నాగార్జున సవాల్ చేశారు. బహిరంగ చర్చకు ఎప్పుడు ఏ సమయానికి ఎక్కడికి రావాలన్నా తాము సిద్దమేనని ప్రకటించారు.

# రాబోయే ఎన్నికల్లో టిడిపికి ప్రజలే బుద్ధిచెబుతారు

## ఎపి మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి అమలు పరుస్తున్న నవరత్నాల పథకాలు పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయని రాష్ట్రపురపాలక,పట్టణాభివృద్ది శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. సోమవారం య ర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలోని సచివాలయం-2వ పరిధిలోని పుల్లలచెరువు రోడ్డు, గాయత్రి దియేటర్ పలు ప్రాంతాలల్లో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి వచ్చే సమస్యలకు పరిష్కరించే విధంగా కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. గాయత్రి దియేటర్‌కు వెళ్ళే రహదారిలో ఉన్న విద్యుత్ పెద్దలైను తమ ఇండ్లపై ఉందని కాలనీ ప్రజలు మంత్రిదృష్టికి తీసుకురాగా వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యుత్ ఎఇని ఆదేశించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ జగనన్న కాలనీ ద్వారా పేదోళ్ల ఇంటి కళ నెరవేర్చుతున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఆయన అన్నారు. వైఎస్‌ఆర్ సీపీ ప్రభుత్వంపై విమర్శలు చేసేందుకు ఏమి లేక చంద్రబాబు ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలపై విమర్శలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వ కాలంలో అనేక స్కాంలు జరిగాయని వాటిపై విచారణ చేసేందుకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారి చేసిందన్నారు. నాడు చంద్రబాబు చేసిన వాగ్దానాలను నెరవేర్చకుండా ప్రజలకు మోసం చేశారని.. అందుకే 2019లో జరిగిన ఎన్నికల్లో టీడీపీని నామరూపాలు లేకుండా చేశారన్నారు.

# తెలంగాణలో టిడిపిని బలోపేతం చేస్తాం

- సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ
- ఎన్టీఆర్‌కు భారతరత్న ఎందుకివ్వరు?



సోమవారం మాసబ్ ట్యాంక్ ఖాజా మేన్షన్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన సికిందరాబాద్ పార్లమెంట్ మినీ మహానాడులో నందమూరి బాలకృష్ణ, కాసాని జ్ఞానేశ్వర్ తదితరులు

**హైదరాబాద్ (మెహిదీపట్నం), మే 8, ప్రభాతవార్త :** తెలంగాణలో టిడిపిని బలో పేతం చేసేందుకు తనవంతు కృషి చేస్తున్నానని సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు నందమూరి బాలకృష్ణ అన్నారు. తెలంగాణలో టిడిపిని నమ్ముకున్న కార్యకర్తలు ఏ పార్టీలోకి వెళ్లలేదని, వారిని అన్ని విధాలుగా పార్టీ ఆదుకుంటుందన్నారు. ఎపి, తెలంగాణ రాష్ట్రాలుగా విడిపోయినా మనమందరం అన్నదమ్ములుగా కలిసే ఉందన్నామన్నామని పిలుపు నిచ్చారు. సికిందరాబాద్ పార్లమెంట్ మినీమహానాడును సోమవారం మాసబ్ ట్యాంక్ ఖాజామేన్షన్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా నంద మూరి బాలకృష్ణ మాట్లాడుతూ.. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే నేటికి పేర్లు మార్చి అమలు చేస్తున్నారని అన్నారు. ఎన్టీఆర్ పేరు చెప్పగానే ప్రతి తెలుగు గుండె పొగరుతో నినదిస్తొందని, సామా న్యుడి కోసం ఎన్టీఆర్ సాహసోపే తమైన పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. ఎన్టీ ఆర్‌కు కాకుండా భారత రత్న ఇంకెవరరీ ఇస్తారని ప్రశ్నించారు. నంద మూరి కుంటుం బం, టిడిపి అభిమానుల తరుపున ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ తెలంగాణ ప్రజల గుండెల్లో గూడు కట్టుకుందన్నారు. ఎన్టీఆర్ పేరును ఎవరు చెరపలేరన్నారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో రాబో యే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సత్తా చూపిస్తుం దన్నారు.

### ఎంతోమందికి రాజకీయ భిక్ష పెట్టింది ఎన్టీఆర్

బడుగు, బలహీనవర్గాల నుంచి వచ్చిన పేదప్రజలకు రాజకీ యాలను పరిచ యం చేసిన జననేత ఎన్టీఆర్ అన్నారు. కార్యకర్త స్థాయి నుంచి ఎంతో మంది నాయకులకు ఎన్టీఆర్ రాజకీయ భిక్ష పెట్టారని, వారు వేరువేరు పార్టీలలో ముఖ్య నాయకులుగా ఉన్నార న్నారు. ఆత్మాభిమానం, ఆత్మగౌరవాన్ని నిల బెట్టింది ఎన్టీఆర్‌యే అన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో తెలుగు యువతసేవా కార్య క్రమాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, పొలిట్‌బ్యూరో సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# దాస్యభక్తికి ప్రతీక హనుమంతుడు

## ఆచార్య సర్వోత్తమరావు



**తిరుమల,మే 8ప్రభాతవార్తప్రతినిధి:** నవవిధభక్తి మార్గాలలో ఒకటైన దాస్యభక్తికి ప్రతీక హనుమంతుడని తిరుపతి ఎస్వీవిశ్వవిద్యాలయం తెలుగు విశ్రాంత ఆచార్యులు కె. సర్వోత్తమరావు అన్నారు. సోమవారం అన్నమాచార్య కళామందిరంలో జరుగుతున్న తాళ్లపాక అన్నమాచార్యుల 615వ జయంతి ఉత్సవాలలో భాగంగా మూడవరోజు నిర్వహించిన సాహితీ సదస్సుకు అధ్యక్షవహించి అన్నమయ్య-హనుమత్ కీర్తనలు అనే అంశంపై ప్రసంగించారు. శ్రీవారి అవతారమైన శ్రీరాముడు, హనుమంతుడు మధ్య దాస్య భక్తిని, శరణాగతిని తెలియజేస్తూ అన్నమయ్య పలు సంకీర్తనలు రచించారన్నారు. హనుమంతుడిని సేవకుడిగా, నమ్మినబంటుగా, బలశాలిగా, ధైర్యశాలిగా, వ్యాకరణవేత్తగా, పండితుడిగా అన్నమయ్య కీర్తించారని తెలిపారు. తిరుమలలోని అంజనాద్రిలోనే హనుమంతుడు జన్మించారని చెప్పేందుకు బలమైన ఆధారాలు ఉన్నాయన్నారు. అనంతరం జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం తెలుగు ఆచార్యులు నల్లన్న అన్నమయ్య-గ్రామీణ జీవనం అనే అంశంపై ఉపన్యసించారు. గ్రామీణ జీవితంలోని మాధుర్యాన్ని ,జానపదాలను, గ్రామాల్లోని సామెతలను, నానుడులను అన్నమయ్య తన సంకీర్తనల్లో పొందుపరిచారని వివరించారు. అన్నమయ్య సంకీర్తనల్లో పౌరాణిక అంశాలకు పెద్దపీట వేశారని ఆచార్య గంగిశెట్టి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. అన్నమయ్య-పౌరాణికత అనే అంశంపై ప్రసంగించారు. తదనంతరం సాయంత్రం తిరుపతికి చెందిన ఆర్.బుల్లెమ్మ బృందం సంగీత సభ, సీతాలక్ష్మీ బృందం హరికథా గానం వీక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు ఆకెళ్ల విభీషణ శర్మ ,అధికారులు, కళాకారులు,భక్తులు పాల్గొన్నారు.



# కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కొలువుల కోసమే

## సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నది కొలువుల కోసమే అని సిఎల్పి నేత భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం సరూర్‌నగర్‌లో నిర్వహించిన సభలో మాట్లాడారు. విద్యార్థులే ఉరి కంబాలు ఎక్కారని, ఆత్మహత్యలకు పాల్పడితే అగ్గి ఆహులైతే ఈ బిడ్డలు మరణించకూడదని చెప్పి, ఒక తల్లిలాగా ఆలోచన చేసి సోనియమ్మ తెలంగాణ ఇచ్చారన్నారు. తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యోగాలు రాక విలవిలాడుతున్నారని, విద్యార్థి లోకానికి భరోసా ఇవ్వడం కోసమే ఈ నిరుద్యోగ సభ అన్నారు. నిరుద్యోగులు, విద్యార్థులకు భరోసా, ధైర్యం కల్పించేందుకు ప్రియాంకగాంధీ హైదరాబాద్ వచ్చారన్నారు. కోరితెచ్చుకున్న తెలంగాణలో కల్వకుంట్ల చంద్రశేఖరరావు, ఆయన కుటుంబ సభ్యులకు మాత్రమే ఉపయోగపడుతుందన్నారు.

సమస్త విద్యార్థి లోకం, నిరుద్యోగ యువతీయువకులు, మనమందరం ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోజు ప్రత్యేక తెలంగాణ కోసం ఏ రకంగా పోరాటం చేశామో, మరోసారి అలాంటి ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెచ్చుకున్న రాష్ట్ర సంపద, ఫలితాలు ఒక కుటుంబానికో, ఒక పార్టీ నాయకులతో, మంత్రి వర్గ సహచరులు దోచుకుంటే చూస్తూ ఊరుకోవాల్సిన పనిలేదన్నారు. సమస్త విద్యార్థి లోకం, నిరుద్యోగ యువత పిడికిలి బిగించి మరోసారి పోరాటానికి సిద్ధమవుదాం అన్నారు. మన ఆశలు, ఆశయాలు గుర్తించి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతో చేయిచేయి కలుపుదాం, ప్రజాప్రభుత్వాన్ని ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకుందామన్నారు. మన ఉద్యోగాలు మనమే కాపాడుకుందామన్నారు.

# విమానాశ్రయంలో మహిళ అరెస్టు.. రూ.41.30 కోట్ల విలువైన హెరాయిన్ జప్తు

**హైదరాబాద్, (శంషాబాద్) మే 8, ప్రభాతవార్త:** ఆఫ్రికా దేశాల నుంచి హైదరాబాద్‌కు మాదకద్రవ్యాల స్మగ్లింగ్ ఆగడం లేదు. అక్కడి దేశాల నుంచి మహిళలు అనేక ర కాలుగా హెరాయిన్ సహా పలురకాల మాదకద్రవ్యాలను అనేక పద్దతుల్లో హైదరాబాద్‌కు విమానాల్లో తీసుకువస్తూ ఇక్కడ డిఆర్‌ఐతో పాటు పోలీసులకు దొరికిపోతున్నారు. తాజాగా సోమవారం సాయంత్రం భారత్‌కు చెందిన ఓ మహిళ ఆఫ్రికా దేశమైన మలావి నుంచి దోహా మీదుగా శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి రాగా ఆమె చేతిలో వున్న చిన్నపాటి సంచిపై డిఆర్‌ఐ అధికారులకు అనుమానం వచ్చి తనిఖీ చేశారు.

అందులో 5.90 కిలోల హెరాయిన్ లభ్యమయ్యింది. పౌడర్‌తో పాటు చిన్నపాటి గ్రాన్యువల్స్ రూపంలో హెరాయిన్‌ను ఆ మహిళ తీసుకువచ్చింది. పట్టుబడ్డ హెరాయిన్ ఖరీదు అంతర్జాతీయ మార్కెట్‌లో 41.30 కోట్ల రూపాయలు వుం టుందని డిఆర్‌ఐ అధికారులు తెలిపారు. పట్టుబడ్డ మహిళను అరెస్టు చేసి రహస్య ప్రాంతానికి తరలించిన డిఆర్‌ఐ అధికారులు ఆమెను విచారించి వివరాలు సేకరించారు . ఈ మహిళ మొదటిసారిగా మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌కు పాల్పడిందా...? లేదా ఇంతకు ముందు కూడా ఇలాంటి పనులు చేసిందా...? అనే కోణంలో డిఆర్‌ఐ అధికా రులు విచారిస్తున్నారు. ఈమె వెనుక వున్న ముఠాకు చెందిన వారు ఎవరు...? ఇందులో విదేశీయులు ఎందరు...? భారత్‌కు చెందిన వారు ఎంత మంది వున్నారు...? అరెస్టయిన మహిళను రిమాండుకు తరలించిన డిఆర్‌ఐ అధికారులు ఆమె వద్ద లభించిన హెరాయిన్‌ను ఎఫ్ఎస్ఎల్‌కు పంపారు.

## ఢిల్లీ లిక్కర్ స్కాం..

# అరబిందో డైరెక్టర్‌కు పూర్తిస్థాయి బెయిల్

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో సోమవారం మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు లో నిందితుడుగా ఉండి షరతులతో కూడిన బెయిల్‌పైవున్న అరబిందో ఫార్మా సంస్థ డైరెక్టర్‌కు ఢిల్లీలోని రౌస్‌అవెన్యూ కోర్టు పూర్తిస్థాయి బెయిలు మంజూరు చేసింది. ఈ స్కాంలో అక్రమ నగదు చలామణి వ్యతికే చట్టం (పిఎంఎల్ఎ) కింద శరత్‌చంద్రారెడ్డిని కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అరెస్టు చేయడం తెలిసిందే. అయితే తన భార్య అనారోగ్యంతో బాధ పడు తున్నదని వాదిస్తూ శరత్‌చంద్రారెడ్డి సుప్రీంకోర్టులో నాలుగు వారాల మధ్యంతర బెయిలును పొందడం విదితమే. వాస్తవానికి తనకు ఆరువారాల మధ్యంతర బెయిల్ కావాలని శరత్‌చంద్రారెడ్డి కోర్టును కోరగా న్యాయస్థానం మాత్రం నాలుగు వారాలు మాత్రమే బెయిలు ఇచ్చింది. ఇదే సమయంలో తన నాయనమ్మ అంత్యక్రియల్లో పాల్గొనే నిమిత్తం గత జనవరిలో శరత్‌చంద్రారెడ్డి బెయిల్ కోసం దరఖాస్తు చేసుకు న్నాడు. దీని తరువాత తన భార్యకు అనారోగ్యం ఉందని చెబుతూ నాలుగు వారాల మధ్యంతర బెయిల్ పొందారు. అయితే ఈ కేసులో శరత్‌చంద్రారెడ్డికి రౌస్ అవెన్యూ కోర్టు పూర్తిస్థాయి బెయిలు మంజూరు చేసింది.

### మాగుంట రాఘవ బెయిల్ పిటిషన్ డిస్మిస్

దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన ఎపి వైకాపా ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి త నయుడు మాగుంట రా ఘవకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో మరోసారి చుక్కెదురయ్యింది. రాఘవ దాఖలు చేసుకు న్న బెయిల్ పిటిషన్‌ను న్యాయస్థానం సోమవారం డిస్మిస్ చేసింది. లిక్కర్ స్కాంలో గత ఫిబ్రవరి నెల 11న రాఘవను కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అ ధికారులు అరెస్టు చే యడం తెలిసిందే. అప్పటి నుంచి ఆయన తీహార్ జైల్లో వున్నారు. ఇంతకుముందు కూడా రాఘవ బెయిల్ పిటిషన్‌ను కోర్టు కొట్టివేయగా తాజాగా మరోసారి డిస్మిస్ చేసింది.





ప్లకార్డుల ప్రదర్శనతో కాంగ్రెస్ నాయకులు

# దద్దరిల్లిన కాంగ్రెస్ సభ

## ప్రియాంక, రేవంత్ ప్రసంగంతో కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం
## ప్రజాగాయకుడు గద్దర్ ఆటపాట
## భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), మే 8, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన హైదరాబాద్ డిక్లరేషన్ సభ విజయవంతం అయింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వేలాదిమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. సరూర్‌నగర్ మైదానంలోని సభా ప్రాంగణానికి ఏఐసీసీ రాష్ట్ర జాతీయ ప్రధానకార్యదర్శి ప్రియాంకగాంధీ ప్రత్యేక హెలికాప్టర్లో వచ్చారు. ప్రియాంకగాంధీ సభా ప్రాంగణానికి వస్తుండడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో రెట్టింపు ఉత్సాహం నెలకొంది. సభా ప్రాంగణంలో భారీఎత్తున కాంగ్రెస్ నాయకులు కటౌట్లు ఏర్పాటు చేశారు. నాగోల్, వనస్థలిపురం, కొత్తపేట తదితర ప్రాంతాలలో కూడా పలువురు నాయకులు కటౌట్లు భారీఎత్తున ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ప్రియాంక ప్రసంగం ప్రారంభంలోనే తెలుగులో తెలంగాణ యువతి, యువకులకు అభినందనలు తెలియజేశారు. ప్రత్యేక రాష్ట్రం కోసం బలిదానం చేసిన అమరులకు నివాళులర్పించారు. రాష్ట్రంలోని జిల్లాల పేర్లు చెబుతూ ప్రసంగించడంతో సభలో హర్షం వ్యక్తం చేస్తూ జేజేలు కొట్టారు. రేవంత్‌రెడ్డి ప్రసంగం చేస్తున్నంతసేపు సభ చప్పట్లతో మారుమోగింది.

**శ్రీకాంతాచారికి నివాళులు:** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు శ్రీకాంతాచారికి కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. బహిరంగ సభ ప్రారంభానికి ముందు తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జి మాణిక్యరావుఠాక్రే టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పలువురు రాష్ట్ర నాయకులు శ్రీకాంత్‌చారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

### బైబై మోదీ.. బైబై కేసీఆర్

సరూర్‌నగర్ స్టేడియానికి తరలివచ్చిన పలువురు కాంగ్రెస్ శ్రేణులు బైబై మోదీ.. బైబై కేసీఆర్.. అంటూ ప్లకార్డుల ప్రదర్శనతో రావడం సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకొని ప్రమాదవశాత్తు మరణించిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలకు సభలో చెక్కులను పంపిణీ చేశారు. ప్రియాంకగాంధీ చేతుల మీదగా యూత్ డిక్లరేషన్ కరపత్రాలను ఆవిష్కరించారు.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ బలిదానాలను మరిచిన బిఆర్ఎస్, కెసిఆర్ టార్గెట్గా చేస్తూ ప్రభుత్వాన్ని గద్దె దించుదామని ప్రజాగాయకుడు గద్దర్ పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
ప్రజారోగ్య డివిజన్ కార్యాలయం, ఖమ్మం

కొటేషన్ కోరుతూ ప్రకటన నెం. /EE PH KMM/Quotation/2023-24, తేది: 07.05.2023

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రజారోగ్యం ఖమ్మం డివిజన్ వారు, ప్లాంట్స్, ఫౌంటెన్లు, బహిరంగ GYM పరికరాలు, పిల్లల క్రీడా సామగ్రి, కూర్చునే బెంచీలు, పేవ్‌మెంట్‌లపై రాతిపలకలు, ఎయిర్ కండీషనర్ అకౌస్టిక్స్, LED బల్బులతో గార్డెన్ పోస్టులు, ఆడిటోరియం మరియు మార్కెట్‌లకు అంతర్గత ఫర్నీచర్ వగైరా నిర్మాణాలు చేపట్టేందుకు ప్రతిపాదిస్తున్నారు. ఈ "పబ్లిక్ హెల్త్ డివిజన్ ఖమ్మం పరిధి క్రింద కొటేషన్ ఐటమ్‌లు" కొటేషనులను అనుభవం ఉన్న తయారీదారులు/డీలర్లు మరియు ప్లాంట్ సరఫరాదారుల నుండి క్రింద పేర్కొన్న చిరునామాకు ప్రచురణ తేదీ మూడు రోజులలోగా పైవాటి పనుల కాంపొనెంట్స్‌కు కొటేషనులు కోరుతున్నారు. సాంకేతిక సంబంధిత నిర్దిష్టతలను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఖమ్మం ప్రజారోగ్య డివిజన్ నుండి పొందవచ్చును. కొటేషన్‌లను స్వయంగా లేదా పోస్ట్ ద్వారా దిగువ చిరునామాకు దాఖలు చేయవచ్చును. తదుపరి వివరాలకు, 7995075408ను సంప్రదించండి.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తరఫున, ప్రజారోగ్య డివిజన్, ఖమ్మం
DIPR.No.303-DP/CL/Advt/1/2023-24, తేది: 08.05.2023

తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ లిమిటెడ్
జిల్లా మేనేజర్ కార్యాలయం : : యాదాద్రి భువనగిరి

టెండరు ప్రకటన

నెం.Mktg/M6/LPG/434/2023-24 తేది: 05.05.2023

యాదాద్రి భువనగిరి జిల్లాలోని మోత్కూర్ ఎల్.పి.జి. గోదాము నుండి రీఫిల్ సిలిండర్లు డోర్ డెలివరి పద్ధతిన, ఈ క్రింద తెలిపిన మండలమునకు సంబంధించిన లబ్దిదారులకు చేరవేయుటకు 2023-24 సంవత్సరమునకు అనగా 01.06.2023 నుండి మే, 2024 వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. (క్ర.సం.1) ఎల్.పి.జి. సెంటర్ పేరు: ఎల్.పి.జి. సెంటర్, మోత్కూర్, సిలిండర్లు సరఫరా చేయవలసిన మండలములు: మోత్కూర్, అడ్డగూడూర్, గుండాల ఆత్మకూర్, మోటకొండూర్, తుంగతుర్తి, మొత్తము లబ్దిదారుల సంఖ్య: 23890, పైన తెలిపిన ఎల్.పి.జి. సెంటరుకు సంబంధించి టెండర్ దాఖలు చేయుటకు గాను చెల్లించవలసిన ధరావతు సొమ్ము (EMD) మరియు కాంట్రాక్టరుగా నియమించబడిన తర్వాత చెల్లించవలసిన సెక్యూరిటీ డిపాజిట్ మరియు బ్యాంక్ గ్యారంటీ వివరములు దిగువ ఇవ్వబడినవి. టెండర్‌దారులు కనీసం 15 సిలిండర్ల సామర్థ్యమునకు తక్కువ కాకుండా, (Truck/Auto/Van) మూడు (3) (Own) సొంత వాహనములు రెండు (2) (Hired) లీజు వాహనములు కలిగి ఉండవలెను. (క్ర.సం.1, ఎల్.పి.జి. సెంటర్ పేరు: మోత్కూర్, టెండరులో జతపరచవలసిన ఇ.యం.డి.: రూ.1,00,000/-, మొత్తము ధరావతు సొమ్ము కట్టవలసినది: రూ.5,00,000/-, ఇవ్వవలసిన బ్యాంక్ పూచీకత్తు: రూ.5,00,000/-. టెండరు ఫారము మరియు నియమనిబంధనలు, అగ్రిమెంట్ నకలు కొరకు రూ.5,000/- (రూ. ఐదు వేల రూపాయలు మాత్రమే) District Manager, TSCSCL, YADADRI BHUVANAGIRI పేరు మీద A/C payee డిమాండ్ డ్రాఫ్ట్ (DD) ద్వారా BHUVANAGIRIలో చెల్లుబాటు అగునట్లుగా తీసుకొని వచ్చి కార్యాలయము పని చేయు దినములలో పొందవచ్చును. టెండర్ దరఖాస్తులు అమ్మకపు తేదీలు-సమయము: 09.05.2023 ఉ.10.30 గం. 15.05.2023 సా.5.00 గం. వరకు తె.రా.పౌ.స.సం.లి. జిల్లా కార్యాలయము, యాదాద్రి నందు, టెండర్ దాఖలుకు చివరి తేదీ-సమయం: 17.05.2023 మ.12.00 గం. వరకు. తె.రా.పౌ.స.సం.లి. జిల్లా కార్యాలయము, యాదాద్రి నందు, దాఖలు చేయబడిన టెండర్లు తెరిచే తేది-సమయము: 17.05.2023 మ.02.00 గం.కు జాయింట్ కలెక్టర్ గారి కార్యాలయం నందు.
సం/- డి.శ్రీనివాస్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ & వృత్తి రీత్యా కార్యనిర్వహణాధికారి, తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ, యాదాద్రి భువనగిరి
DIPR.No.1358-PP/CL/Advt/1/2023-24, తేది: 08.05.2023

వార్త

ఏమీ తెలియని అమాయకులకు మౌనమే సగం బలం. అయితే ఈసూక్ష్మం తెలుసుకున్న వారిని అమాయకులని అనుకోలేము.

- సాధి

# రాజకీయాల్లో పెరుగుతున్న నేరచరితులు!

పేదరికం, వ్యాధులు, ధనం వస్తూంటాయి, పోతూంటాయి. కానీ కీర్తి, జ్ఞానం, విద్య వస్తేపోవు. అలాగే కాలం, యవ్వనం, పరువుపోతే రావు. ఇక పాపపుణ్యాలు నీడలా వెంటవస్తాయని పెద్దలంటారు. అందుకే ప్రజాసేవ చేయాలనుకునేవారు గతంలో ఎంతో నీతినియమబద్ధంగా తమ ప్రవర్తన, వ్యవహారశైలి, నడవడిక, క్రమశిక్షణేకాదు వేషభాషల పట్ల కూడా ఎంతో జాగ్రత్తలు తీసుకునేవారు. తమ నడవడిక, వ్యవహారశైలి ప్రతినిత్యం వెయ్యికళ్లు గమనిస్తుంటాయనే జంకు,భయం వారిలో ఉండేవి. అందుకే రాజకీయాల్లో ప్రవేశించి మరింత ఎత్తుకు ఎదగాలనుకునేవారు ప్రతి అడుగు ఆచితూచి వేసేవారు. అవినీతి, ఆశ్రితపక్షపాతం వీటన్నింటిని మించి ప్రవర్తన పట్ల ఎన్నో జాగ్రత్తలు తీసుకునేవారు.నేరచరితుల పక్కన కూర్చోడానికి కూడా భయపడేవారు. ప్రతి అడుగు ఎంతో ఆచితూచి వేసేవారు. కానీ ఇప్పుడు మారిన పరిస్థితుల్లో అన్ని రంగాలతోపాటు రాజకీయరంగంకూడా కలుషితమైపోతున్నది. నేరచరితులు రాజకీయాల్లో ప్రవేశించకుండా అటు అత్యున్నత న్యాయస్థానం, ఇటు ఎలక్షన్ కమిషన్ ఇంకెందరో ప్రజాస్వామ్యవాదులు ఎన్నిరకాలుగా ప్రయత్నాలు చేస్తున్నా నిరోధించలేకపోతున్నారు. ఎప్పటికప్పుడు పెరిగిపోతూనే ఉన్నాయి. నేరచరితులకు టిక్కెట్లు ఇవ్వకూడదని వివిధ పార్టీనేతలు చెప్తున్న మాటలు ఆచరణరూపం దాల్చడం లేదు. రానురాను ఈసంస్కృతి పెరిగిపోతుండడానికి దేశంలోనూ, వివిధరాష్ట్రాల్లోనూ ప్రజాప్రతినిధుల సభల్లో పెరిగిపోతున్న నేరచరితుల సంఖ్య అద్దంపడుతున్నది. ఈ పార్టీ ఆపార్టీ అనికాదు. దాదాపు అన్ని పార్టీలు అదేబాటలో నడుస్తున్నాయి. తమ పార్టీ అభ్యర్థులను ఏమి చేసి అయినా పిలిపించుకొని అధికారాన్ని కైవసం చేసుకోవాలనే ఆరాటంలో వారు నైతిక విలువలకు తిలోదకాలు ఇస్తున్నారు. ఈ ఆరాట పోరాటంలో చేయకూడని,చేయరాని పనులు చేస్తున్నారు. 'రాజ్యం వీరభోజ్యం' అన్న రాజుల నాటి సూక్తిని అమలు చేస్తూ అనేక మంది నేరస్తులు బరిలోకి దిగుతున్నారు. ఎన్ని చట్టాలు చేసినా, మరెంత పకడ్బందీగా ఏర్పాట్లు చేసినా ఎన్నికల్లో కోట్లాది రూపాయలు వెదజల్లుతున్నారు. మద్యాన్ని ఏరులా పారిస్తున్నారు. రాజకీయ అవినీతిని నిర్మూలించకుండా దేశంలో అవినీతిని పారద్రోలలేం. అలాగే నేరసంస్కృతి ఉన్న వ్యక్తులను రాజకీయాల్లోకి రాకుండా నిరోధించకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడలేమనే విషయం అందరికి తెలిసిందే. కానీ దీనిని నిరోధించలేకపోతున్నారు. 2004లో 15వ లోక్‌సభకు ఎన్నికైన వారిలో 24శాతం సభ్యులపై క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉండేవి. 2009 16వ లోక్‌సభలో ఆ సంఖ్య మరో ఆరుశాతం పెరిగి 30 శాతానికి చేరింది. 2014లో లోక్‌సభ ఎన్నికల్లో ప్రభుత్వం మారిన తర్వాత గుణాత్మక మార్పు వస్తుందని ఆశించినా నిరాశే మిగిల్చాయి. 2019 లో జరిగిన 17వ లోక్‌సభలో నలభైమూడుశాతానికి క్రిమినల్ నేపథ్యం ఉన్న సభ్యులు చేరుకున్నారు. అవినీతికి, నేరప్రవృత్తికి వ్యతిరేకంగా ఆవిర్భవించిన ఆమ్ ఆద్మీ పార్టీ కాలంలో కూడా నేరచరితులు పెరుగుతూనే ఉన్నారు.మొత్తం డెబ్బైమంది సభ్యులు ఉండే ఢిల్లీ శాసనసభలో 2015 ఎన్నికల్లో ఇరవైనాలుగు మంది నేరచరిత్ర ఉన్నవారుగెలిస్తే ఆతర్వాత జరిగిన ఎన్నికల్లో అది 42కు పెరిగింది. సుప్రీంకోర్టు ఆ మధ్య తన తీర్పులో రాజకీయ పార్టీలకు అభ్యర్థుల ఎంపికకు సంబంధించి కొన్ని మార్గదర్శకాలు సూచించింది. రాజకీయపార్టీలు తమ వెబ్‌సైట్‌లో నేరచరిత్ర ఉన్నవారు వివరాలు నమోదు చేయాలని స్పష్టం చేసింది.పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులను తెలపాలని ఆదేశించింది. అలాగే నేరచరిత్ర ఉన్న వ్యక్తులు నామినేట్ చేయాల్సివస్తే అందుకు రాజకీయ పార్టీలు సరైన కారణాలు చూపగలగాలని కూడా స్పష్టం చేసింది.పార్టీలు ఇచ్చిన సమాచారాన్ని సామాజికమాధ్యమ వేదికలతోపాటు ఒకస్థానిక భాష, ఒక జాతీయ వార్తాపత్రికల్లో ప్రచురించాలని, వీటిని పాటించడంలో విఫలమైతే కోర్టు ఆదేశాలను ధిక్కరించినట్లుగా భావించి ఇసి నోటీసు జారీ చేయాలని పేర్కొన్నది. ఇలాంటి చర్యలుఎన్ని తీసుకున్నా నేరస్తుల ప్రవేశాన్ని పూర్తిగా నిరోధించలేకపోతున్నారు. గత యేడాది దేశ అత్యున్నత రాష్ట్రపతికి జరిగిన ఎన్నికల్లో ఓటేసిన వారిలో నలభైనాలుగు శాతం మందిపై క్రిమినల్ కేసులున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఏదిఏమైనా కులం, డబ్బుతోపాటు నేరచరిత్ర కలిగిన వారి అభ్యర్థిత్వాలే పరిశీలనలోకి వస్తున్నాయి. కోట్లాది రూపాయలు వెచ్చించి ఎన్నికల్లో నెగ్గిన వ్యక్తి ఆ డబ్బును తిరిగి రాబట్టుకోకుండా ఉంటాడా? ఇందుకు ఆయన ప్రజలను, ప్రజాస్వామ్యాన్ని దోచుకోకుండా ఉండగలుగుతాడా? తదితర అంశాలు ఆలోచిస్తే ప్రజాస్వామ్యం ఏమేరకు వర్ధిల్లుతున్నదో అర్థమవుతుంది. రాజకీయాలకు సామాన్య కార్యకర్తలే కాకుండా ఆదర్శ విధానాలు, నీతి నిజాయితీలు దూరంగా నెట్టబడుతున్నాయి. తాము చేసిన తప్పులు తమను ఎక్కడ భూస్థాపితం చేస్తాయో ననే అనుమానంతో పదవీవ్యామోహంలో భయపడిపోయి నైతిక విలువలకు తిలోదకాలిచ్చి ప్రజాస్వామ్య సంప్రదా యాలను మంటగలిపి రాజకీయ పార్టీలు ఈ సంకుచిత సంప్రదాయాన్ని ప్రోత్సహిస్తున్నాయి. వీటన్నింటికి ప్రజా చైతన్యమే పరిష్కారంగా చెప్పొచ్చు. అధికార దర్పంతో అహంకార వైఖరితో తాము ఏమి చేసినా చెల్లిపోతుందనే నేరచరితులను రంగంలోకి తెస్తున్న పార్టీలకు, నేతలకు గుణపాఠం చెప్పాలి. ఏ పార్టీలో ఉన్న నేరస్తులందరిని తిరస్కరించాలి. అందుకు ప్రజలనుమేలుకొల్పి జాగృతులను చేయాల్సిన బాధ్యత ప్రజాస్వామ్యవాదులందరిపై ఉంది.

స్పష్టత లేకుండా దారితప్పి మాట్లాడడం కంటే మౌనం పాటించడం ఉత్తమం.



రమణ మహర్షి

యాచన వల్ల మానవుడు అల్పుడౌతాడు. బలి చక్రవర్తిని యాచించడానికి విష్ణుమూర్తి వామనుడు కావలసివచ్చింది.



రామకృష్ణ పరమహంస

## ప్రజావాక్కు



### మంత్రులు ఆత్మవిమర్శ చేసుకోవాలి!

భోగాపురం విమానాశ్రయం విషయంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి గారి ద్వంద్వ వైఖరిపై పత్రికలు వాస్తవాలు ప్రచురిస్తే మంత్రులు బొత్స సత్యనారాయణ, బూడి ముత్యాల నాయుడు ఆపత్రికలపై పసలేని వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు. గత ప్రభుత్వంలోనే విమానాశ్రయానికి భూసేకరణ జరిగింది. అప్పుడు ప్రతిపక్ష నేతగా జగన్మోహన్ రెడ్డి ఎన్నో అడ్డంకులు సృష్టించిన వైనం మంత్రులు విస్మరించడం, వారు పదవుల కోసం ఆత్మవంచన చేసుకోవడమే! వాస్తవానికి రాష్ట్రంలో పత్రికలపై కక్షసాధింపు,వివక్ష చూపిస్తున్నది రాష్ట్ర ప్రభుత్వమే. అధికార వేదికలపై నుంచి తమ పాలనలో లోపాలు ఎత్తి చూపుతున్న పత్రికలపై ముఖ్యమంత్రి చేస్తున్న వ్యాఖ్యలు ఎవరూ అడ్డుకోలేరు. ఈ వాస్తవాన్ని పాలకులు అర్థం చేసుకోకపోతే తగినమూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. అధికారం శాశ్వతం కాదు. పత్రికాస్వేచ్ఛ శాశ్వతం, అజరామరం!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు,ఏలూరుజిల్లా

### అంతిమ ఘడియలు!

రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో పైచేయి కోసం అధికార పార్టీ సీనియర్ నేతల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగుతోంది. సవాళ్లు, ప్రతి సవాళ్లు ఏడుపులు పెడబొబ్బలతో మీడియా ముందు వాపోతున్నారు. జగన్‌ని నమ్మి మోసపోయామని, నష్టపోయామని గగ్గోలుపెడుతున్నారు. పాలనా వ్యవహారాల్లో మితిమీరిన జోక్యం,అవినీతి పర్యవసానమే ఈదుస్థితికి ప్రధాన కారణం, ముఖ్యమంత్రి ప్రజల సమస్యలను గాలికి వదిలేసి వీధికెక్కిన నేతలను పిలిచి పంచాయతీలు చేయడం దైనందిన కార్యక్రమంగా మారింది. ప్రజల నమ్మకం వమ్ము అయింది.

-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద,కృష్ణాజిల్లా

### కుట్రలు, కుతంత్రాల పునాదుల పార్టీ!

సొంత పార్టీనేతలే కుట్రలు చేస్తున్నారని మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వాపోతున్నారు. అసలు ఆ పార్టీ పుట్టుకే పెద్ద కుట్ర పూరితం.కుటుంబంలో కుట్రలు,హత్యల్లో కుట్రలు, కోడి కత్తి కుట్ర ఆపై వైద్యంలో కుట్ర,నారాసుర రక్తచరిత్రలో కుట్ర? ఆయనెవరో పార్టీ కార్యకర్త సుబ్బారావు గుప్తా ఇదే విషయాలు చెబితేవారిని చిత్రహింసలకుగురిచేశారు.ఇంకాగొంగట్లో తింటూ వెంట్రుకలు ఏరుకోవడం ఎందుకు?సొంత పార్టీలోనే కుట్రలు, కుతంత్రాలుంటే పార్టీ భవిష్యత్తు మాటే మిటి? పార్టీనేతలే ఒకరినొకరు నమ్మకంటే ఇకప్రజలు ఎలా నమ్ముతారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### మంత్రుల వ్యాఖ్యలు అర్థరహితం!

అకాలవర్షాలతో పంటలు నష్టపోయిన రైతులు గగ్గోలు పెడుతున్నారు.ముఖ్యమంత్రి కానీ,మత్రులుకానీ క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రభుత్వం ఎన్ని విధాలా ఆదుకుంటుందని మనోధైర్యం రైతులకు కల్పించవలసిన తరుణంలో మొహం చాటేశారు. గత మార్చిమాసంలో అకాలవర్షాలకు జరిగినపంటనష్టం అంచనాలు ఇంతవరకు పూర్తికాలేదు. రైతులకష్టనష్టాలు అన్ని దినపత్రికల్లో పతాక శీర్షికలతో వస్తున్నాయి. అయినా మంత్రులు, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు చోద్యం చూశారు. ఇప్పుడు ప్రతిపక్ష నేత పర్యటనకు వచ్చిన తర్వాత హడావిడి చేస్తూ కల్లబొల్లి మాటలు చెబుతున్నారు. ధాన్యం కొనుగోలు చేయడం లేదు, చేసిన దానికి చెల్లింపులు లేవు. చంద్రబాబుపై ఎదురుదాడికి మాత్రం అత్యుత్సాహం చూపిస్తారు. రైతులను నిలువునా ముంచిన ఈ పాలకులకు రైతుల ఉసురు తప్పకుండా తగులుతుంది.

-ఉప్పలపాటిరాజా, గంగన్నగూడెం

### మేధావులు నోరువిప్పాలి

రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. నానా ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ఉద్యోగుల వేతనాలు జమకాక ఆందోళన చెందుతున్నారు. బిల్లులురాక గుత్తేదార్లు వైకాపా నేతలు మాత్రం దోపిడీలో తమకు సరైన వాటాదక్కక మోసపోయామని గగ్గోలు పెడుతున్నారు. స్థూలంగా రాష్ట్ర పరిస్థితి ఇది. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగాఅయినదానికి కాని దానికిప్రతిచిన్న విషయానికి రాద్ధాంతం చేసిన మేధావులు నోరు విప్పడం లేదు. ఇది వారి భావ దారిద్ర్యానికి పరాకాష్ట. ఇంకా ఉన్నామంటూ నీతి సూత్రాలు చెప్పడానికి మీడియా ముందుకు వస్తారు మహానుభావులు.

-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

### పెండింగ్‌లో బిల్లులు

ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన బిల్లులు తప్ప మరేరకమైన సప్లిమెంటరీ బిల్లులు, జిపిఎఫ్, టిఎస్‌జిఎల్, సరెండర్‌లీవ్, మెడికల్ బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి. ఉపాధ్యాయులు, ఉద్యోగులు వైద్య అవసరాల కోసం, గృహ నిర్మాణం కొరకు పిల్లల చదువుకు, వివాహాలకు, ఇతరత్రా అవసరాలకు పొదుపు చేసుకునే జిపిఎఫ్,టిఎస్‌జిఎల్ఐ నుండి లోన్లు తీసుకోవాలనుకున్నా నెలల తరబడి జాప్యం జరిగి సరైన సమయంలో సొమ్ము అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెల్త్‌కార్డులు సక్రమంగా అమలుకు నోచుకోవడం లేదు.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కాంగ్రెస్‌తో కలిసేదెవరు! కలిసొచ్చేదెవరు?

**కాంగ్రెస్ పార్టీకి ఆశాదీపంగా భావించే రాహుల్‌గాంధీకి ఆకర్షణ శక్తి లేకపోవడం వల్ల ఆ పార్టీ భవితవ్యం గురించి ఎవరూ అంచనా వేయలేకపోతున్నారు. అయితే కాంగ్రెస్‌కు సంప్రదాయ ఓటు బ్యాంక్ ఉన్నా దానిని నిలబెట్టుకునే సామర్థ్యం, సిద్ధాంతబలం ప్రస్తుత కాంగ్రెస్‌కు లేదనే భావన ప్రస్తుత నేతల్లో ఉంది. కొంత మంది వృద్ధ నాయకులు తనువు చలించగా, మరికొంత మంది అధికారంలో లేని కాంగ్రెస్‌లో ఉండడం దండగ అని భావనలో ఆ పార్టీకి గుడ్‌బై చెప్పేశారు. కాంగ్రెస్ నాయకత్వాన్ని రాహుల్ గాంధీ వదులుకుంటే దాన్ని సీనియర్ నేత మల్లికార్జున ఖర్గేకి కట్టబెట్టడం గుడ్డిలో మెల్ల. అయితే ఆయన సొంత రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జనం పట్టంకడితే తప్ప కాంగ్రెస్ పార్టీ, ఖర్గేల పరువు నిలబడేటట్లు లేదు.**

వరిగొండ నవీన్ కుమార్

విపక్షాల బలహీనతే నరేంద్రమోడీకి బలమని ప్రముఖ చరిత్రకారుడు, సామాజిక విశ్లేషకుడు రామచంద్రగుహ ఏనాడో చెప్పారు. దాదాపు ఇదే అభిప్రాయాన్ని రాజకీయ విశ్లేషకుడు ప్రశాంత్ కిషోర్ కూడా చెప్పారు. కాంగ్రెస్ బలహీనపడుతున్న వేళ దానికి కాయకల్ప చికిత్స చేసేందుకు ఆయన స్వయంగా చేసిన ప్రతిపాదనలను అప్పట్లో కాంగ్రెస్ అధిష్టాన వర్గంలో కొంత మందికి రుచించలేదు. సరిగ్గా కాంగ్రెస్ ఓటమి పాలై అందులోని సీనియర్‌లంతా ఒక్కొక్కరుగా దూరమవుతున్న వేళ ఆయన కాంగ్రెస్‌కు తులసి తీర్థం పోయాలని సంకల్పించుకున్నా కాంగ్రెస్ పార్టీలోకి ఆయనను కొందరు అనుమతించలేదు. ఆనాటి నుంచి ఆ పార్టీ రోజురోజుకీ మరింత బలహీనపడుతూనే ఉంది. దీనికంతకూ కారణం అధికారంలో లేకపోవడం, పదవులు అనుభవించిన వారంతా ఆ పార్టీని వదిలివెళ్లిపోవడం. అధికారం ఎక్కడుంటే అక్కడ సంపన్న రాజకీయ వేత్తలు చేరిపోవడంతో కాంగ్రెస్ పార్టీకి ఆర్థిక వెన్నుదన్ను కూడా లేదు. గత తొమ్మిదేళ్లుగా దేశరాజకీయాలు మోడీ చుట్టూ తిరుగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీకి ఆశాదీపంగా భావించే రాహుల్‌గాంధీకి ఆకర్షణ శక్తి లేకపోవడం వల్ల ఆ పార్టీ భవితవ్యం గురించి ఎవరూ అంచనా వేయలేకపోతున్నారు. అయితే కాంగ్రెస్‌కు సంప్రదాయ ఓటు బ్యాంక్ ఉన్నా దానిని నిలబెట్టుకునే సామర్థ్యం, సిద్ధాంతబలం ప్రస్తుత కాంగ్రెస్‌కు లేదనే భావన ప్రస్తుత నేతల్లో ఉంది. కొంత మంది వృద్ధ నాయకులు తనువు చాలించగా, మరికొంత మంది అధికారంలో లేని కాంగ్రెస్‌లో ఉండడం దండగ అని భావనలో ఆ పార్టీకి గుడ్‌బై చెప్పేశారు. కాంగ్రెస్ నాయకత్వాన్ని రాహుల్ గాంధీ వదులుకుంటే దాన్ని సీనియర్ నేత మల్లికార్జున ఖర్గేకి కట్టబెట్టడం గుడ్డిలో మెల్ల. అయితే ఆయన సొంత రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జనం పట్టంకడితే తప్ప కాంగ్రెస్ పార్టీ, ఖర్గేల పరువు నిలబడేటట్లు లేదు. అందుకే అక్కడ కాంగ్రెస్ చావోరేవో తేల్చుకోవాలనే స్థాయిలో పోరాడుతోంది. అప్పుడే కాంగ్రెస్ వచ్చే యేడాది జరిగే పార్లమెంటు ఎన్నికల్లో నిలదొక్కుకుని బతికి బట్టకట్టకలదు. ఇప్పటికిప్పుడు కాంగ్రెస్ పార్టీ మాయమైపోతుందని ఎవరూ విశ్లేషించలేరు. కాగా జనామోద నిర్ణయాలు తీసుకున్నా, తీసుకోకపోయినా అధికార పీఠం మీద మోడీ బాగా నిలదొక్కుకున్న పరిస్థితుల్లో విపక్షాల ఐక్యత ఎంతో అవసరం. కానీ ఏ రెండు పార్టీల చెలిమి చూసినా పొత్తు పొసగని నైజమే కనపడుతోంది. వివిధ రాష్ట్రాల్లో రాజ్యమేలుతున్న ప్రాంతీయ పార్టీలు మాత్రమే కేంద్రంలోఉన్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని ప్రయత్నిస్తున్నాయి. ఎవరికి వారే మోడీ పాలనపై సవాళ్లు విసురుతున్నారు. కానీ నలుగురినీ కలుపుకుని రావడంలో వారంతా



విఫలమవుతున్నారు. కాంగ్రెస్ మినహా మిగిలిన విపక్షాలు కలిస్తేనే మోడీని ఇంటికి పంపేయవచ్చని కొన్ని పక్షాలంటే, బిఆర్ఎస్ పార్టీ అధినేత,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుమాత్రం కాంగ్రెస్‌ను కలుపుకొని వెళ్లాల్సిన అవసరం ఉందని అంచనా వేస్తున్నారు. మోడీ పీఠం కదిలించాలంటే కాంగ్రెస్ ఆసరా కావాల్సిందేనని ఆ దిశగా అడుగులు వేసి అధికారం కోల్పోయిన నేతగా తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు చరిత్రలో మిగిలిపోయారు. 1983లో కాంగ్రెస్‌పార్టీ అవినీతి పాలనకు వ్యతిరేకంగా పుట్టినపార్టీ తెలుగుదేశం. కానీ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వకుండా మోసం చేశారనే కోపంతో మోడీ వ్యవహారశైలిని వ్యతిరేకించి చంద్రబాబు తీసుకున్న నిర్ణయాన్ని ఆంధ్రా ప్రజలు సమ్మతించలేదు. అందుకే గత ఎన్నికల్లో రాహుల్ గాంధీతో అంటకాగేందుకు సిద్ధమైన చంద్రబాబును పనిగట్టుకొని ఒడగట్టారు. అందుచేత ఆయన తన నిర్ణయమే తనను అధికారానికి దూరం చేసిందని గ్రహించి, ఆ తర్వాత కాలంలో కాంగ్రెస్ పార్టీతో అంటీముట్టనట్లు వ్యవహరించారు. అయినా ఆ తర్వాత కాలంలో కాంగ్రెస్ ఊసే ఎత్తలేదు. కేంద్రంలో గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు, ఇప్పటి మోడీ ప్రభుత్వ పాలనకూ పెద్ద తేడా కనపడదు. కానీ అప్పటి కాంగ్రెస్ పెత్తనానికి వ్యతిరేకంగా ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ అదే కాంగ్రెస్‌తో చేరి మోడీ మీద పోరాటం చేసిన విషయం ఒక చారిత్రక రాజకీయ తప్పిదంగా మిగిలిపోయింది. ఆనాటి రాజకీయ కాకలో చంద్రబాబు మోడీ మీద ఎన్నో కువిమర్శలు చేశారు. అప్పటి నుంచీ ఎన్నో సార్లు మోడీని ప్రసన్నం చేసుకోవాలని ప్రయత్నించినా కుదరలేదు.దానికి కొనసాగింపుగా వచ్చే యేడాది ఆంధ్రప్రదేశ్‌లో జరిగే సార్వత్రిక ఎన్నికల ముందస్తు వ్యూహంలో భాగంగా చంద్రబాబు తాజాగా ఇప్పుడు మోడీ విధానాలకు అనుకూల ప్రసంగాలు చేశారు. అంటే మోడీ పట్ల సానుకూల దృక్పథంలో ఉన్నారన్నమాటే. ఇక విపక్షాలను ఐక్యపరచాలనుకున్న ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ తాజాగా ఆపార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా ఇచ్చి దాదాపు రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానన్న సంకేతాలు ఇచ్చారు. రాజీనామాను ఉపసంహరించుకున్నా ఆయనకు రాజకీయాలపట్ల శ్రద్ధ తగ్గిపోతోందన్న విషయం ఇటీవల మహారాష్ట్రలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు కళ్లకు కట్టినట్లు చెబుతున్నాయి. మోడీపై ఒంటికాలి మీద లేచిన తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ నిశ్శబ్ద పోరాటం మీదనే నమ్మకం పెట్టుకున్నట్లున్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మాత్రం కాంగ్రెస్‌తో కలిసి ఉన్నారు. ఒకరి చల్లని చూపులు మరొకరి మీద ఉంటాయి. మరోపక్క బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ కూడా మోడీని వ్యతిరేకిస్తూ సొంత వ్యూహంతో ముందుకు కదిలారు. ఎవరికారణాలు వారికున్నాయి. వీరంతా కలవడమెప్పుడు? మోడీకి వ్యతిరేకంగా అశేష దేశ ఓటర్లను ఏకం చేయగలిగేది ఎప్పుడు? వ్యూహకర్తలు, అనుభవజ్ఞులు లేని కాంగ్రెస్‌కు మేలుకొలుపు కావాలంటే కర్ణాటక ఎన్నికలే దిక్సూచి కాగలవు. ●

# బిఆర్ఎస్ భవిష్యత్తుకు అక్కడే పునాది!



డాక్టర్ సంగని మల్లేశ్వర్

భారత రాష్ట్ర సమితి స్థాపించి 'అబ్ కి బార్‌కిసాన్ సర్కార్' నినాదంతో తెలంగాణ గడ్డ నుండి సుజల దృశ్యం ఆవిష్కరణకు సింహం బయలు దేరింది. రైతు రాజ్యం నిర్మించేందుకు అవసరమైతే బొంతపురుగును ముద్దాడుతాడనే నమ్మకం మహా జనులకు కలిగింది. దేశంలోని విద్యావంతులు, మేధావులు, కవులు, కళాకారులు, కార్మిక, కర్షకలోకం ఎర్రతివాచివేసి జాగృతం చేస్తుంది. దేశం బాగుపడాలంటే బిజెపి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలంటే కెసిఆర్‌తోనే సాధ్యమవుతుందని మరట్వాడా విశ్వసిస్తుంది. మహారాష్ట్రలో ఏర్పాటు చేసి మూడు బహిరంగ సభలను విజయవంతం చేసి మరాఠీల గుండెను ముద్దాడింది. కేంద్రంలోని మోడీ సర్కార్, బిజెపిరైతు వ్యతిరేక విధానాలు కర్షకలోకాన్ని విచ్ఛిన్నం చేస్తూ ప్రత్యామ్నాయం లేదని, విర్రవీగుతున్న తరుణంలో కెసిఆర్ నాయకత్వంలో దేశ భవిష్యత్‌కు విస్తరించాలని జాతి స్వాగతిస్తున్నది. దేశ రాజకీయాల్లో సిఎం కేసిఆర్ అరంగేట్రం చేయడం మహారాష్ట్రకో బదల్నా కెసిఆర్ జరూప్ ఆనా అన్నట్లుగా ప్రతి సభా విజయవంతం అయింది. మరాఠి ప్రజల అభిమతం నూతన చరిత్రకు నాంది పలికింది. గొప్ప రాజనీతిజ్ఞుడైన కెసిఆర్‌లో సమకాలీన సమస్యలపై అవగాహన, విషయ పరిజ్ఞానం, అన్ని భాషల్లో ఆయనకున్న ప్రావీణ్యత అసాధారణం. ప్రజాస్వామ్య రాజకీయాల్లో ప్రసంగాలకు ఎంత ప్రాధాన్యం ఉందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దేశ రాజకీయాల్లోకి వస్తే తమ జీవితాలు బాగుపడుతాయనే విశ్వాసం, ప్రపంచ దేశాలు అబ్బురపడేలా తెలంగాణ ప్రభుత్వ పాలన, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలుదేశానికి స్ఫూర్తి దాయకంగా నిలిచాయి. పాలకులకు ముందుచూపు లేని కారణంగా 75ఏళ్ల అమృత మహోత్సవంలో దేశం అన్ని రంగాల్లో వెనుకబడింది. వ్యవసాయం, సాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం ఒక్కటి కాదు అన్ని రంగాల్లో పాతాళలోకంలో పేరుకు




పోయింది. దేశంలో రాజకీయాలు చేయడానికి కాదు, గుణాత్మక మార్పుల కోసం బిఆర్ఎస్ పుట్టింది. అంబేద్కర్ లాంటిమహానుభావునికి జన్మనిచ్చి మరట్వాడా గడ్డలో నాందేడ్ వేదికగా బిజెపి అరాచకాలను ఎండగట్టి, దేశానికి అన్నంపెట్టే రైతన్నలపై సవతి ప్రేమ కురిపిస్తున్న మోడీ సర్కార్ విధానాలను ప్రశ్నించారు. కాందార్ సభలో స్థానిక సంస్థల్లో గులాబీ జెండా ఎగురడమే లక్ష్యంగా అన్ని జిల్లాపరిషత్‌లో పోటీ చేస్తుందని ప్రకటించడంతో నియామకాలే ఏజెండాగా సాగిన ప్రసంగంతో మహా ప్రజలు రైతుల కిస్మత్ కోసం కెసిఆర్‌కు అవకాశం ఇవ్వాలని అభివాదం చేశారు. ఇప్పటిదాకా చేసింది ఓట్ల రాజకీయాలే కదా? తెలంగాణలో అమలు అవుతున్న రైతుబంధు, రైతుబీమా, 24 గంటల కరెంట్ పథకాలు ప్రవేశపెట్టితే మహారాష్ట్రలో బక్కమనిషి అవసరం లేదుకదా? అంటూ ప్రశ్నిస్తున్నారు. రైతును రాజు చేస్తానని, రైతు ఆదాయం రెట్టింపు చేస్తానని ఉత్తర ప్రగల్భాలు పలికి రైతు వ్యతిరేక నల్లచట్టాలు తెచ్చి 750 మంది రైతుల ఉసురు పోసుకున్నది. కెసిఆర్ తిరగబడే సరికి చట్టాల బిల్లు విరమించుకుంది. ఆ కాస్త మెరుగుగా ఉన్న రైతన్నల మీటర్ల పేరుతో నడ్డి విరిచింది. అమెరికా, చైనా కంటే కూడా భారత్‌లో ఉన్నంత సాగు యోగ్యమైన భూమి ప్రపంచంలో ఎక్కడా లేదు. కానీ దేశంలో అన్నీ వున్నా అల్లుడినోట్లో శని ఉన్నట్లు కాంగ్రెస్, బిజెపి దొందు దొందే అన్నట్లు ఒకరు అంబానీ భక్తులు, మరొకరు అదానీ భక్తులు.మహారాష్ట్రలో భారీ బహిరంగ సభలు ఒకటిని మించి ఒకటి విజయవంతంకావడం, ఔరంగాబాద్ వేదికకు వచ్చిన ప్రభంజనం చూస్తుంటే 54ఏళ్ల కాంగ్రెస్‌తో 14ఏళ్ల బిజెపితో గోసపడ్డట్టు వారి ఆక్రోశం ఒకవైపు, కనబర్చిన ఉత్సాహం చూస్తే ఆవేదన అర్థంఅవుతున్నది. మహారాష్ట్రలో పుట్టే కృష్ణా,గోదావరి నదులను ఉపయోగించుకోవాలన్న ప్రయత్నం ఎన్నడూ చేయలేదు. నేతలకు చిత్తశుద్ధి ఉంటే ప్రతి ఎకరాకు నీళ్లు ఇవ్వొచ్చు. మహారాష్ట్ర ప్రభుత్వంలో ఉండి పేలవమైన సీట్లకు పరిమితమై దిగజారి బిజెపి ఎందుకోసం విషం చిమ్ముతుందో అర్థం చేసుకోలేనంత వెనుకబడి మహా ప్రజలు లేరు. ఆయన ప్రయాణం మొదట పరాజయాలతోనే మొదలై ప్రజల సమస్యలను నిశితంగా అర్థం చేసుకుని మళ్లీ వాటిని వారికే సులువైన మాటల్లో వినిపించడం కెసిఆర్ ప్రత్యేకత. మహా గురించి ఇప్పటికీ కెసిఆర్‌కు ఉన్నంత అవగాహన, ప్రత్యర్థులను ఎదుర్కోవడంలో ఆయన చూపించగల తెగువ ఉన్న నాయకులు మరెవరూ లేరని నమ్మి, మహారాష్ట్ర ప్రజలు అడుగడుగునా పలికిన నీరాజనాలే నిలువెత్తు నిదర్శనం. ●

# మావోల లక్ష్యం రాజ్యం వీరభోజ్యమా?



పుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

కార్మికదినోత్సవమైన మేడే పూర్వసంధ్యలో ఆదివారం మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా దాభ్రేచా, మన్నెరాజారాం అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టుల అహరిదళ కమాండర్ బిట్లు అడవి మాధవితోపాటు, శ్రీకాంత్, వాసు అనే మరోఇద్దరు మావోయిస్టులు మరణించారు. వీరిపై రూ. 38 లక్షల రివార్డు ఉన్నట్టు సమాచారం. ఇటీవల సాయినాథ్ అనే విద్యార్థి హత్యకు వీరు కారకులని,అలాగే రోడ్డునిర్మాణ యంత్రాల దగ్ధంతోపాటు మరెన్నో నేరాలలో వీరునిందితులని తెలుస్తోంది. మహారాష్ట్ర నక్సల్స్ వ్యతిరేక ప్రత్యేక విభాగం సి-60కి చెందిన జవాన్లు, కమాండోలు ప్రాణహిత నదిపరిసర ప్రాంతాల్లో గాలింపు జరుపుతున్న సందర్భంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఘటనా స్థలం నుంచి పోలీసులు ఆయుధాలు, ఇతర సామాగ్రిని కూడా స్వాధీనం చేసుకున్నారు.ఏ రకంగాచూసినా ఈ సంఘటన మావోలకి నిరాశజనకమైనది. ఈ జిల్లాలో గతంలోనూ మావోయిస్టులకు భారీ నష్టం జరిగింది. మొన్నటికి మొన్న ఏప్రిల్ 1న ఇదే జిల్లాలో కీలక మావోయిస్టు ఎన్‌కౌంటరయ్యాడు. 2021 సంవత్సరం శీతాకాలం నవంబర్ 13న జరిగిన భారీఎన్‌కౌంటర్‌లో ఏకంగా మావోయిస్టు కేంద్ర కమిటీ (సిసి) సభ్యుడు,సాయుధ దళాలకు మార్గదర్శనం చేసే తేలేతుమ్డేతోపాటు మొత్తం 27మంది మరణించారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో జరిగిన ఈ ఎదురు కాల్పుల్లో అటు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన కీలక మావోయిస్టులు కూడా మరణించారు. మరెందో గాయపడ్డారు. పెద్దసంఖ్యలో ఆధునిక ఆయుధాలను కోల్పోయారు. అలా మావోయిస్టులకు అపార నష్టం జరిగింది.ఆర్థిక వనరులు, మానవ వనరుల నష్టం చోటు చేసుకుంది. ఈ క్రమంలో భద్రతా బలగాలకూ నష్టం జరిగింది. ఈ రకమైన దృశ్యాలు దండకారణ్యం ఆనుకుని ఉన్న రాష్ట్రాల్లో అటవీ ప్రాంతాల్లో అగుపిస్తాయి. ఇటీవల చత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లా అరన్‌పూర్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఐఈజి మందుపాతర పేల్చి పదిమంది పోలీసులను బలిగొన్న విషయం విదితమే. బీహార్, జార్ఖండ్‌లలోనూ మావోయిస్టులు హింస రచనను కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా జార్ఖండ్‌లో ఐదుగురు కీలక మావోయిస్టులు ఓ ఎన్‌కౌంటర్‌లో కన్నుమూశారు.వారిఆయుధాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒడిశాలోనూ ఇవే దృశ్యాలు అగుపిస్తున్నాయి. గత డిసెంబర్‌లో ఒడిశా కొందమాల్ జిల్లాలో ఇద్దరు మహిళా మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మరణించారు. ఆంధ్ర ఒడిశా సరిహద్దు (ఏఓబి) ప్రాంతంలోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. తాజాగా తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర సరిహద్దుల్లోని పుట్టపాడు అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో తెలంగాణలోని చర్లలోకల్ ఆర్గనైజేషన్ స్క్వాడ్ (ఎల్ఓసి) కమాండర్ మడకం ఎర్రయ్య అలియాస్ రాజేశ్‌తోపాటు మరో మావోయిస్టు మరణించాడు. రాజేశ్ ఛత్తీస్‌గఢ్‌కు చెందినప్పటికీ చాలా కాలంగా భద్రాద్రి కొత్తగూడెం ప్రాంతంలో పనిచేస్తున్నాడు. ఇతను మందుపాతరల తయారీ, అమర్చడం, పేల్చడంలో దిట్ట అని తెలుస్తోంది. ఇదిలా ఉండగా ఛత్తీస్‌గఢ్, అరుణ్‌పూరీలో మందుపాతర పేల్చినఘటనకు సంబంధించి తాజాగా పోలీసులుముగ్గురు మావోయిస్టులను అరెస్టు చేశారు. వారు నేరాన్ని అంగీకరించారని పోలీసులు పేర్కొన్నారు. ఇలా పోరాడుతూ తుపాకి గొట్టం ద్వారా రాజ్యాధికారం సాధించాలన్నది వారి లక్ష్యం. రాజ్యం వీరభోజ్యం అన్న మాట వారిలో బలంగా నాటుకుంది. అందుకే దశాబ్దాలుగా సాయుధ తిరుగుబాటుకు సంపూర్ణ సన్నాహాలు చేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే పాలకులు.వారిదే వీరభోజ్యం అన్న విషయం విదితమే.మరి మావోయిస్టుల రాజ్య కాంక్ష, వీరభోజ్యం ఆశఇలా ఆయుధం ద్వారా, సాయుధ పోరా టం ద్వారాసాధ్యం కాదని గత చరిత్ర తాజాఅనుభవాలు, వర్త మాన పరిస్థితులు తేటతెల్లం చేస్తున్నాయి. అయినా సాహసించి తాము విశ్వసించిన మార్గంలో శతాబ్దం క్రితం చైనాలో మావో మహాశయుడు ఆచరించిన మార్గం ఇక్కడ భారత్‌లోనూ శిరోధార్య మని గుడ్డిగా నమ్మి మావోయిస్టులు ఎంతో తెలివైన చురుకైన తమ వారిని కోల్పోవడం,అదే సమయంలో భద్రతా బలగాలను, పోలీసులను బలితీసుకోవడం ఏమాత్రం భావ్యంకాదు. ఈ చర్యలు వర్తమాన కాలానికి అసలు 'సింక్' కావడం లేదు. ఇసుమంత ప్రయోజనం చేకూరడం లేదు. మరలాంటప్పుడు ఇంతటి వెచ్చటి నెత్తురు వృధాగా నేలపాలు ఎందుకు కావాలి?అందరూ ఆలోచించాల్సిన అంశం. నిశితంగా పరిశీలించాలి. దేశం స్వాతంత్ర్యం పొందాక అనేకానేక ఆకాంక్షలతో వివిధ ప్రాంతాల్లో సాయుధ పోరాటాలు,ఉద్యమాలు, తిరుగుబాట్లు జరిగాయి. కానీ ఏదీ విజయవంతం కాలేదు.కారణం ప్రతి ఐదుసంవత్సరాలకోసారి ప్రజలు తమ ఓటు ద్వారా ప్రభుత్వాన్ని నిర్ణయించుకుంటున్నారు. దీన్ని కాదని మరోదారిలో, మాయదారి దారిలోపయనిద్దామని ఎందరో ఉసిగొల్పినా అవన్నీ తాత్కాలికంగా కనిపించి కనుమరుగయ్యాయి. ఇప్పుడు మావోయిస్టులు ఏ సిద్ధాంతాల పునాదిపై సమసమాజం నిర్మిస్తామని చెబుతున్నారో అదో అదే సిద్ధాంతం ఇరుసుగా ఉమ్మడి భారత కమ్యూనిస్టు పార్టీ 1947-51 ప్రాంతంలో తెలంగాణలో, మరి కొన్నిచోట్ల భీకర పోరాటం చేసింది. గెరిల్లా దళాలను నిర్మించింది. పటాలాలను ఏర్పాటు చేసింది. అయినా రాజ్యాధికారం చేపట్ట లేకపోయింది. చివరికి ప్రజాస్వామ్య పంథాలో ఎన్నికల్లో పోటీ చేసినా అధికారాన్ని అందుకోలేకపోయింది.ఆ కుదురులోంచే వచ్చిన మావోయిస్టులు అర్థశతాబ్దం తరువాత ఇప్పుడు ఆ పద్ధతిలో ఎలా రాజ్యాధికారం చేపడతారు? పైగా కాలమాన పరిస్థితులు అనూహ్యంగా మారాయి.ప్రపంచ పరిస్థితులు,శ్రామిక ప్రజల జీవితాలు, జీవన విధానం ఊహకందని రీతిలో మార్పుచెందాయి. ఈ నేపథ్యంలో తుపాకి గొట్టం ద్వారా రాజ్యాధికారం ఎలా లభిస్తుంది? ఇది కోటి రూకల ప్రశ్న. సిద్ధాంతం పేరగాక జాతుల పేర తమకు ప్రత్యేక దేశంకావాలని, ఈ దేశం నుంచి విడిపోతామని పోరుబాట పట్టిన పంజాబ్, ఈశాన్య రాష్ట్రాల పరిస్థితి ఇప్పుడు ఎలా ఉందో మావోయిస్టులతోపాటు అందరికీ తెలుసు.ఖలిస్థాన్ కోసం తాజాగా తీవ్రంగా ప్రయత్నించిన అమృత్‌పాల్ సింగ్ నెలరోజుల పాటు పంజాబ్ పోలీసులను ముప్పతిప్పలు పెట్టినా తరువాత లొంగిపోయాడు. అరెస్టు అయ్యాడు. ఆదర్శ నాయకుడిగా భావించిన జర్నైల్‌సింగ్ భారత బలగాల చేతిలో హతమైన సంగతి తెలిసిందే. ఈశాన్యరాష్ట్రాల్లో క్రమశిక్షణ గల,సాయుధ సంపత్తిగల సైన్యం గల గ్రూపులు,పార్టీలు అనేకం ఉన్నా ఆయా సందర్భాల్లో సంచలనాలు సృష్టించినా అంతిమంగా శాంతిమార్గం పట్టిన సంగతి, జనజీవన స్రవంతిలో కొనసాగుతున్న విషయం విదితమే. ఇక శ్రీలంకలో ప్రత్యేక తమిళ ఈలం కోసం భయంకరంగా సాగిన యుద్ధం ఆ ఛాయలు పొరుగున ఉన్న తమిళనాడులో బలంగా కనిపించినా చివరకు ఆపోరు చల్లారిపోయింది.ప్రత్యేకదేశం రాజ్యంవీర భోజ్యం అన్న తీవ్రమైన కాంక్ష కలగానే మిగిలిపోయింది.ఈ తమిళ ఈలం నుంచి నక్సలైట్లు వర్ధమాన మావోయిస్టులు ఆయుధ శిక్షణపొంది, మందుపాతరలు తయారు చేయడం, పేల్చడం నేర్చుకుని దశాబ్దాలుగా ఆచరణలో పెడుతున్నా మావోయిస్టులకల నెరవేరే అవకాశం ఇసుమంత కూడా కనిపించడం లేదు.సోమవారం ఉదయం ఛత్తీస్‌గఢ్ సుకుమా జిల్లాలోని అడవిలో జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు కీలక మావోయిస్టులు మరణించారు.వీరిపై భారీ మొత్తంలో రివార్డు ఉందని పోలీసు అధికారులు చెప్పారు. ఇలా ఎన్నో ఉదాహరణలు, అనుభవాలు కళ్లెదుట కనిపిస్తున్నా ప్రపంచంలో శక్తిమంతమైన దేశంగా రాజ్యంగా భారతదేశం వేగంగా ఎదుగుతున్న వైనం గమనిస్తున్నా మావోయిస్టులు మాత్రం ఇలా మొండిగా పిడివాద ధోరణిలోరాజ్యభోజ్యం అనుభవించడానికి ఆయుధాలు ఎక్కుపెట్టడం ఏవిధంగా ఆహ్వానించదగ్గ చర్య అనిపించుకుంటుంది?. ●



## స్వర్ణ దేవాలయం వద్ద మళ్లీ పేలుడు..
### గంటల వ్యవధిలో రెండో ఘటన

**అమృత్‌సర్, మే 8:** పంజబ్‌లోని అమృత్‌సర్‌లో స్వర్ణ దేవాలయం సమీపంలో మరోసారి బాంబు పేడులు తీవ్ర కలకలం సృష్టించింది. స్వర్ణ దేవాలయానికి వెళ్లే మార్గంలోని దర్బార్ సాహిబ్ వద్ద సోమవారం ఉదయం ఈ పేలుడు సంభవించింది. సమాచారం అందుకున్న పోలీసులు, ఫోరెన్సిక్ బృందాలు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీం ఆధారాలు సేకరిస్తోంది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి హానీ జరగలేదని పోలీసులు తెలిపారు. పేలుడు ఎలా జరిగిందన్న దానిపై స్పష్టత లేదు. కాగా స్వర్ణ దేవాలయం సమీపంలో పేలుడు సంభవించడం గంటల వ్యవధిలో ఇది రెండోసారి కావడం విశేషం. గత శనివారం రాత్రి కూడా ఇదే దర్బార్ సాహిబ్ వద్ద పేలుడు సంభవించి కొందరు గాయపడ్డారు. కొన్ని భవనాలు, పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. వరుస పేలుడు ఘటనలతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. మరోవైపు స్వర్ణ దేవాలయంలో బాంబు పేలుడు జరిగిందంటూ ఆదివారం నుంచి వార్తలు రాగా, వాటిని పోలీసులు ఖండించారు. అక్కడికి సమీపంలో ఓ హోటల్ వద్ద ఈ పేలుళ్లు జరిగాయని, వాటిపై దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# ఎంపి, ఎమ్మెల్యేలపై ఐదువేలకు పైగా పెండింగ్‌కేసులు

## విచారణ త్వరగా పూర్తి చేయాలని హైకోర్టులు, కేంద్రానికి సుప్రీం ఆదేశం



న్యూఢిల్లీ, మే 8: ఎంపిలు, ఎమ్మెల్యేలపై పెండింగ్‌లో ఉన్న కేసులన్నింటినీ విచారణ సత్వరమే పూర్తిచేయాలని రోజువారి విచారణ వివరాల నివేదికలు ఇవ్వాలని సుప్రీం కోర్టు రాష్ట్రాల హైకోర్టులను ఆదేశించింది. ఇప్పటివరకూ 5097 కేసులు ఎంపిలు, ఎమ్మెల్యేలపై వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నట్లు సుప్రీం వెల్లడించింది. వీరిలో 44 శాతం లోక్‌సభ ఎంపిలు, 31శాతం రాజ్యసభ ఎంపిలు, 43శాతం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపైక్రిమినల్‌కేసులు విచారణ పెండింగ్‌లోఉన్నాయని అమికస్ క్యూరీ వెల్లడించారు. నిందితులు ఈకేసులో విచారణను జాప్యంచేసేందుకు కుట్రలుచేస్తే వారికి మంజూరుచేసిన బెయిల్ ఉత్తర్వులను వెంటనే రద్దుచేయాలనికూడా సిఫారసుచేసారు. మొత్తంకేసుల్లో 40శాతం అంటే 2122 కేసులు ఐదేళ్లకుపైబడి విచారణలేకుండాపెండింగ్‌లో ఉన్నాయని వివరించింది. ఈ జాబితాలో ఉత్తరప్రదేశ్ అగ్రస్థానంలో ఉంది. 1139 కేసులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయి. తీర్పువెల్లడించే దశలోనే ఉన్నట్లు తేలింది. బీహార్ రెండోస్థానంలోనిలిచింది అమికస్ క్యూరి విజయ్ హన్సారియా మాట్లాడుతూ కేంద్రం ఈ కేసులకు సంబంధించి పర్యవేక్షణ ప్యానెల్‌కు ఎలాంటి సూచనలు ఇవ్వడంలేదని వివరించారు. 2018 వరకూ చూస్తే మొత్తం 4110 కేసులు పెండింగ్‌లోఉఆన్నాయి. 2021 నాటికి 4984 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. 2020 అక్టోబరునాటికి 4859 కేసులున్నట్లు ఈనివేదికలో వెల్లడించారు. ఉత్తర ప్రదేశ్‌లో మొత్తంకేసులన్నీ తుదివిడత విచారణలోనే ఉన్నాయి. గతంకంటే 347 కేసులు ెఎరిగాయి. ప్రస్తు తం 1374 కేసు లు విచా రణలో ఉన్నాయి. కొంత మేర విచారణ మెరుగుపడిందని అంచనా. 364 కేసులు సెషన్స్‌కోర్టు విచారణచేసింది. ఈ విచారణలో 71 మంది మేజిస్ట్రేట్‌లు పాల్గొన్నారు. 4984 కేసులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉంటే వీటిలో 1899 కేసులు ఐదేళ్లకుపై బడినవే ఉన్నాయి. డిసెంబరు 2018 నాటికి 4110 కేసులుంటే 2020 అక్టోబరునాటికి 4859 కేసులున్నాయని అమికస్ క్యూరి విజయ్ హన్సారియా వెల్లడించారు. 2018 నుంచి ఈకేసుకు సంబంధించి హన్సారి వ్యవహరి స్తున్నారు. 2018 డిసెంబరు నాలుగునాటికి 2775 కేసుల్లో తీర్పులు వెలువడినా ఎంపి ఎమ్మెల్యేలపై కేసులు 4122నుంచి 4984కి పెరిగాయి. దీన్నిబట్టిచూస్తే క్రిమినల్ రికార్డులు ఎక్కువగా ఉన్న వ్యక్తులే ఎంపి ఎమ్మెల్యేల స్థానాలకు పోటీపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ కేసుల విచారణకు తక్షణ పరిష్కారానికి కఠిన కార్యాచరణ అమలుచేయాల్సిన అవసరం ఎంతో ఉంది. 4984 పెండింగ్ కేసుల్లో 1651 కేసులు సెషన్స్‌కోర్టుల్లోనే ఉన్నాయి. ఈకేసుల్లో విచారణ రుజువయితే కనీసం ఏడేళ్ల జైలుశిక్షలుపడతాయి. లేదా మరణశిక్షలుకూడా విధించే అవకాశం ఉంది. మిగిలినవన్నీ కూడా 3322 కేసులు మేజిస్టీరియల్ కోర్టుల్లోనే ఉన్నాయి.

## బీహార్ ప్రభుత్వానికి సుప్రీం నోటీసులు



**న్యూఢిల్లీ, మే 8:** గ్యాంగ్‌స్టర్, మాజీ ఎంపీ ఆనంద్ మోహన్ సింగ్ విడుదలపై బీహార్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. హత్యకేసులో దోషిగా ఉన్న అతన్ని ఉన్నట్టుండి జైలునుంచి విడుదల చేయడంపై వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు ధర్మాసనం నితీష్ కుమార్ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని ఆదేశించింది. కాగా తెలంగాణ కు చెందిన జి కృష్ణయ్య బీహార్‌లోని గోపాల్‌గంజ్ జిల్లా మేజిస్ట్రేట్‌గా పనిచేస్తున్న సమయంలో ఆనంద్ మోహన్ అనుచరులు జరిపిన మూకదాడిలో ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. ఈ హత్యకేసులో ఆనంద్ యావజ్జీవ శిక్ష అనుభవిస్తున్నారు. అయితే ఇటీవల బీహార్ ప్రభుత్వం జైలు మన్యువల్ నిబంధనల్లో మార్పులు చేసింది. 14యేళ్లకు మించి జైల్లో ఉన్న 27 ఖైదీలను విడుదల చేయడానికి ఏప్రిల్ 24న నోటిఫికేషన్ జారీచేసింది. ఈ జాబితాలో 15 యేళ్లుగా శిక్షను అనుభవిస్తున్న ఆనంద్ పేరు కూడా ఉంది. దీంతో ఈ ఏప్రిల్ 27న తెల్ల వారుజామునే గ్యాంగ్‌స్టర్ సహ్రస జైలునుంచి బయట కొచ్చారు. ఆనంద్ మోహన్ విడుదలను ఐఎఎస్ కృష్ణయ్య భార్య ఉమా వ్యతిరేకించారు. తన విడుదలను సవాల్ చేస్తూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఆమె పిటిషన్‌పై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయ స్థానం బీహార్ ప్రభుత్వంకు ఈ మేరకు నోటీసులు జారీచేసింది.

## ఇంటిపై కూలిన మిగ్ ఫైటర్‌జెట్, ముగ్గురు మృతి



**జైపూర్, మే 8:** భారత వాయుసేనకు చెందిన మిగ్-21 యుద్ధ విమానం సోమవారం ప్రమాదానికి గురైంది. రాజస్థాన్‌లోని హనుమాన్‌గఢన జిల్లాలో ప్రమాదవశాత్తూ ఓ ఇంటిపై కుప్పకూలింది. ఈ ఘటనలో ముగ్గురు పౌరులు ప్రాణాలు కోల్పోయారు. వాయుసేన వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం రోజువారీ శిక్షణలో భాగంగా సోమవారం ఉదయం ఓ మిగ్-21 యుద్ధ విమానం సూరత్‌గఢ్ ఎయిర్‌బేస్ నుంచి టేకాఫ్ అయింది. అయితే కాసేపటికే ఈ ఫైటల్‌జెట్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో హనుమాన్‌గఢ్‌లోని డబ్లీ ప్రాంతంలోని ఓ ఇంటిపై కూలి పోయింది. ప్రమాదాన్ని గుర్తించిన పైలట్ పారాచూట్ సాయంతో యుద్ధ విమానం నుంచి బయటకు దూకేశాడు. దీంతో అతడు సురక్షితంగా బయట పడ్డారు. అయితే విమానం కూలిపోవడంతో ఇంట్లో ఉన్న ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు గాయపడినట్లు పోలీసులు తెలిపారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రాణ నష్టాన్ని తప్పించేందుకు పైలట్ శతవిధాలా ప్రయత్నించినప్పటికీ వీలుకాలేదు. చివరకు విమానం గ్రామ శివారులో కుప్పకూలింది అని బికనేర్ ఐజీ ఓం ప్రకాశ్ తెలిపారు. ఘటనపై భారత వాయుసేన స్పందించింది. పైలట్ స్వల్ప గాయాలతో బయటపడినట్లు తెలిపింది. ఘటనపై ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించినట్లు వెల్లడించింది. వాయుసేనకు చెందిన మిగ్ యుద్ధ విమా నాలు తరచూ ప్రమాదాలకు గురవుతూ వార్తల్లో నిలు స్తున్నాయి. 1971 యుద్ధంలో భారత్‌కు అద్భుత విజయాన్నందించిన ఈ రష్యన్ ఫైటర్‌జెట్లు ఇప్పుడు అపకీర్తి మూట గట్టుకుంటున్నాయి.

1971-72 నుంచి ఇప్పటి వరకు 400 మిగ్-21 ఫైటర్ జెట్లు కూలిపోయినట్లు కూడా తెలిసింది. ఈ ప్రమాదాల్లో 200 మందికిపైగా పైలట్లు, దాదాపు 50 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. భారత వాయుసేనలో మిగ్-21 విమానాలు ఎక్కువగా ఉన్నాయి. వాటితోనే గస్తీ, శిక్షణ నిర్వహిస్తుండడంతో మిగ్-21లే ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నాయన్నది నిపుణుల విశ్లేషణ.



## బంగారు గనిలో అగ్ని ప్రమాదం.. 27 మంది మృతి

**లిమా, మే 8**: దక్షిణ అమెరికా దేశమైన పేరులో ఘోరం జరిగింది. బంగారు గనిలో అగ్నిప్రమాదం సంభవించడంతో 27 మంది ప్రాణాలు కోల్పోయారు. వారంతా నైట్ షిఫ్ట్‌లో ఉన్నారని అధికారులు తెలిపారు. అరిక్విపా నగరానికి సమీపంలోని గనిలో అగ్ని ప్రమాదం జరిగిందని వెల్లడించారు. ప్రాథమిక సమాచారం మేరకు షార్ట్ సర్క్యూట్ కారణంగా పేలుడుసంభవించడంతో మంటలు వ్యాపించాయని తెలిపింది. ఘటన సమయంలో గని కార్మికులందరూ 100 మీటర్ల లోతులో పనులు చేస్తున్నారని పేర్కొంది. వారిలో 27 మంది దుర్మరణం పాలయ్యారని, 175 మందిని సురక్షితంగా తరలించామని మైనింగ్ సంస్థ వెల్లడించింది. ప్రస్తుతం ఆ ప్రాంతమంతా రోదనలతో మిన్నంటింది. తమ వారు ప్రాణాలతో తిరిగిరావాలని బాధితుల కుటుంబ సభ్యులు ప్రార్థనలు చేస్తున్నారు. ఎక్కడున్నావ్ డార్లింగ్? అంటూ ఓ మహిళ భర్త కోసం రోదించిన తీరు అక్కడున్న వారిని కలచివేసింది. సహాయచర్యలు కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు. ఇటీవలి కాలంలో ఎన్నడూ ఈ స్థాయి ప్రమాదం జరగలేదని పేర్కొన్నారు.

## భారత్‌లోకి అక్రమంగా ప్రవేశిస్తున్న ఏడుగురు రోహింగ్యాల అరెస్టు

**లక్నో, మే 8:** నలుగురు మహిళలు సహా ఏడుగురు రోహింగ్యాలను కాన్పూర్‌లో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఉగ్రవాద వ్యతిరేక స్క్వాడ్ (ఎటిఎస్) అరెస్టు చేసింది. వీరంతా బంగ్లాదేశ్ నుంచి భారత్‌లోకి అక్రమంగా ప్రవేశిస్తున్నారని ఎటిఎస్ తెలిపింది. వీరంతా భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించడానికి ఏర్పాటు చేసిన భారత్‌కు చెందిన ఓ మధ్యవర్తిని కూడా అదుపులోకి తీసుకున్నారని సోమవారం ఇక్కడ అధికారిక ప్రకటన పేర్కొన్నారు. తప్పుడు పత్రాలతో త్రిపుర సరిహద్దుల గుండా బంగ్లాదేశ్ నుంచి భారత్‌లోకి కొంతమంది ప్రవేశిస్తున్నారని అందిన సమాచారం మేరకు స్పందించిన ఎటిఎస్ బృందం అక్కడికి చేరుకుని నలుగురు మహిళలుసహా ఏడుగురు రోహింగ్యాలను, భారత్‌కు చెందిన బ్రోకర్‌ను ఈ నెల 6న కాన్పూర్‌లోని ఝూకర్‌కటి బస్‌స్టాప్ వద్ద అరెస్టు చేసినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేశారు.

## ఉక్రెయిన్‌పై ప్రయోగించిన 35 రష్యా డ్రోన్లు కూల్చివేత



**క్యీవ్, మే 8:** ఉక్రెయిన్‌పై దండయాత్రకొనసాగిస్తున్న రష్యా రాత్రివేళల్లో చేస్తున్న దాడులనుసైతం ఉక్రెయిన్ వైమానికదళాలు సమర్ధవంతంగా ఎదుర్కొంటున్నాయి. రష్యా యుప్రయోగించిన 35 డ్రోన్లను తమ వైమానికదళాలు సమర్ధవంతంగా కూల్చివేసినట్లు ఉక్రెయిన్‌ప్రకటించింది. అయితే ఈ దాడుల్లో క్రెమ్లిన్ దళాలు నలుగురు పౌరులను హతమార్చాయని ఉక్రెయిన్ ఆరోపించింది. రెడ్‌స్క్వేర్‌లో సంస్మరణ వేడుకలు జరుగుతున్న సందర్భంగా మాస్కోరక్షణరంగం భద్రతను మరింత కట్టుదిట్టంచేసింది. రెండోప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీని ఓడించిన సందర్భాన్ని రెడ్‌స్క్వేర్‌లో ప్రతిఏటా సోవియట్ సేనలునిర్వహిస్తాయి. సుమారు 21 రష్యా నగరాల్లో మిలిటరీ పేరేడ్‌లు నిలిపివేసింది. విక్టరీడే వేడుకలను భద్రత దృష్ట్యా నిలిపివేస్తున్నట్లు అమెరికా రక్షణశాఖప్రకటించింది. తొమ్మిదవ తేదీ జరిగే విక్టరీ పెరేడ్‌ను చరిత్రలో మొట్టమొదటిసారి నిలిపివేస్తున్నట్లు రక్షణ అధికారులు ప్రకటించారు. మాస్కో, సెయింట్ పీటర్స్‌బర్గ్ వంటి పెద్దనగరాలో డ్రోన్ల వినియోగంపై నిషేధం విధించారు. నదులు, కాలువలతో ఉత్తరవెనిస్‌నగరంగా సెయింట్ పీటర్స్‌బర్గ్‌ను పిలుచుకుంటారు. అలాగే జెట్‌స్కీలను కూడా పదవ తేదీవరకూ నిషేధించారు. రష్యా ఇరాన్ తయారీ డ్రోన్లను ఉక్రెయిన్‌నగరాలపై ప్రయోగిస్తోంది. మొత్తం ఉత్తర, దక్షిణ, తూర్పు ఉక్రెయిన్‌నగరాలపై 127 సార్లురపయోగించింది. క్రెమ్లిన్ దళాలు ట్యాంకులు, డ్రోన్లు, మ ఓర్టార్లు, యుద్ధవిమానాలు, బహుళ రాకెట్ లాంచర్లు, భూమినుంచి గాలిలోకి పంపించే క్షిపణులును ఉక్రెయిన్‌పైకి ప్రయోగిస్తున్నట్లు ఉక్రెయిన్ ఆరోపించింది. ఉక్రెయిన్‌లోని దక్షిణ ఒడెసా ప్రాంతంలోకి సుదూర లక్ష్యాలు ఛేదించే బాంబర్లను ప్రయోగిస్తోంది. వీటితోపాటు ఆరు రష్యా రాకెట్లను కూడాప్రయోగించింది. డోనెట్స్‌ఒ్క ప్రాంతీయ గవర్నర్ పెట్రో కిరిలెన్కో మాట్లాడుతూ సహజంగానే మే 9వ తేదీ ఉక్రెయిన్‌లో బ్యాంకులకుశెలవుగా ఉంటుందని, ఈసారి యుద్ధం కారణంగా ఇవ్వడంలేదని ప్రకటించారు. ఉక్రెయిన్ అధ్యక్షుడువోలోదిమిర్ జెలెన్‌స్కీ మాట్లాడుతూ జర్మనీ నాజీతత్వంపై విజయానికి గుర్తుగా మే ఎనిమిదవ తేదీ, యూరోప్‌డే సందర్భంగా మే 9వ తేదీలను నిర్వహించుకోవాలని ప్రకటించారు.

## ఉజ్బెకిస్తాన్ అధ్యక్షపదవికి ముందస్తు ఎన్నికలు!



**తాష్కెంట్, మే 8:** ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు షవ్‌కత్ మిర్జియోయేవ్ అధ్యక్ష ఎన్నికలను ముందస్తుగానే నిర్వహించేందుకునిర్ణయించారు. అయితే ఎలాంటి మందస్తు ఎన్నికల తేదీలను మాత్రం ప్రకటించలేదు. గతనెల 30వ తేదీనిర్వహించిన దేశ వ్యాప్త రిఫరెండమ్‌లో ఉజ్బెక్ ఓటర్లు రాజ్యాంగ సవరణలకు ఆమోదం తెలిపారు. దీన్నిబట్టి చూస్తే ప్రస్తుత అధ్యక్షుడు మరో రెండు పర్యాయాలు అధ్యక్షుడుగా కొనసాగేందుకు సానుకూల సూచనలు కనిపిస్తున్నాయి. మధ్య ఆసియా దేశాల్లో ఆయనకు ప్రతిపక్షంగా ఎలాంటి సీనియర్‌నేతలు లేకపోవడం ఆయనకు కలిసొచ్చింది. 35 మిలియన్ల జనాభా ఉన్న ఉజ్బెకిస్తాన్‌లో ప్రస్తుత అధ్యక్షుడికి పోటీగా ఎవ్వరూ ముందుకురాలేదు. స్వదేశంలోను విదేశాల్లో కూడా ఆయన పాలన తీరుకు ప్రశంసలు లభిస్తున్నాయి. మాజీ సోవియట్ రిపబ్లిక్‌ను సరళీకృతం చేయడం లోను, విదేశీ వాణిజ్యం, పెట్టుబడులకు ఆర్థికవ్యవస్థను సరళీకృతం చేయడం కూడా మిర్జియోయేవ్‌కు మంచి పేరుతెచ్చింది. ఆయనకు మరో రెండు సార్లు ఏడేళ్లచొప్పున పదవిలో కొనసాగేందుకు రాజ్యాంగ సవరణలకు రిఫరెండమ్‌లో సానుకూలంగా అభిప్రాయాలు వచ్చినాకూడా తనంత తానుగా తాజా ఓటర్ల తీర్పును కోరుకుంటున్నారు. ప్రస్తుతం తన ఏడేళ్లపదవీకాలంలో కేవలంరెండేళ్లు మాత్రమే పూర్తి చేసుకున్నారు. ప్రస్తుత అధ్యక్షభవనం వివరాలప్రకారం మిర్జియోయేవ్ జారీచేసిన కార్య నిర్వాహక ఉత్తర్వుల్లో ఓటింగ్ వచ్చే జులై 9వ తేదీ నిర్వహిస్తారని వెల్లడి అయింది.

## కేరళలో పడవ ప్రమాదం, 22 మంది మృతి, మరో ఏడుగురి పరిస్థితి విషమం
### మృతుల కుటుంబాలకురూ.10 లక్షల పరిహారం



**తిరువనంతపురం, మే 8:** కేరళలోజరిగిన పడవ ప్రమాదంపై ముఖ్యమంత్రి జ్యుడిషియల్ విచారణకు ఆదేశించారు. మలప్పురం పడవ ప్రమాదంలో మృతుల సంఖ్య 22కి పెరిగింది. మరికొందరు విషమపరిస్థితుల్లో ఉన్నట్లు అధికారులు తెలి పారు. ఒక టూరిస్టు పడవ 30మందికిపైగా ప్రయాణీకులతో నదిలోకి వెళ్లడంతో కేరళలోని మలప్పురంలో మునిగిపోయింది. పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించడంవల్లనే ఈప్రమాదానికి కారణం అయిందని అధికారులుసైతం చెపుతు న్నారు. రక్షణ చర్యలు ముగిసిన తర్వాత ఈ సంఘటనపై దర్యాప్తునుప్రారం బిస్తామని పోలీసులు తెలిపారు. ప్రాథమికంగా ఎక్కువమందిని పడవలోనికి రానీయడమేనని అయితే మరింతగా లోతైన దర్యాప్తు చేస్తామన్నారు. పడవ యజమాని నాజర్‌ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, ఆతని కోసం గాలిస్తున్నట్లు మలప్పురం పోలీస్ అధికారులు తెలిపారు. తానూర్‌లోని తూవల్ తీరమ్ బీచ్‌వద్దరాత్రి ఏడుగంటలకు ఈప్రమాదం సంభవించింది. సుమారుగా 30 మంది ఈ పడవ ప్రమా దంలో చిక్కుకున్నారు. మరికొందరుఆందోళనకర పరిస్థితుల్లో కొనసాగుతున్నారు. ప్రమాదసమయంలో ఎన్‌డిఆర్‌ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది రక్షణచర్యలుచేపట్టారు. ముఖ్యమంత్రి పిన రయి విజయన్ తాలూకా ఆసుపత్రిని సందర్శించి బాధితులను పరామర్శించారు. తిరురంగాడి, మలప్పురం ఆసుపత్రు ల్లోని బాధితులందరినీ ప్రమాద వివరాలను అడిగితెలుసుకున్నారు. చేపలుపట్టే పడవను టూరిస్టు సేవలకువినియోగించే విధంగా మార్చారని పడవ యజమానిపై ఫిర్యాదులు వచ్చాయి. ఎలాంటి ఫిట్‌నెస్ సర్టిఫికేట్ లేకుండా ఈ పడవను నడుపుతున్నట్లు అధికారులు వెల్లడించారు. కాగా ప్రమాదంలో మృతుల కుటుంబాలకు పదిలక్షలరూపాయల చొప్పున పరిహారం అందచేస్తున్నట్లు ముఖ్య మంత్రి విజయన్ వెల్లడించారు. అంతేకాకుండా ప్రమాదంపై జ్యుడిషియల్ విచారణకు సైతం ఆదేశిస్తున్నట్లు తెలిపారు.

## జైలులోకి 4 కత్తులు ఎలా వచ్చాయి?
### టిల్లు హత్యను సిబ్బంది ఎందుకు అడ్డుకోలేదు?: ఢిల్లీ హైకోర్టు

**న్యూఢిల్లీ, మే 8**: దేశ రాజధాని ఢిల్లీలోని తీహార్ జైలులో గ్యాంగ్‌స్టర్ టిల్లు తాజ్‌పురియా హత్యోదంతం కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ కేసులో విచారణ చేపట్టిన ఢిల్లీ హైకోర్టు వేసిన ప్రశ్నలకు జైలు అధికారులు తెల్లమొహం వేశారు. దాడిని అడ్డుకునేందుకు జైలు సిబ్బంది ఎందుకు ప్రయత్నించలేదని, జైలులోకి నాలుగు కత్తులు ఎలా వచ్చాయని ప్రశ్నల వర్షం కురిపించింది. తీహార్ జైలులో మే 2న టిల్లు తాజ్‌పురియాను తోటి ఖైదీలతో కలిసి మరో గ్యాంగ్‌స్టర్ గోగి అనుచరులు దారుణంగా పొడిచి చంపారు. ఈ దాడికి సంబంధించిన దృశ్యాలు సిసిటివి కెమెరాల్లో రికార్డు కాగా..ఆ వీడియోలిపుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. దాడిలో తీవ్రంగా గాయపడిన టిల్లును జైలు సిబ్బంది తీసుకువస్తుండగా..నిందితులు మరోసారి దాడి చేశారు. ఆ సమయంలో సిబ్బంది వారిని అడ్డుకోకపోవడం ఆ వీడియోల్లో కనిపించింది. దాంతో, జైలు సిబ్బందిపై విమర్శలొచ్చాయి. 2021 డిసెంబర్‌లో గ్యాంగ్‌స్టర్ జితేందర్‌మాన్ అలియాస్ గోగిని రోహిణి కోర్టులో హత్యగావించిన ఉదంతం వెనుక టిల్లు హస్తం ఉన్నదన్న ఆరోపణలున్నాయి. దాంతో, గోగి ముఠాకు చెందినవారు ప్రతీకారంతోనే తీహార్ జైలులోని టిల్లును హత్య చేశారని చెబుతున్నారు. ఈ హత్య జరిగిన తీరును ప్రశ్నిస్తూ టిల్లు తండ్రి, సోదరుడు హైకోర్టును ఆశ్రయించారు. ఘటనపై సిబిఐతో దర్యాప్తు చేయించాలని కోరారు. ఈ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిపిన హైకోర్టు..జైలు అధికారులు, సిబ్బంది తీరుపై అసహనం వ్యక్తం చేసింది. 'సిసిటివి దృశ్యాలను మేం పరిశీలించాం. ఆ వీడియో జైలులోనిదే అయితే..దాడిని అడ్డుకునేందుకు పోలీసులు ఎందుకు ప్రయత్నించలేదు..? హత్య జరగకుండా ఎందుకు చర్యలు తీసు కోలేదు..? ఇలాంటి ప్రవర్తన ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాద్ను అని హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. జైలులోకి నాలుగు కత్తులు ఎక్కడి నుంచి వచ్చాయని హైకోర్టు ప్రశ్నించింది. దానిపై అఫిడవిట్ సమర్పించాలని తీహార్ జైలు అధికారులను ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణను మే 25కు వాయిదా వేసింది. ఆరోజున జైలు సూపరింటెండెంట్ కోర్టుకు హాజరు కావాలని స్పష్టం చేసింది. టిల్లు తండ్రి, సోదరునికి భద్రత కల్పించాలని పోలీసులను ఆదేశించింది. టిల్లు హత్య విషయంలో పోలీసులపై తీవ్ర విమర్శలు వచ్చాయి. దాంతో, అధికారులు దిద్దుబాటు చర్యలు చేపట్టారు. హత్య సమయంలో తీహార్ జైలులో విధులు నిర్వహిస్తున్న ఏడుగురు తమిళనాడు స్పెషల్ పోలీస్ సిబ్బందిని సస్పెండ్ చేశారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 1838, మృతులు 11
### దేశంలో మొత్తం బాధితులు 4,49,71,469

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే8:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1838 కేసులు నమోదయ్యాయి. మృతి 11 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,71,469కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,14,599మంది కోలుకోగా 25,178మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,692చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,67,519కి చేరగా, 80,17,354మంది వరకు కోలుకున్నారు. 1,48,537మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,00,641కి చేరింది. అందులో 68,22,429మంది కోలుకున్నారు. 71,872మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,87,263కి చేరింది. అందులో 40,46,242మంది కోలుకున్నారు. 40,351మంది మరణించారు. తమిళనాడులో కరోనాబాధితుల సంఖ్య36,09,841కి చేరింది. అందులో 35,70,547మంది కోలుకున్నారు. 38,074మంది మరణించారు.

# అరబ్‌లీగ్‌లో సిరియా ప్రాతినిధ్యం పునరుద్ధరణ

## వచ్చే సౌదీ సమావేశానికి సిరియా అధ్యక్షుడు అసద్ రాక

**కైరో, మే 8:** అరబ్‌దేశాలకూటమి సిరియాను మళ్లీ అరబ్ కూటమిలోకి చేర్చుకునేందుకు ఆమోదం తెలిపాయి. ఇందుకు సంబంధించి ఈజిప్టురాజధాని కైరోలో జరిగిన కూటమి సమావేశంలో సభ్యదేశాలన్నీ కూడా 12 ఏళ్ల తర్వాత సిరియాను మళ్లీ అరబ్‌లీగ్‌లో చేర్చుకోవాలని నిర్ణయించాయి. 2011లో మొత్తం 22 దేశాల అరబ్‌లీగ్‌నుంచి సిరియాను బహిష్కరించారు. సుదీర్ఘకాలం పాటుజరిగిన పౌరయుద్ధం కారణంగా ఆదేశం ఇపుడు సమస్యల వలయంలో చిక్కుకుని సంక్షోభంలో అంతమొందుతోందనిలీగ్ భావించింది. ఇపుడు ఈప్రాంతం సంబంధాలను సాధా రణ స్థాయికి తెస్తోంది. సిరియాను ఏకాకిని చేయాలన్న అరబ్‌దేశాల యోచననుంచి బయటకు వస్తున్నాయి. సిరియాను కూడా తమ కూటమిలోచేర్చుకునేందుకు సంఘీభావం ప్రకటించాయి. సిరియాలో అంతర్యుద్ధం ముగిసి ప్రభుత్వం పునరుద్ధరణకు వస్తున్నందున అరబ్‌లీగ్‌లోచేర్చుకోవడమే మంచిదన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సౌదీ అరేబియాలో జరిగే తదుపరి సదస్సులో ఈజిప్టును కూటమిలోకి చేర్చుకునే అవకాశం ఉంది. అధ్యక్షుడు బషర్ అల్ అసద్ ఈమేరకు ప్రాతినిధ్యం వహించవచ్చని అంచనా. గడచిన దశాబ్దకాలంగానే అధ్యక్షుడిపై యుద్ధనేరాలకు పాల్పడుతున్నట్లు అభియోగాలున్నాయి. స్వదేశ పౌరులపైనే నేరాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలున్నాయి. ఇపుడు సిరియా పునరావాసంకింద పునర్నిర్మాణప్రాజెక్టుల్లో బిలియన్ల డాలర్లను వినియోగించే అవకాశం ఉంది. ఇపుడు సిరియా సమైక్యత, భద్రత, స్థిరత్వం అరబ్ గుర్తింపుకోసం అరబ్ పొరుగుదేశాలన్నింటినీ కూటమిలోకి ఆహ్వానిస్తున్నట్లు సౌదీ విదేశాంగ మంత్రిత్వశాఖ తన అధికారిక ట్విట్టర్‌లో ప్రకటించింది. అరబ్ లీగ్ సెక్రటరీ జనరల్ అహ్మద్ అబౌల్ ఘేత్ మాట్లాడుతూ వచ్చే 19వ తేదీ జరిగే సదస్సులో సిరియా అధ్యక్షుడు అసద్‌ను పాల్గొనేందుకు ఆహ్వాని స్తున్నట్లు తెలిపారు. సిరియాను చేర్చుకున్నంతమాత్రాన ఆదేశం అంతర్గత సంక్షోభం ముగిసిపోలేదని, అయితే మొట్టమొదటిసారి 12 ఏళ్ల తర్వాత సిరియాలో నెలకొన్న అన్ని సమస్యలను చర్చించేందుకు ఈ సభ్యత్వం ఆస్కారం కలిగిస్తోందన్నారు. సిరియాతో ఇతర అరబ్‌దేశాలన్నీ కూడా సాధారణస్థాయి సంబంధాలుకొన సాగిస్తాయని చెప్పారు. గతనెల 14వ తేదీ జెద్దాలోజరిగిన సమావేశంలో గల్ఫ్‌మండలి సభ్యదేశాల ప్రకటనలను పరిశీలించారు. అలాగే ఈనెల 1వ తేదీ సిరియా అంశంపైనే అమ్మన్‌లో జరిగిన సమావేశంలోనూ చర్చలు జరిపారు. ఇందుకు సంబంధించి జోర్డాన్, సౌదీ అరేబియా, ఇరాక్, లెబనాన్, ఈజిప్టు దేశాలతో ఒక మినిస్టీరియల్‌కమిటీని నియమించింది. అమ్మన్ డిక్లరేషన్ అమలుకు ఈ కమిటీ పర్యవేక్షణ చేస్తుంది. 2010లో మాత్రమే సిరియా అధ్యక్షుడు అరబ్‌లీగ్ సదస్సుకు హాజరయ్యారు. 2013లో ప్రతిపక్షనేతలందరూ దోహాలోజరిగిన సదస్సులో పాల్గొన్నారు. అన్ని అండ్డంకులను అధిగమించి ఇపుడు సిరియా గల్ఫ్ లీగ్‌లో చేరేందుకు సన్నద్ధం అవుతోంది.



## పసిబిడ్డను రూ.3లక్షలకు అమ్మిన తల్లి అరెస్ట్

**తిరువనంతపురం, మే 8:** ఓ కన్నతల్లి తన నాలుగు రోజుల పసిబిడ్డను రూ.3 లక్షలకు అమ్మేసిన ఉదంతం కాస్త ఆలస్యంగా వెలుగు చూసింది. తిరువనంతపురంలోని కంజిరామ్‌కులం ప్రాంతానికి చెందిన 36 యేళ్ల మహిళ ఏప్రిల్ మొదటివారంలో ఓ ఆడపిల్లకు జన్మనిచ్చింది. నాలుగురోజుల తర్వాత అదే నగరంలోని పిల్లలులేని దంపతులకు రూ.3 లక్షలకు అమ్మేసింది. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు అందడంతో పసికందును అమ్మిన తల్లిని గుర్తించి అరెస్ట్ చేశారు. పసిబిడ్డను కొనుగోలు చేసిన దంపతుల నుంచి స్వాధీనం చేసుకొని జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అప్పగించారు. ఆర్థిక ఇబ్బందుల వల్లే తాను పసిబ్డిను అమ్ముకున్నానని నిందితురాలు చెబుతోంది. ఈ కేసులో దర్యాప్తు జరుపుతున్న పోలీసులు..అటు కొనుగోలు చేసిన దంపతులను కూడా నిందితులుగా చేర్చి ప్రశ్నిస్తున్నారు.

## మైసూరు దసరా ఉత్సవాల గజరాజు గోపాలస్వామి మృతి
### మరో ఏనుగుతో ఘర్షణపడి చికిత్సపొందుతూ కన్నుమూత



**మైసూరు, మే 8:** మైసూరు దసరా ఉత్సవాల్లో ప్రతి ఏటా పాల్గొనే గజరాజు గోపాలస్వామి మృతిచెందినట్లు కర్ణాటక సిఎం బసవరాజ్ బొమ్మై వెల్లడించారు. బుధవారంమైసూరు సమీపంలోని హన్సూరు అటవీక్షేత్రంలో తోటి ఏనుగుతో జరిగిన కొట్లాటలో గజరాజు గోపాలస్వామి గాయాల పాలయి మృతిచెందినట్లు అధికారులుప్రకటించారు. ప్రపంచ వ్యాప్తంగా విశేష ప్రాచుర్యం కలిగిన దసరా ఉత్సవాల్లో జుంబో సవారి ప్రదర్శనలో ఈ గజరాజు గోపాలస్వామి పాల్గొంటూ వస్తోంది. గోపాలస్వామికి ముందురోజే మరో క్రూర ఏనుగునుంచి తీవ్ర గాయాలు అయినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. ఈ రెండు ఏనుగులను వేరుచేసేందుకు కేర్‌టేకర్లు కృషిచేసినా రెండింటిమధ్య మరింత తీవ్రస్థాయిలో గర్షణ జరిగిందని, తీవ్రగాయాలపాలయిన గోపాలస్వామికి చికిత్స జరిపినా ఫలితం లేకపోయిందని కన్నుమూసిందని అధికా రులు తెలిపారు. అనేక చోట్ల జరిగిన గాయాలకారణంగా రక్తస్రావం ఎక్కువ జరిగింది. 39 ఏళ్ల గజరాజు మైసూరు దసరా ఉత్సవాల్లోనే ఎక్కువ పాల్గొంటున్నది. 2009లో కర్ణాటకలోని హసన్ జిల్లాలో ఉన్న హేతూరు అటవీప్రాంతంనుంచి గజరాజు గోపాలస్వామిని తీసుకువచ్చారు. కొడగుజిల్లాలోని మట్టిగోడు స్థావరంలోనే ఈ గజరాజును ఉంచి సంరక్షిస్తున్నారు. కాగా మైసూరు గజరాజు గోపాలస్వామి కన్నుమూతపై ప్రధాని నరేంద్రమోడీ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. అలాగే కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మైకూడా గజరాజు మృతికి నివాళులర్పించారు.

# ప్రపంచదేశాల్లో 68.78 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 68.71 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మే 8:** ప్రపంచదేశాల్లో కరోనా మళ్లీ పడగవిప్పుతోంది. శీతల దేశాల్లో ఈ వాతావరణం మరింతగా పెరుగుతోంది. ద్వీపకల్పదేశాలు, వ్యాక్సినేషన్ సక్రమంగా కొనసాగని దేశాల్లో అయితే వైరస్ పంజా విసురుతోంది. ప్రపంచదేశాల్లో సోమవారానికి 68.78 కోట్ల మందికి వైరస్‌సోకి వారిలో 68.71 లక్షలమందిచనిపోయారు. మరో 39,115 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.02 కోట్లకుపగైఆ ఉంటే మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.90 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.54 లక్షలమందిచనిపోయారు. మరో 6360 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 24.48 కోట్లకుపైగా ఉంటే మరో 20.99 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.63 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వాటిలో 16.30 లక్షలమరణాలు నమోదయ్యాయి. మరో 6395 మందిరోగులపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 12.21కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.68 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.68 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు. మరో 15,595 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 20.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.46 కోట్లమంది ఇప్పటికీ ఆసుప్రతుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశా లోనే మొత్తం 6.86 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.54 లక్షలమంది చనిపోయారు. మరో 10,128 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,94,982 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,735 మంది చనిపోయారు.

రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,76,893 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.42కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 27,464 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.40 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,37,502 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతూ వైరస్‌తో సతమతం అవుతున్నారు.

## సిద్దిపేట కలెక్టరేట్ ప్రజావాణిలో భూబాధితుడు ఆత్మహత్యాయత్నం

### అడ్డుకున్న పోలీసులు.. తప్పిన ప్రాణాపాయం


ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నిస్తున్న బాధితుని అడ్డుకుంటున్న పోలీసులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఓ భూనిర్వాసితుడు తనకు న్యాయం చేయాలంటూ ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మ హత్యాయత్నానికి ప్రయత్నించాడు. బాధితుడు పిల్లి అశ్వత్థామ అందించిన వివరాల ప్రకారం.. సిద్దిపేట కలెక్టరేట్ నిర్మాణం కోసం దుద్దెడ, రాంపల్లి శివారులోని సర్వేనంబరు 663, 143 రైతుల నుంచి భూమిని ప్రభుత్వం తీసుకుంది. అప్పటి కలెక్టర్ వెంకట్‌రాంరెడ్డి భూమి కోల్పోయిన నిర్వాసితులకు ఉద్యోగం, 200 గజాల ప్లాటు, బోరుబావులకు, పండ్ల తోటలకు సైతం నష్టపరిహారం ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. తమకు న్యాయం చేయాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకున్న నాథుడు లేడన్నారు. తనకు న్యాయం చేయలంటూ ప్రజావాణి కార్యక్రమంలో పెట్రోల్ పోసుకొని అత్మహత్యాయత్నానికి ప్రయత్నించగా అక్కడే ఉన్న పోలీసులు అతడిని అడ్డుకున్నారు. దీంతో ప్రాణాపాయం తప్పింది. తమకు న్యాయం చేసేవరకు ఉరుకునే ప్రసక్తిలేదని బాధితుడు హెచ్చరించారు.

### వనపర్తి జిల్లాలో ఘోరం

## బట్టలు ఉతకడానికి వెళ్లిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు చెరువులో పడి మృతి

**వనపర్తి ప్రతినిధి, మే 8 ప్రభతవార్త :** వనపర్తి జిల్లా శ్రీరంగపురం మండలం తాటిపాముల గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. బట్టలు ఉతకడానికి వెళ్లి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కా చెల్లెలు మృతి చెందిన సంఘటన సోమవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామంలోని వీరసముద్రం చెరువు వద్దకు బట్టలు ఉతికేందుకు ముగ్గురు బాలికలు వెళ్లారు. ఈ సమయంలో చెరువు లోతు ఎక్కువగా ఉండటాన్ని గమనించలేదు. చెరువులో దిగంతో నీటమునిగి చనిపోయారు. మృతులంతా ఒకే కుటుంబానికి చెందినవారు. తాటిపాముల గ్రామానికి చెందిన హరిజన్ గంధం కురుమన్న గంధం భాగ్యమ్మ దంపతులకు నలుగురు కుమార్తెలు ఒక కుమారుడు వీరిలో ముగ్గురు కుమార్తెలు బట్టలు ఉతకడానికి వెళ్లి తిరుపతమ్మ (12), సంధ్య (9), దీపిక (7)లుగా గుర్తించారు. బాలికల మృతితో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామస్తుల గాలింపుతో కొద్ది సేపటికే వారి మృతదేహాలు లభ్యం కావడం జరిగింది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గరు ఆడపిల్లలు చెరువులో పడి మృతి చెందడంపై గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. బంధువులు, గ్రామస్తులు బాలికల మృతిపై కన్నీటి పర్యంతం అవుతున్నారు. మృతి చెందిన చిన్నారులంతా తాటిపాముల గ్రామంలోని ప్రభుత్వ పాఠాలలో చదువుతున్నారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సంఘటన జరిగిన స్థలంలోనే పోస్టుమార్టం నిర్వహించడం జరిగింది. సమ్మర్ హాలిడేస్ నేపథ్యంలో పేరంట్స్ అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. సంఘటన స్థలంలో డీఎస్పీ ఆనంద్‌రెడ్డి, తహసిల్దార్ మురళిగౌడ్, ఎస్సై కెటి మల్లేష్, పోలీస్ సిబ్బంది, గ్రామ సర్పంచ్ సత్యంయాదవ్, ఎంపిటిసి పార్వతమ్మతో పాటు గ్రామ బిఆర్ఎస్ నాయకులు చిన్నారుల కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. గ్రామస్తులు, మండల ప్రజలు తదితరులున్నారు.

## అడ్రస్‌లేని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** పంట చేతికొస్తుండగా, మరోపక్క అకాల వర్షాలు పడతున్నా తెలంగాణలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఇంతవరకూ ప్రారంభించకపోవడం పట్ల రైతాంగం తీవ్రఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేస్తామని ప్రకటించినా అది ఇంకా కార్యరూపం దాల్చలేదు. ఇదే అదనుగా దళారులు రైతులను దోచుకుంటున్నారు. మొక్కజొన్నకు కేంద్రం క్వింటాలుకు రూ. 1.962 చొప్పున మద్దతు ధరను ప్రకటించింది. కానీ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం వల్ల దళారులకు మద్దతు ధరకంటే 300, 400 రూపాయల చొప్పున తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ విధంగా క్వింటాలుకు 1,500 రూపాయల నుండి 1,800 రూపాయల వరకూ దళారులు, వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించే సమ యానికి ప్రైవేటులో తక్కువ ధరలకు అమ్ముకుంటారని, అప్పుడు ఇక వాటివల్ల ప్రయోజనం ఎవరికి ఉంటుందనేది రైతుల వాదన. అయితే ఆలస్యంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తే దానివల్ల వ్యాపారులు, దళారులే బాగుపడతారని అంటున్నారు.

### మోడల్ స్కూళ్ల ఉపాధ్యాయులకు

## బదలీలు, పదోన్నతులు చేపట్టాలి.. షెడ్యూల్ విడుదల చేయాలి

### మంత్రి సబితకు పిఆర్‌టియు టిఎస్ విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఆదర్శ పాఠశాల(మోడల్ స్కూళ్లు)ల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతులు చేపట్టాలని పీఆర్‌టీయూ టీఎస్ విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి విజ్ఞప్తి చేశారు. గత 10 సంవత్సరాలుగా మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతులు లేకపోవడంతో ఉపాధ్యాయులు



ఇబ్బం దులు పడుతున్నారని.. ఈ నేపథ్యంలో వారికి బదలీలు, పదోన్నతులు చేపట్టాలని కోరుతూ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, పీఎంపీఏ రాష్ట్ర అధ్యక్షులు తరాల జగదీష్, నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, ఆనందరావు సోమవారం మంత్రి సబితా ఇంద్రారెడ్డిని బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి వారం రోజుల్లో షెడ్యూల్ విడుదలయ్యే విధంగా మార్గదర్శకాలు రూపొందించాలని పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేనను ఆదేశించారని శ్రీపాల్, కమలాకర్ తెలిపారు. బదలీలు, పదోన్నతులు పూర్తిగా పారదర్శకంగా జరిగేందుకు వీలుగా ఆన్‌లైన్ ద్వారా ఈ ప్రక్రియను నిర్వహించాలని, ఇందుకు సంబంధించిన సాఫ్ట్‌వేర్‌ను రూపొందించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారని పీఆర్‌టీయూ టీఎస్ నాయకులు తెలిపారు.

### మల్లారం పంప్‌హౌస్‌లో సాంకేతిక లోపం

## నీట మునిగిన పంపులు.. సరఫరాకు అంతరాయం

- పునరుద్ధరణకు అధికారుల చర్యలు

**చిన్నకోడూరు, మే 8, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం మల్లారం గ్రామంలోని హైదారాబాద్‌కు మంచి నీటిని సరఫరా చేసే పంప్ హౌస్‌లో విద్యుత్ సరఫరాలో హెచ్చుతగుద్గల కారణంగా నీటి ఒత్తిడి అదుపు చేయకపోవడంతో పెద్దయెత్తున నీరు పంప్ హౌస్‌లోకి చేరడంతో పంపులు నీటి మునిగినట్లు సమాచారం. దీంతో హైదారాబాద్‌కు మంచి నీటిని సరఫరా చేసే పంప్ హౌస్‌లో సాంకేతిక లోపం వలన అదివారం రాత్రి పంపులు నీటి మునగడంతో నీటి సరఫరాకు అంతరాయం కలిగింది. పంప్‌హౌస్‌లో 9 మోటార్లు ఉండగా 6 మోటార్లు నిరంతరం నీటిని సరఫరా చేస్తాయి.

విద్యుత్ సరఫరాలో సాంకేతిక లోపంతో మోటార్లు పంప్ హౌజ్‌లో నీటిమునిగినట్లు తెలిసింది. వెంటనే సంబంధిత అధికారులు నీటిని సరఫరా చేసే పంపు హౌస్‌కుకు చేరుకొని నీటిని తొలిగించారు. నీటిమునిగిన మోటార్లను మరమ్మతు చేయడానికి హైదారాబాద్‌కు తీసుకెళ్లారు. వాటి స్థానంలో కరీంనగర్ జిల్లా బొమ్మకల్ వాటర్ పంప్‌హౌస్ నుంచి మూడు మోటార్లను తీసుకువచ్చి తాత్కాలికంగా అమర్చారు. దీంతో నీటి సరఫరా ఎప్పటిలాగా జరుగుతున్నట్లు తెలిసింది. సాంకేతిక లోపంగా మోటార్లు నీటమునగడంతో పెద్దమొత్తంలో నష్టం జరిగినట్లు సమాచారం.


మల్లారం పంప్‌హౌస్‌లో నీట మునిగిన మోటార్లు

## మళ్లీ పెరుగుతున్న విద్యుత్ డిమాండ్

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** వర్షాలు తగ్గి ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో రాష్ట్రంలో మళ్లీ విద్యుత్ వినియోగం ఎక్కువవుతోంది. పెరిగిన ఉష్ణోగ్రతలతో ప్రజలు ఉక్కబోతకు గుర వుతున్నారు. దీంతో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, గృహాలు, పారిశ్రామికంగాను విద్యు త్‌కు డిమాండ్ పెరుగుతోంది. హైదరాబాద్‌లో అయితే గృహాలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఏసీలు, కూలర్లు, ఫ్యాన్ల వినియోగం భారీగా పెరిగింది. గత నెలలో విద్యుత్ వినియోగం 14,000 మెగావాట్లకు పైబడి నమోదు కాగా, తదుపరి వాతావరణంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో అకాలవర్షాలు, వడగండ్ల వానలు కురియడం ప్రారంభించాయి. దాదాపు 20 రోజులకుపైగా 5వేల మెగావాట్ల వరకూ సగానికి విద్యుత్ వినియోగం తగ్గిపోయింది. గత నాలుగు రోజులవరకూ వర్షాల ప్రభావంతో ఉష్ణోగ్రతలు తగ్గగా, ఇప్పుడు ఎండలు పెరిగి, వేసవి ఉక్కబోత ఎక్కువ కావడంతో అందుకు అనుగుణంగా విద్యుత్ వినియోగం కూడా పెరు గుతోంది. ఈ నెల 1న రాష్ట్రవ్యాప్తంగా 6,566 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉండగా, ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో 2వ తేదీ నుండి విద్యుత్ వాడకం పెరిగింది. దీంతో 2న 7,271 మెగావాట్లు, 3న 7,379 మెగావాట్లు, 4న 77,988 మెగావాట్లు, 5న 8,271 మెగావాట్లు, 6న 8,141 మెగావాట్లు, 7న 7,337 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరిగినట్లు ట్రాన్స్‌కో అధికారవర్గాలు వెల్లడించాయి.

## 12 నుంచి కామన్ పిజి ఎంట్రన్స్ టెస్ట్ దరఖాస్తులు

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 7 సాంప్రదాయక యూనివర్సిటీలతోపాటు జేఎన్‌టీయూలోనూ పీజీ, పీజీ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్-2023కు మే 12 నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్టు సీపీజీఈటీ-2023 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి తెలిపారు. ఉస్మానియా, కాకతీయ, మహాత్మాగాంధీ, శాతవాహన, పాల మూ రు, తెలంగాణ, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం, జేఎన్‌టీయూలోని పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీని నిర్వహిస్తున్నారు. వీటిలో ఎంఏ, ఎంకామ్, ఎంఎస్‌సీ, ఎంసీజీ, ఎంఎల్ఐ బీఎస్సీ, ఎంఈడీ, ఎంపీఈడీ, పీజీ డిప్లమా కోర్సులు, ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీ పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్‌ను ఈసారి కూడా ఉస్మానియా యూనివర్సిటీనే నిర్వహించనుంది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను సోమవారం విడుదల చేశారు. నోటి ఫికేషన్‌లో పూర్తి షెడ్యూ ల్‌లను విడుదల చేశారు. మే 12 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించ నున్నారు. జూన్ 11 వరకు అపరాధ రుసుం లేకుం డా దరఖాస్తులను స్వీకరిస్తారు. అపరాధ రుసుం రూ. 500తో జూన్ 18 వరకు.. రూ. 2000 అపరాధ రుసుంతో జూన్ 20 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. పరీక్షలను జూన్ చివరివారంలో నిర్వహిస్తారని పేర్కొన్నారు.

## ఒఆర్ఆర్ లీజు విధి విధానాలను బయటపెట్టాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** ఔటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్) లీజుకు సంబంధించిన విధి విధానాలను బహిర్గతం చేయాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాదర్‌లోని 158 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డును కేవలం రూ. 7380 కోట్లకు 30 ఏళ్లపాటు లీజుకిచ్చిందని తమ్మినేని గుర్తు చేశారు. ఈ లీజు ఇవ్వడం అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. తక్షణమే ఓఆర్ఆర్ లీజు విధివిధానాలను పారదర్శకంగా ప్రజల ముందుంచాలని తమ్మినేని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌కు మణిహారంగా, ప్రజలకు సౌకర్యంగా, ప్రభుత్వానికి ఆదాయ వనరుగా ఉన్న ఓఆర్ఆర్‌ను రాష్ట్ర ప్రభుత్వం ముంబయికి చెందిన ఐఆర్‌బీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ అనే కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం లీజుకివ్వాలని నిర్ణయించిందన్నారు. 6 నెలల క్రితమే కేబినెట్‌లో లీజు నిర్ణయం జరిగినా గోప్యంగా ఉంచిందని.. ప్రతి యేటా పెరుగుతున్న ఓఆర్ఆర్ ఆదాయం మేరకు లీజు నిర్ణయం జరగలేదని తమ్మినేని ఆందోళన వ్యక్తంచేశారు. లీజు ఇవ్వడానికి నిబంధనలను పా టించ లేదని.. వేల కోట్ల రూపాయల దోపిడీ జరిగిందని.. దీనిపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని ఆర్థిక నిపుణులు, సంస్థలు డిమాండ్ చేస్తున్నాయన్నారు. ప్రభుత్వ సంస్థలను కాపాడు కుంటామని, ప్రైవేటీకరణను తీవ్రంగా వ్యతిరేకి స్తామని చెప్పు కుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఓఆర్ఆర్ తదితరాలను ప్రైవే టు సంస్థలకు కట్టబెట్టకుండా చూడాలని.. లీజుకు సంబంధించిన విమర్శలు వస్తున్నందున ఒప్పంద వివరాలను ప్రజల ముందుంచాలని తమ్మినేని వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులతో చర్చలు జరపాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి. ఆర్.కృష్ణయ్య


పంచాయితీ కార్యదర్శులతో కలిసి మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** గత కొద్ది రోజులుగా సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులను ప్రభుత్వం చర్చలకు పిలిచి వారి డిమాండ్లు పరిష్కరించి సమ్మె విరమింప చేయాలని సిఎం కెసిఆర్‌ను బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్. కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. ఈమేరకు సోమవారం కాచిగూడలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు పంచాయితీ, ఔట్‌సోర్సింగ్ కార్యదర్శులతో కలిసి ఆర్. కృష్ణయ్య మాట్లాడారు. పంచాయితీ కార్యదర్శులను విధుల్లోకి తీసుకున్నప్పుడు మూడు సంవత్సరాల్లో రెగ్యూలరైజ్ చేస్తామని నోటిఫికేషన్‌లో స్పష్టంగా పేర్కొన్నారన్నారు. కానీ జివో 26 ద్వారా మరో ఏడాదికి పొడిగించడం జరిగిం దన్నారు. అయినప్పటికీ జీవో 26 ప్రకారం మరో ఏడాది పనిచేసి నాలుగు సంవత్సరాలు గడిచినా కూడా రెగ్యూలరైజ్ చేయకపోవడంతోనే వారు సమ్మెకు వెళ్లడం జరిగిందన్నారు. ఇప్పటికే వీరి న్యాయమైన డిమాండ్లకు ప్రజాసంఘాలు ,వివిధ రాజకీయ పక్షాలు, అధికార పార్టీ శాసనసభ్యులు సైతం మద్దతు తెలిపారని కానీ ఇంతవరకు ప్రభుత్వం తగురీతిలో స్పందించకపోవడం సమంజసం కాదన్నారు. సిఎం కెసిఆర్ ఉద్యమాల ద్వారానే గొప్ప జాతీయ నాయకుడిగా గుర్తింపు పొందారని వీరిఉద్యమాలను గౌరవించి ప్రతిష్టకు పోకుండా తమ బిడ్డల్లాగా భావించి ఉద్యోగులను రెగ్యూలర్ చేయాలని కృష్ణయ్య కోరారు. ఈసమావేశంలో నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలం వెంకటేష్, రాఘవ జోషి, వేముల రామకృష్ణ, పగిడాల సుధాకర్, హరీష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

### వైద్య, ఆరోగ్య శాఖలో

## 1,442 అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఎంపిక జాబితా విడుదల

### రెండు వారాల్లో నియామక ప్రక్రియ పూర్తి చేయాలి: మంత్రి హరీశ్‌రావు ఆదేశం

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వైద్య, ఆరోగ్య శాఖలో 1442 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ రిక్రూట్‌మెంట్ బోర్డు విడుదల చేసింది. డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(డీఎంఈ) పరిధిలోని 34 స్పెషాలిటీ విభాగాల్లో వీరు ఎంపికయ్యారు. కొత్తగా ప్రారంభమైన మెడికల్ కాలేజీల్లో అభ్యర్థులు కోరుకున్నచోట నియామక ఉత్తర్వులను పొందనున్నారు. భర్తీ ప్రక్రియ కేవలం 5 నెలల రికార్డు సమయంలోనే విజయవంతంగా పూర్తి చేసిన నియామక బోర్డును వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అభినందించారు. పూర్తి పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించి, ఎప్పటికప్పుడు అభ్యర్థుల నుంచి అభ్యంతరాలను స్వీకరిస్తూ, ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకుంటూ అర్హులు ఉద్యోగ అవకాశాలు పొందేలా చేయడం గొప్ప విషయమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా ఎంపికైన వైద్యులకు మంత్రి హరీష్ రావు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాపు చేయాలన్న సీఎం కేసీఆర్ నిర్ణయంతో రాష్ట్రంలో వైద్య విద్య అవకాశాలు పెరిగి, సూపర్ స్పెషాలిటీ సేవలు మారుమూల ప్రాంతానికి సైతం చేరువ అయ్యాయని మంత్రి పేర్కొన్నారు. ఈ క్రమంలో అవసరమైన వైద్య సిబ్బంది భర్తీని ప్రభుత్వం ప్రారంభించి, విజయవంతంగా పూర్తి చేసుకన్నట్టు తెలిపారు. ఒకవైపు వైద్యుల భర్తీతోపాటు మరోవైపు 5204 స్టాఫ్ నర్సుల పోస్టుల భర్తీని మొదలు పెట్టినట్టు చెప్పారు. అత్యంత పారదర్శకంగా పకడ్బందీగా స్టాఫ్‌నర్స్ నియామక ప్రక్రియ పూర్తి చేసేందుకు ఆన్‌లైన్(కంప్యూటర్‌బేస్డ్ టెస్ట్) ద్వారా పరీక్ష నిర్వహిస్తున్నట్టు చెప్పారు. తాజాగా ఎంపికైన అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకంతో కొత్తగా ఏర్పడిన మెడికల్ కాలేజీల్లోని ఆయా విభాగాల్లో అందించే వైద్య సేవలు మరింత మెరుగు కానున్నాయని మంత్రి తెలిపారు. రెండు వారాల్లోగా కౌన్సిలింగ్ ప్రక్రియను పూర్తిచేసి నియామక ఉత్తర్వులు అందించి, విధుల్లో చేరేవిధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి డిఎంఇను ఆదేశించారు.


దేవరకద్ర రైల్వే ఆర్ఓబిని ప్రారంభిస్తున్న మంత్రులు ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్

## 70 యేళ్లలో కరవు తప్ప ఏంచూడలేదు

### ఇప్పడు పచ్చని పంటలతో కళకళలాడుతున్నది

### మహబూబ్‌నగర్, దేవరకద్రలో మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ పర్యటన

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 8 ప్రభతవార్త :** 70 ఏళ్ల గత పాలనలో పాలమూరు కరువును తప్ప ఏం చూడలేదని రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం సమీపంలోని అప్పనపల్లి వద్ద రెండవ ఆర్ఓబి పనులు, మహబూబ్‌నగర్‌లో పలు అభివృద్ధి పనులను మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో కలసి పరిశీలించారు. అనంతరం దేవరకద్ర మండల కేంద్రంలోని 24.50 కోట్లతో నిర్మించిన ఆర్ఓబిని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడారు. గతంలో పాలమూరు ప్రజలు వలసలు తప్ప మరేమి చూడలేదన్నారు. తెలంగాణ వచ్చాక సీఎం కెసిఆర్ హయాంలో ఎంత అభివృద్ధి జరిగిందో, ఎలా మార్పు వచ్చిందో ప్రజలు గమనించాలన్నారు. భీమా, మహాత్మాగాంధి కల్వకుర్తి ఎత్తిపోతల, నెట్టెంపాడు ప్రాజెక్టులు పూర్తిచేసి ఉమ్మడి పాలమూరు జిల్లాలో నీళ్లు పారించి సస్యశ్యామలం చేశారన్నారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, సీఎం కెసిఆర్ వద్ద ఏ ఫైల్ పెట్టినా ఏ పనుల కోసం అడిగిన వెంటనే మంజూరు చేస్తామన్నారు. బిఆర్ఎస్ ఇప్పుడు దేవరకద్రకు కంచుకోటలా మారిందన్నారు. ఇప్పటికే నిర్వహించిన రెండు మూడు సీక్రెట్ సర్వేలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి 60 శాతంపైగా మార్కులు వచ్చాయని, కడుపులో పెట్టుకుని చూసుకుంటారని మంచి పేరుందన్నారు. ఇప్పుడు ఎన్నికలు జరిగిన గెలిచే సీట్లలో దేవరకద్ర ఒకటి అన్నారు. అనంతరం మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ పక్కన ఉన్న కర్ణాటక,మహారాష్ట్రలో తెలంగాణ లాంటి పథకాలు ఎందుకు అమలు కావడం లేదో ప్రజలు గమనించాలన్నారు. 70 ఏళ్లు పాలించి ఏం చేయనోళ్లు ఇప్పుడు ఒకసారి అవకాశం ఇవ్వమంటూ మళ్లీ వస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఒక్క చెక్‌డ్యాం కట్టినా ఈ ప్రాంతంకి నీళ్లు అందేవని ఎందుకు కట్టలేదు చెప్పాలన్నారు. కర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, కలెక్టర్ జి. రవినాయక్, ఎంపిపిలు, జడ్పీటిసిలు, ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## టమోటా ధరలు పతనం


### 25 కిలోల బాక్స్ రూ.100లోపే

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టమోటా ధరలు ఒక్కసారిగా పడిపోయాయి. ఆరుగాలం కష్టించి పండించిన టమోటను మార్కెట్లకు తీసుకువచ్చిన రైతులకు పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. కొన్ని రోజులుగా రాష్ట్రంలో టమోటాల ధరలు తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తోంది. టమోట ధరలు లేకపోవడంతో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. మార్కెట్లలో 25 కిలోల టమోటా బాక్స్ ధర రూ. 50 నుండి 100 రూపాయల లోపు ధర పలుకుతోంది. చేవెళ్లలో ఒక రైతు 30 టమోటా బాక్సులు మార్కెట్‌కు తీసువస్తే ఒక్కో బాక్స్‌ను రూ. 70 లకు వ్యాపారులు కొనుగోలు చేశారు. అంతకన్నా ఎక్కువ ధరకు కొనుగోలు చేయలేమని వ్యాపారులు స్పష్టం చేస్తుండటంతో కనీసం రవాణా చార్జీలు కూడా రావడం లేదని వాపోతున్నారు.కొం దరు రైతులు అయితే కూలీ ఖర్చులు కూడా రాకపోవడంతో టమోటాలను కోయకుండా తోటల్లోనే వదిలివేస్తున్నారు.

## ములుగులో నేడు తెలుగుదేశంపార్టీ మినీమహానాడు

- రెండు వేల మందితో సమావేశం
- కార్యకర్తల తరలింపునకు ఇన్‌చార్జిల కృషి
- సమావేశానికి హాజరుకానున్న కాసాని జ్ఞానేశ్వర్

**ములుగు, మే 8, ప్రభాతవార్త :** తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వ ర్యంలో టిడిపి వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు శత జయంతి సందర్భంగా మంగళవారం జరిగే మినీ మహానాడు కార్యక్రమం ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్ ఫంక్షన్ హాలులో ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు పార్టీ నేతలు గత వారం రోజుల నుండి ములుగు లో తిష్టవేసి సన్నాహక సమావేశాలు నిర్వహిస్తూ మినీ మహానాడును విజయవంతం చేసేందుకు పాటుపడుతున్నారు. నేడు జరిగే ఈ సమావేశానికి సుమారు రెండు వేల మంది కార్యకర్తలను తరలించేందుకు మినీ మహానాడు ములుగు కో ఆర్డినేటర్ మందూరి సాంబశివ రావు, పార్లమెంట్ కో ఆర్డినేటర్ కొండపల్లి రాంచందర్ రావు పర్యవేక్షణలో ములుగు జిల్లా ఇంచార్జ్ ఏర్ల వెంకన్న, నియోజకవర్గాల ఇంచార్జీలు భూక్య సునీత (మహబూబా బాద్), అడప నర్సింగా రావు (నర సంపేట), దారావత్ వెంకటేష్ (డోర్నకల్), ముద్రగడ వంశీ (ఇల్లందు), మాధవీ లత (పినపాక), ఈసం శశిధర్ (భద్రాచలం) వారి పరిధిలోని నియోజక వర్గాల నుండి కార్యకర్తలు తరలించేందుకు కృషిచేశారు.



గత వారం రోజులుగా ఆయా నియోజకవర్గాల ఇంచార్జీలు వారి పరిధిలోని గ్రామాలలో తిరుగుతూ ప్రజలను, టిడిపి అభిమానులను సమీకరించారు. ములుగు జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారి, పట్టణ కేంద్రంలో తెలుగుదేశంపార్టీ జెండాలు, బ్యానర్లు కట్టడంతో ములుగు ప్రాంతమంతా పసుపుమయం అయింది. మినీ మహానాడు కార్యక్రమం సందర్భంగా మంగళవారం రోజున ఉదయం ప్రేమ్‌నగర్ గట్టమ్మ వద్ద నుండి ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్ వరకు బైక్ ర్యాలీ చేపట్టడం, జెండావిష్కరణ కార్యక్రమం చేయడం, స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమావేసి నివాళులర్పించడం, అనంతరం పార్లమెంట్ ఇంచార్జ్ కొండపల్లి రాంచందర్ రావు అధ్యక్షతన సమావేశం కొనసాగుతుంది, సమావేశంలో ఏడాది కాలంలో చనిపోయిన టిడిపి కార్యకర్తలకు నివాళులర్పించడం జరుగుతుందని నిర్వహకులు తెలిపారు.

# సంక్షేమంతో పాటు అన్ని రంగాలలో వేగవంతమైన అభివృద్ధి

## మంత్రి కల్వకుంట్ల తారక రామారావు

### రూ114 కోట్ల 89 లక్షలతో చేపట్టనున్న పనులకు భూమి పూజ



సోమవారం బెల్లంపల్లి నియోజకవర్గంలో వివిధ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి కెటిఆర్. చిత్రంలో మంత్రులు అలీ, ఇంద్రకరణ్ రెడ్డి, అధికారులు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం వందల సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా ప్రజా సంక్షేమంతో పాటు అన్ని రంగాలలో వేగవంతమైన అభివృద్ధి సాధిస్తూ దేశంలోని ఇతర రాష్ట్రాలు అనుసరించే స్థాయికి రాష్ట్రం నిలిచిందని రాష్ట్ర ఐటి పురపాలక, పట్టణభివృద్ధి, పరిశ్రమల, వాణిజ్య శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. సోమవారం జిల్లాలోని బెల్లంపల్లి నియోజకవర్గంలో చేపట్టిన వివధ అభివృద్ధి పనులకు రాష్ట్ర రక్షణ, జైళ్ళు, అగ్నిమాపక శాఖ మంత్రి ఎండి మహమూద్ అలీ, రాష్ట్ర అటవీ, పర్యావరణ, శాస్త్రసాంకేతిక, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లో ఇంద్రకరణ్ రెడ్డి, ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసనసభ్యులు బాల్క సుమన్, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరాడు. అదేవిధంగా బెల్లంపల్లి నియోజక వర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంతో పాటు ఐటి రంగాలలో విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని, యువత అవకాశాలను అందిపుచ్చుకొని అభివృద్ధి చెందాలని తెలిపారు.

**అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు:** బెల్లంపల్లి నియోజక వర్గంలో పర్యటించిన మంత్రి కేటీఆర్ ముందుగా కాసిపేట మండలం దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ ఫ్యాక్టరీలో 2వేల కోట్ల రూపాలయల వ్యయంతో 4వ ప్లాంట్ నిర్మాణానికి మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా యువత కొరకు బెల్లంపల్లి పట్టణంలోని నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలో 350 ఎకరాలలో 20 కోట్ల రూపాయలతో 27 కంపెనీలతో ఆహార శుద్ధి కేంద్రం ఏర్పాటు కొరకు భూమి పూజ చేశారు. అదేవిధంగా పోలంలప్లి నుండి శికనం వరకు 2 కోట్ల 40 లక్షలతో యేసాయిపల్లి నుండి లింగాల వరకు 2కోట్ల 54 లక్షలతో రోడ్ల నిర్మాణాలు, లక్ష్మీపూర్ నుండి బద్దంపల్లి మీదుగా వేమనపల్లి వరకు 16 కోట్ల 57 లక్షల వ్యయంతో నిర్మించనున్న 2 వంతెనల నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. పెద్దదుబ్బ నుండి చేతలాపూర్ వరకు 2కోట్ల 88 లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణానికి, 3కోట్ల 30 లక్షల రూపాయలతో దమ్మిరెడ్డిపేట నుండి నెన్నెల వరకు రోడ్డు నిర్మాణానికి, చాకెపల్లి నుండి కాసిపేట గ్రామం వరకు 3కోట్ల 29 లక్షలతో రోడ్డు నిర్మాణానికి, పాలిటెక్నిక్ కళాశాలలో ఎస్.సి., ఎస్.టి భవననం 2 కోట్లతో, మహిళల కోసం 5కోట్ల 50 లక్షలతో మండల, గ్రామ సమాఖ్య భవనాలు, బెల్లంపల్లి నుండి వెంకటాపూర్ వెళ్ళే రోడ్డు పున:రుద్దరణ కొరకు 5 కోట్ల 65 లక్షలతో పనులను శంఖుస్థాపన చేశారు.

**44 కోట్లతో ప్రతి ఇంటికి తాగునీరు**

బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఇంటికి తాగునీరు అందించేందుకు 44 కోట్ల రూపాయల వ్యయంతో ఏఆర్పటు చేసిన మిషన్ భగీరథ పంప్ హూస్‌ను ప్రారంభించారు. రైతు బజారు, మార్కెట్ రోడ్డు, శిశు మందిర్ రోడ్డు విస్తరణ, పాలిటెక్నిక్ కళాశాల నుండి రవీంద్రనగర్ వెళ్ళే సిసి రోడ్డు పనుల కొరకు 6 కోట్ల 72 లక్షల వ్యయంతో చేపట్టనున్న పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. నియోజకవర్గంలో మొత్తంగా 114 కోట్ల 89 లక్షలతో చేపట్టనున్న పనులకు భూమి పూజలు చేశారు. అదేవిధంగా 7వేల ఇండ్ల పట్టాలలో భాగంగా 3వేల ఎస్ఆర్‌టి క్వాటర్లు, 4వేల పట్టాలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని 30 పట్టాల పంపీణీని లాంఛానంగా ప్రారంభించారు. ఈకార్యక్రమం లో పెద్దపల్లి పార్లమ్ఎంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్లు నల్లాల భాగ్యలక్ష్మీ, కోవలక్ష్మీ, రాథోడ్ జనార్ధన్, బెల్లంపల్లి, మంచిర్యాల ఆసిఫాబాద్, సిర్పూర్, ఖానాపూర్, బోథ్ నియోజకవర్గాల శాసన సభ్యులు దుర్గం చిన్నయ్య, నడిపెల్లి దివాకర్ రావు,ఆత్రం సక్కు, కోనేరు కోనప్ప, రేఖానాయక్, రాథోడ్ బాపురావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంసెట్‌కు బయోమెట్రిక్ హాజరు

### రేపటి నుంచి ఎంసెట్-2023

### 14 వరకు కొనసాగనున్న పరీక్షలు

### 3.20 లక్షలకుపైగా దరఖాస్తులు

### నిమిషం ఆలస్యం అయినా.. అనుమతి లేదు

### ఎంసెట్-2023 కన్వీనర్ డీన్ కుమార్

**హైదరాబాద్, మే8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం నిర్వహిస్తున్న ఎంసెట్-2023కి హాజరయ్యే విద్యార్థులకు బయోమెట్రిక్ హాజరును అమలు చేయనున్నారు. అభ్యర్థికి సంబంధించిన కచ్చితమైన బొటనవేలుతో హాజరు తీసుకోనున్న అధికారులు. పరీక్ష కేంద్రంలోనికి గంటన్నర ముందు నుంచే అనుమతి ఇవ్వనున్నారు. కంప్యూటర్ బేస్డ్ విధానంలో పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఒకరికి బదులు.. ఇతరులు పరీక్షకు హాజరు కాకుండా చూడటం కోసం బయోమెట్రిక్ హాజరును అమలు చేస్తున్నట్లు ఎంసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్ సోమవారం జారీ చేసిన మార్గదర్శకాల్లో స్పష్టం చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ టీఎస్ ఎంసెట్-2023 పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఎంసెట్-2023 పరీక్షలను రేపటి(మే 10) నుంచి 14 వరకు రెండు సెషన్లలో నిర్వహిస్తున్నారు. ఉదయం సెషన్‌ను 9 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం సెషన్ సాయంత్రం 3 గంటల నుంచి 6 గంటల వరకు నిర్వహించనున్నారు. 9 గంటల తరువాత నిమిషం ఆలస్యం అయినా పరీక్షా కేంద్రంలోనికి అనుమతించరు. 12 గంటలకు ముగిసే వరకు ఎవరిని బయటికి పంపించరు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 3.21లక్షలకుపైగా దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. గత ఏడాది అపరాధ రుసుంతో కలిపి దరఖాస్తు గడువు ముగిసే నాటికి 2,66,714 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఏడాది 3.21 లక్షల మంది పైగా దరఖాస్తు చేసుకున్నారు. గత ఏడాది కంటే అదనంగా 53 వేలకుపైగా విద్యార్థులు అదనంగా దరఖాస్తు చేసుకున్నారు. గత ఏడాది ఇంజనీరింగ్‌కు 108 కేంద్రాలను, అగ్రికల్చర్‌కు 86 కేంద్రాలను ఏర్పాటు చేయగా ఈ ఏడాది ఇంజనీరింగ్‌కు 137 పరీక్షా కేంద్రాలను.. అగ్రికల్చర్‌కు 113 కేంద్రాలను ఏర్పాటు చేశారు. వాటిలో తెలంగాణలో 104కేంద్రాలనుఏపీలో 33 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎంసెట్-2023 అగ్రి కల్చర్, ఫార్మసీ పరీక్షలను మే 10, 11 తేదీల్లో నిర్వహించనుండగా.. ఇంజ నీరింగ్ పరీక్షలను మే 12 నుంచి 14 వరకు నిర్వహించనున్నారు.

## టెక్సాస్ కాల్పుల్లో రంగారెడ్డి జడ్జి కుమార్తె మృతి

రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాదిగా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. న్యాయమూర్తి నర్సిరెడ్డికి ఒక కుమారుడు, ఒక కూతురు ఉంది. ఐశ్వర్యరెడ్డి 2018లో పైచదువుల కోసం వెళ్ళి అక్కడే పర్ఫెక్ట్ జనరల్ కాంట్రాక్టర్స్ కంపెనీలో ప్రాజెక్ట్ మేనేజర్‌గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. టెక్సాస్‌లోని డల్లాస్‌కు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న అలెన్ ప్రీమియం అవుట్‌లెట్స్ అనే పెద్ద మాల్‌లో స్థానిక కాలమానం ప్రకారం శనివారం మధ్యాహ్నం 3.30 గంటలకు ఈ ఘటన జరిగింది. కాగా సరూర్‌నగర్‌లోని న్యాయమూర్తి నివాసం వద్ద లోపలికి రావడానికి ఎవరిని అనుమతించడం లేదు, ఎటువంటి వివరాలు కూడా వెల్లడించడం లేదు.

**అమెరికా గన్‌కల్చర్‌ను శాశ్వతంగా నిర్మూలించాలి: న్యాయవాదులు:** అమెరికాలో గన్‌కల్చర్‌ను శాశ్వతంగా నిర్మూలించాలని పలువురు న్యాయవాదులు డిమాండ్ చేస్తున్నారు. అమెరికాలో న్యాయమూర్తి నర్సిరెడ్డి కూతురు ఐశ్వర్యారెడ్డి మృతిచెందిన సమాచారంతో పలువురు సహచర న్యాయమూర్తులు, న్యాయవాదులు, మిత్రులు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున వారి నివాసం వద్దకు వచ్చారు. అమెరికాలో గన్‌కల్చర్‌ను నిర్మించేందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.

**ఎంపి ఉత్తమ్ సంతాపం:** అమెరికా టెక్సాస్‌లో షాపింగ్‌మాల్‌లో జరిగిన కాల్పుల్లో నేరేడుచర్లకు చెందిన తాటికొండ ఐశ్వర్య మృతి చెందటం విచారకరమని నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఐశ్వర్య కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తు ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా అక్కడి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఐశ్వర్య మృతదేహాన్ని త్వరితగతిన స్వస్థలానికి తీసుకురావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని కోరారు.

## ఘనంగా రామగుండం కమిషనరేట్ ప్రారంభం



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ ఆచరించిన కార్యక్రమాలను దేశం అనుసరిస్తుందని రాష్ట్ర ఐటి, పురపాలక శాఖల మంత్రి కెటిఆర్ అన్నారు. గోదావరిఖనిలో రూ.38.5కోట్ల రూపాయలతో జి ప్లస్ 2 పద్ధతిలో చేపట్టిన రామగుండం కమిషనరేట్ నూతన భవనాన్ని రాష్ట్ర మంత్రి కెటిఆర్, హోం మంత్రి మహమూద్ అలీతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రామగుండం సిపి రెమా రాజేశ్వరీని సిపి ఛాంబర్‌లో కుర్చీలో కూర్చొపెట్టి సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కమీషనరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కెటిఆర్, రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ, రాష్ట్ర అటవీ, దేవాదాయ, న్యాయ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌లతో కలిసి పాల్గొన్నారు. అనంతరం డిజిపి అంజనీ కుమార్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్, రామగుండం సిపి రెమారాజేశ్వరీ తమ సందేహాలు ఇచ్చారు. అనంతరం పోలీసు ప్రతినిధులు మంత్రుల బృందానికి జ్ఞాపికలు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## కర్ణాటక 'సార్వభౌమత్వం'పై ఇసికి బిజెపి ఫిర్యాదు

### కాంగ్రెస్‌పార్టీ రద్దు, సోనియాపై కేసు నమోదుకు విజ్ఞప్తి



**బెంగళూర్, మే 8:** కర్ణాటక ఎన్నికల ప్రచారం చివరి రోజున అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. కర్నాటక ప్రతిష్ఠకూ, సార్వభౌమత్వానికీ, సమగ్రతకూ ముప్పు వాటిల్లేలా తమ పార్టీ ఎవరినీ అనుమతించదంటూ సోనియా గాంధీ తన ప్రసంగంలో పేర్కొన్నట్లుగా కాంగ్రెస్ ఇటీవల ఓ ట్వీట్ చేసింది. దీనిపై బిజెపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ట్వీట్‌లోని సార్వభౌమత్వం అనే పదాన్ని ఓ రాష్ట్రానికి ఉపయోగించడంపై బిజెపి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఈ అంశంలో కాంగ్రెస్‌తోపాటు సోనియాగాంధీపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భారత ఎన్నికల కమిషన్(ఇసిఐ)కు బిజెపి లేఖ రాసింది. కాంగ్రెస్ పార్టీ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని, సోనియాపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి కఠిన చర్యలు చేపట్టాలని బిజెపి కోరింది. ఇదే అంశంపై బిజెపి ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీ కన్వీనర్, ఎంపి శోభాకర్నాడ్‌లజె కూడా ఇసికి మరో లేఖ పంపారు. సోనియాగాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆమె ఆ లేఖలో కోరారు.

కేంద్రమంత్రి భూపేందర్‌యాదవ్ నేతృత్వంలోని బిజెపి ప్రతినిధుల బృందం సోమవారం ఇసిని కలిసింది. భారత దేశ ఐక్యత, సమగ్రతకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ఉపయోగించిన పదాలున్నాయని యాదవ్ అన్నారు. ఎన్నికల కమిషన్ సభ్యులు తాము చెప్పిన విషయాల్ని సావధానంగా విన్నారని ఆయన తెలిపారు. ఇసికి ఇచ్చిన లేఖపై సంతకాలు చేసినవారిలో యాదవ్‌తోపాటు కేంద్ర మంత్రిజితేందర్‌సింగ్, బిజెపి నేతలు తరుణ్‌చుగ్, అనిల్ బలూమీ, ఓంపాథక్ ఉన్నారు. భారత్‌లో కర్నాటక ఒక ముఖ్య మైన రాష్ట్రం. అయితే, ఒక రాష్ట్ర సార్వభౌమాధికార పరిరక్షణకు పిలుపునివ్వడం వేర్పాటువాద పిలుపుతో సమానం. అది విపరీత పరిణామాలకు దారితీస్తుందని బిజెపి పేర్కొంది. సార్వభౌమత్వం అనేది దేశానికి మాత్రమే వర్తిస్తుందని, ఏదో ఒక రాష్ట్రానికి ఆ పదాన్ని వినియోగించడం వేర్పాటువాదాన్ని ప్రోత్సహి స్తుందని బిజెపి అంటోంది.

**సోనియా ఆ మాట అనలేదు ఆత్మగౌరవం అని అన్నారు : కాంగ్రెస్:** ఇసికి బిజెపి ఇచ్చిన ఫిర్యాదులేఖ కాంగ్రెస్ పార్టీ ట్వీట్‌పై ఆధారపడి ఉన్నట్లుగా చెబుతున్నారు. మే 6న హుబ్బలిలో జరిగిన సభలో ప్రసంగిస్తూ సోనియా ఈ వ్యాఖ్యలు చేసినట్లు భావిస్తున్నారు. కానీ, ఆమె ఆ విధంగా వ్యాఖ్యానించలేదని కాంగ్రెస్ నేతలు వివరణ ఇచ్చారు. తప్పుడు సమాచారంపై ఆధారపడి బిజెపి.. ఇసికి ఫిర్యాదు చేసిందని కాంగ్రెస్ విమర్శిస్తోంది. సోనియా తన ప్రసంగంలో "స్వాభిమాన్(ఆత్మ గౌరవం) అనే పదాన్ని మాత్రమే ఉపయోగించారని కాంగ్రెస్ వివరించింది. ఆమె మాటల్ని వక్రీకరించి ఇసికి బిజెపి ఫిర్యాదు చేసిందని కాంగ్రెస్ విమర్శిస్తోంది.

## మతమౌఢ్యం రగిల్చే వారితోనే ముప్పు

### హరేకృష్ణ హెరిటేజ్ టవర్ భూమిపూజలో సిఎం కెసిఆర్ రూ.25 కోట్లు ప్రకటించిన సిఎం

**హైదరాబాద్ (నార్సింగి), మే 8 ప్రభాతవార్త :** హైదరాబాద్ శివారుల్లోని నార్సింగిలో మరో ఆధ్యాత్మిక క్షేత్రమైన హరేకృష్ణ హెరిటేజ్ టవర్ నిర్మాణానికి సోమవారం భూమిపూజ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరంకేసీఆర్ మాట్లాడుతూ హరేకృష్ణ మూవ్‌మెంట్ ప్రతినిధులు హైదరాబాద్‌లో మరో అద్భుతమైన ఆధ్యాత్మిక దేవాలయాన్ని నిర్మిస్తుండడం సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. పాఠశాలలు, ఆసుపత్రులు, మార్కెట్ యార్డులలో అన్నపూర్ణ పేరుతో పెడుతున్న భోజనంను అక్షయపాత్ర పేరుతో వండి, పంపిణీ చేస్తున్నది హరేకృష్ణ మూవ్‌మెంట్ ప్రతినిధులే కావడం గర్వంగా ఉందన్నారు. ఈ అన్నపూర్ణ కేంద్రాలలో పేదలతో పాటు, ధనికులు, ఐటీ ఉద్యోగులు కూడా తింటున్నారని, ఇప్పటి వరకు ఒక్క ఫిర్యాదు కూడా రాకుండా చాలా పుష్టికరమైన భోజనంను అందిస్తున్నారని, ఇందుకు వారిని అభినందిస్తున్నానని తెలిపారు. ఇప్పుడు రూ.200కోట్ల వ్యయంతో 6.ఎకరాలలో ఏకంగా 400.ఫీట్ల ఎత్తైన భారీ శ్రీకృష్ణ దేవాలయంను నిర్మిస్తుండడం శుభ పరిణామమన్నారు. ఇందుకు మా ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని, ఈ ఆలయ నిర్మాణంకు రూ.25.కోట్లు ఇస్తున్నామని సీఎం ప్రకటించారు. ఆలయాలు శక్తి కేంద్రాలని, ఇక్కడి నుంచి సమాజాన్ని ఉద్ధరించే కార్యక్రమాలు జరుగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలోని ఏ మతంలో కూడా హింసకు తావులేదని, ఎవరికి ఇష్టమైన మతాన్ని వారు ఆరాధించడంలో ఎలాంటి తప్పు లేదన్నారు. కానీ మతమౌఢ్యం పేరుతో సమాజంలో అశాంతిని రగిల్చే వారితోనే ముప్పు ఉంటుందన్నారు. మన వేదాలు, ఉపనిషత్తులలో, యజ్ఞం, యాగాలన్నింటిని "విశ్వకళ్యాణం" కోసమే చేయాలని చెప్పబడిందన్నారు. హరేకృష్ణ మూవ్‌మెంట్ ప్రతినిధులు సమాజంలోని మతమౌఢ్యులను మార్చేలా కృషి చేయాలని కేసీఆర్ సూచించారు. ఆలయాలు ఆధ్యాత్మికతతో పాటు ప్రజల మేధస్సును కూడా పెంచే కేంద్రాలుగా మారాల్సిన అవసరం ఉందన్నారు. నేటి ఆధునిక యుగంలో అనేక సమస్యలకు దేవాలయాలు, భజనలు, కీర్తనలు చక్కని మందులా పని చేస్తాయన్నారు. గోష్పాద క్షేత్ర భూమిని దానం చేసిన శ్రీకృష్ణ గోశాల ప్రతినిధులను ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హరేకృష్ణ మూవ్‌మెంట్ చైర్మన్ మధు పండిత దాస, హైదరాబాద్ అధ్యక్షులు సత్య గౌర చంద్ర దాస, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితారెడ్డి, ఎంపిలు రంజిత్‌రెడ్డి, దామోదర్‌రావ్, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, ఎమ్మెల్సీలు మహేందర్‌రెడ్డి, వాణీదేవి, రాజు, రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ అనితారెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి సోమేష్ కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, అరవింద్ కుమార్, జిల్లా కలెక్టర్ హరీష్, సైరబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మృతుల సంఖ్య 60కి చేరిందన్న మణిపూర్ సిఎం బీరెన్‌సింగ్

### బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామని వెల్లడి

**ఇంఫాల్, మే 8:** మణిపూర్‌లో ఇటీవల జరిగిన హింసాకాండలో 60మంది అమాయకులు చనిపోయారని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.బీరెన్‌సింగ్ సోమవారం వెల్లడించారు. మే 3న జరిగిన ఘర్షణల్లో 60మంది చనిపోగా, 231మంది గాయపడ్డారని, 1700 ఇళ్లు కాలిపోయాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో శాంతిని నెలకొలిపేందుకు కలిసి రావాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వివిధ ప్రాంతాల్లో చిక్కుకుపోయినవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రక్రియ మొదలైందన్నారు. హింస జరిగిన రోజు నుంచి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఎప్పటికపుడు రాష్ట్రంలోని పరిస్థితిని సమీక్షిస్తున్నారని, పలు కంపెనీల కేంద్ర బలగాలను రాష్ట్రానికి పంపించారని బీరెన్ సింగ్ పేర్కొన్నారు. 23,000మందిని సహాయ శిబిరాలకు తరలించామని, ఇంకా దాదాపు 10,000 మంది వివిధ ప్రాంతాల్లో చిక్కుకున్నారని ఆయన తెలిపారు. పరిస్థితిని గమనించడం కోసం హెలికాప్టర్లను, డ్రోన్లను ఉపయోగిస్తున్నామని తెలిపారు. సోమవారం కూడా మణిపూర్ రాజధాని ఇంఫాల్ సహా హింస జరిగిన ప్రాంతాల్లో కర్ఫ్యూను కొన్ని గంటలపాటు సడలించారు. దాంతో, ప్రజలు ఇళ్లలోంచి బయటకు వచ్చి నిత్యావసరాలను కొనుగోలు చేశారు.

## టిఎస్‌పిఎస్సీలో మరో పేపర్ లీక్, ముగ్గురు అరెస్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే8:** టిఎస్పీఎస్సీలో పేపర్ లీకేజీలు తవ్వే కొద్దీ బయటపడుతున్నాయి. తాజాగా అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ పరీక్ష పేపర్ కూడా లీకైంది. ఈ కేసులో ముగ్గురిని అరెస్ట్ చేశారు.ఏఈఈ ఎగ్జామ్ పేపర్‌ను ప్రవీణ్ అనే వ్యక్తి లీక్ చేసిఒక్కో పేపర్‌ను 10లక్షలకు అమ్ముకున్నట్లు తెలుస్తోంది. మొత్తం 10 మందికి ఈ ఏఈఈ పేపర్‌ను ప్రవీణ్ అమ్మాడని సిట్ అధికారులు చెబుతున్నారు. ఈ కేసులో మురళీధర్‌రెడ్డి,మనోజ్‌తో పాటు మరో వ్యక్తిని సిట్ అధికారులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

## మహిళలకు రూ.80కే టి-24 టికెట్: ఆర్టీసి బంపర్ ఆఫర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే8:** మహిళలకు టిఎస్ ఆర్టీసి గుడ్ న్యూస్ తెలిపింది. హైదరాబాద్ పరిధిలో ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించే మహిళలకు టి-24 టికెట్ రేట్లలో డిస్కౌంట్ అందించాలని నిర్ణయించింది.టి-24 టికెట్‌ను కేవలం రూ.80కే అందించాలని ఆర్టీసి నిర్ణయించింది.సిటీ ఆర్డినరీ,మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో 24 గంటల పాటు ప్రయాణించే ఆ టికెట్ ధరను సాధారణ ప్రయాణికులకు రూ.90,సీనియర్ సిటిజన్లకు రూ.80లకు విక్రయిస్తోంది. అయితే ఇందులో మహిళకు కూడా రూ.10 తగ్గించి రూ. 80లకే ఇవ్వాలని నిర్ణయించింది. ఈ కొత్త టి-24 టికెట్ ధర మే 9వ తేదీ (మంగళవారం) నుంచి అందుబాటులోకి రానుంది.

## ఢిల్లీ లిక్కర్ స్కాంలో సౌత్ గ్రూప్,సౌత్ లాబీ పదాలు వాడకుండా నిషేధించాలి

### సుప్రీంకోర్టులో పిటీషన్ వేసిన సబితా ఇంద్రారెడ్డి తనయుడు కార్తీక్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే8:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో పలువురు దక్షిణాది రాష్ట్రాల వారు ఉండటంతో సౌత్ గ్రూప్, సౌత్ లాబీ అనే పదాలు విరివిగా ప్రచారంలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీ లిక్కర్ స్కాంలో సౌత్ గ్రూప్, సౌత్ లాబీ అనే పదాలను సిబిఐ,ఈడీ ఉపయోగించకుండా నిషేధం విధించాలంటూ సుప్రీం కోర్టులో పిటీషన్ దాఖలైంది. తెలంగాణ విద్యాశాఖ మంత్రి తనయుడు కార్తీక్‌రెడ్డి ఈ పిటీషన్ వేశారు.

## విధుల్లో చేరకపోతే విధుల నుంచి తొలగింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే8:** జూనియర్ పంచాయతీరాజ్ కార్యదర్శుల(జేపీఎస్) సమ్మె వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. మే 9వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు విధుల్లో చేరాలని లేకపోతే ఉద్యోగాల్లోంచి తొలగిస్తామని అల్టిమేటం జారీ చేసింది.ఈ మేరకు జూనియర్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా సోమవారం నోటీసులు జారీ చేశారు.

## చిట్టచివరి బంతితో కెకెఆర్ సూపర్ విక్టరీ

### ఐదు వికెట్ల తేడాతో పంజాబ్‌కింగ్స్ ఓటమి

**కోల్‌కత్తా:** ఐపిఎల్ 2023 సీజన్‌లోభాగంగా 53వ మ్యాచ్ చివరి బంతివరకూ ఉత్కంఠభరితంగా సాగింది. చిట్టచివరి ఓవర్‌లో చివరిబంతికి రెండుపరుగులు అవసరం కాగా కోల్‌కత్తా నైట్‌రైడర్స్ బ్యాటర్లు చేసిన బౌండరీ ఆజట్టుకు విజయం తెచ్చిపెట్టింది. పంజాబ్ కింగ్స్‌తోజరిగిన మ్యాచ్‌లో కోల్‌కత్తా నైట్‌రైడర్స్ ఐదు వికెట్ల తేడాతో గెలిచింది. ముందు బ్యాటింగ్‌చేపట్టిన కింగ్స్‌జట్టు ఏడు వికెట్లనష్టానికి 179 పరుగులుచేసింది. తదనంతరం లక్ష్యఛేదనలోభాగంగా కోల్‌కత్తా నైట్‌రైడర్స్ ఐదు వికెట్ల నష్టానికి 182 పరుగులుచేసి విజయం తన ఖాతాలో వేసుకుంది. ఆరు బంతులు ఆరుపరుగులు చివరి ఓవర్‌లో నైట్‌రైడర్స్ విజయలక్ష్యం. కింగ్స్‌తరపున చివరి ఓవర్‌ను వేయడానికి అర్షదీప్‌సింగ్ వచ్చాడు. అంతకుముందు శామ్‌కరణ్ వేసిన ఓవర్‌లో ఏకంగా మూడుసిక్సర్లు బాదిన ఆండ్రీ రస్సెల్ 23 బంతుల్లో 42 చేసాడు. స్ట్రైకింగ్ ఎండ్‌లో రెడీగా ఉన్నాడు. అయితే తొల ఐదు బంతులను అర్షదీప్‌సింగ్ అద్భుతంగా బౌలింగ్‌చేసాడు. కేవలం నాలుగుపరుగులు మాత్రమే ఇచ్చి రస్సెల్‌ను ఔట్‌చేసాడు. చివరి బంతికి కెకెఆర్ గెలవాలంటే రెండు పరుగులు అవసరం అయ్యాయి. ఎండ్‌లో రింకూసింగ్ సిద్ధం అయ్యాడు. యార్కర్‌వేసేక్రమంలో అర్షదీప్ గురితప్పాడు. దాంతో



ఫుల్‌టాస్ పడగా ఫైన్‌లెగ్‌దిశలో ఫోర్‌బాదిన రింకూసింగ్ కెకెఆర్‌కు మరోసారి అద్భుత విజయం తెచ్చాడు. ప్లే ఆఫ్స్‌రేసులో ఉండాలంటే తప్పక నెగ్గాల్సిన పోరులో కెకెఆర్ ఆట తీరు ఉత్కంఠను కలిగించింది. స్లోవికెట్‌పై పంజాబ్‌కింగ్స్ సెట్‌చేసిన 180 పరుగుల లక్ష్యాన్ని సరిగ్గా 20 ఓవర్లలో ఐదు వికెట్లు నష్టపోయి 182 పరుగులుచేసి నెగ్గింది. కెప్టెన్ నితీష్‌రాణా 38 బంతుల్లో 51పరుగులుచేసి రాణించాడు. జేసన్‌రాయ్ 24 బంతుల్లో 38 పరుగులుచేసాడు. కెకెఆర్‌కు వీరే శుభారంభంచేసారు. చివరిలో రింకూసింగ్, రస్సెల్‌లు మ్యాచ్‌ను ఫినిష్‌చేసారు. పంజాబ్ తరపున రాహుల్ చాహర్ రెండు వికెట్లుతీసాడు. ముందు బ్యాటింగ్‌చేపట్టిన పంజాబ్‌జట్టులో కెప్టెన్ శిఖర్‌ధావన్ 47 బంతుల్లో తొమ్మిది ఫోర్లు ఇక సిక్స్‌తో 57 బంతులుచేసి అర్ధశతకం బాదేశాడు. 15వ ఓవర్‌వరకూ క్రీజులో నిలిచి టీమ్‌స్కోరు 119 వద్ద ఔట్ అయ్యాడు. ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు ఝుళిపించినా జట్టుస్కోరు 179కి మించి నమోదుకాలేదు. కాగా ఈపిచ్ స్లోగా ఉండటంతో కెకెఆర్ స్పిన్నర్లు రాణించారు. కింగ్స్‌జట్టులో వరుణ్‌చక్రవర్తి, సుయాశ్‌శర్మ, సునీల్ నరైన్ బౌలింగ్‌లో పరుగులుచేసేందుకు కింగ్స్ బ్యాటర్లు తడబడ్డారు. నితీశ్‌రాణా కూడా ఒక ఓవర్‌వేసాడు. స్పిన్నర్లు 13 ఓవర్లువేసి 88 పరుగులుమాత్రమే వదిలారు. అంతేకాకుండా ఐదు వికెట్లుకూడా తీసారు. ఒకదశలో పంజాబ్‌జట్టు 150 పరుగులు చేయదనిపించింది. చివరిలో రిషిధావన్ 11 బంతుల్లో 19, షారూక్‌ఖాన్, హర్‌ప్రీత్‌బ్రార్‌లు భారీ షాట్లు ఆడటంతో జట్టు 179 స్కోరును నమోదుచేసింది. చివరి ఓవర్‌లోనే 21 పరుగులుసాధించారు.

## గత యేడాది కంటే రెట్టింపుగా ధాన్యం కొనుగోళ్లు: మంత్రి గంగుల కమలాకర్

**హైదరాబాద్, మే 8 ప్రభాతవార్త:** రాష్ట్రంలోన అకాల వర్షాలతో చేతికొచ్చిన పంట నష్టపోయి రైతులు ఇబ్బందుల్లో ఉంటే వారికి అందరం సహకరించాలని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. సోమవారం సచివాలయంలో రాష్ట్ర స్థాయి మిల్లర్ల సంఘం ప్రతినిధులు, సివిల్ సప్లై శాఖ ఉన్నతాధికారులు, ఎమ్మెల్యేలతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో ఖమ్మం, నిజామాబాద్‌లలో ధాన్యం అన్‌లోడింగ్‌లో ఇబ్బందులు ఎదురవుతున్నాయనేది తన దృష్టికి వచ్చిందని, ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలుకేంద్రం నుంచి పంపిన ధాన్యం దింపుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎంపి వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు సండ్రవెంకటవీరయ్య, కందాల ఉపేందర్‌రెడ్డి, సివిల్ సప్లై కార్పోరేషన్ చైర్మన్ రవీందర్‌సింగ్, కమిషనర్ అనిల్‌కుమార్‌తో పాటు మిల్లర్ల సంఘం అధ్యక్షులు గంపా, నాగేందర్, ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డిలు పాల్గొన్నారు.



మొబైల్ ఎగ్జిబిషన్‌ను ఆసక్తిగా తిలకిస్తున్న గవర్నర్ డా. తమిళిసై సౌందరాజన్

## జన్యుపరమైన వ్యాధుల నిర్మూలనకు సైంటిస్టులు పరిశోధనలు చేయాలి: గవర్నర్ డా. తమిళిసై

**హైదరాబాద్ (తార్నాక), మే 8 ప్రభాతవార్త:** జన్యుపరమైన వ్యాదుల నిర్మూలనకు సైంటిస్టులు పరిశోధనలు చేయాలని రాష్ట్ర గవర్నర్ డా. తమిళిసై సౌందరరాజన్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం తార్నాకలోని సీసీఎంబీ(సెంటర్ ఫర్ సెల్యూలార్ మాలుక్యూలర్ బయాలోజీ)లో విశ్వేశ్వరయ్య ఇండస్ట్రీయల్ టెక్నాలజీ మ్యూజీయం బెంగుళూర్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన జీన్ హెల్త్ కనెక్ట్ మొబైల్ ఎగ్జిబీషన్‌ను గవర్నర్ ప్రారంభించారు. ప్రపంచ తలసేమియా దినోత్సవం సందర్బంగా సీఎస్ఐఆర్ డైరెక్టర్ జనరల్ డా. ఎన్.కళైసెల్వీ దీన్ని ఆన్‌లైన్‌లో ప్రారంభించగా రాష్ట్ర గవర్నర్ డా. తమిళిసై సౌందరరాజన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎగ్జిబిట్స్‌ను తిలకించిన అనంతరం గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ మాట్లాడుతూ ఇలాంటి మొబైల్ సైన్స్ ఎగ్జిబీషన్లు పరిశోధన విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. రానున్న ఏడు నెలల్లో తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లోని సైన్స్, మెడికల్, ఫార్మసీ కళాశాలలు, ఉన్నత పాఠశాలల్లో ఈ బస్సు పర్యటిస్తుందని సీసీఎంబీ డైరెక్టర్ డా. వినయ్ కే.నందికూరి, విఐటిఎం సాధనా అట్టవర్ తెలిపారు. యువకులకు జన్యువాధులపై అవగాహన కల్పించడంతో పాటు వాటి నివారించే మార్గాలను తెలియజేసే విషయాలను ఈ మోబైల్ ఎగ్జిబీషన్ ద్వార తెలియజేయడమే ప్రధానఉద్దేశ్యం అని సీసీఎంబీలోని సైన్స్ కమ్యూనికేషన్ పబ్లిక్ అవుట్ రీచ్ ఆఫీసర్ డా. సోమదత్త కారక్ తెలిపారు. 7నుంచి 9కోట్ల మంది భారతీయులు జన్యుపరమై వ్యాధులతో బాదపడుతున్నారని సీసీఎంబీ చేసిన పలుఅధ్యయనాల్లో తేలిందన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన ప్రతినిధులు, సైంటిస్టులు, డా.గీతావాణితో పాటు పలువురు పాల్గొన్నారు.



సౌత్, వెస్ట్ జోన్‌లో పర్యటించిన సందర్భంగా గోల్కొండ పోలీసు స్టేషన్ వద్ద అధికారులు, సి బ్బందితో భేటీ అయిన కొత్వాల్ ఆనంద్. చిత్రంలో అదనపు సిపి (ట్రాఫిక్) సుధీర్‌బాబు తదితరులున్నారు

## సౌత్, వెస్ట్ జోన్‌లో పర్యటించిన కొత్వాల్ ఆనంద్

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** జంట నగరాలలో పోలీసు విభాగం రూపురేఖలు మారిన తరువాత ఆయా జోన్లలో పర్యటిస్తూ క్షేత్రస్థాయిలో పరిస్థితులను స్వయ ంగా తెలుసుకుంటున్న కొత్వాల్ ఆనంద్ సోమవారం నాడు సౌత్, వెస్ట్ జోన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఈ జోన్‌లో కొత్తగా ఏర్పాటైన గుడి మల్కాపూర్ పోలీ సు స్టేషన్‌తో పాటు ఇదివరకే వున్న హుమాయూన్‌నగర్, గోల్కొండ, కుల్సుంపురా పోలీసు స్టేషన్లను తనిఖీ చేశారు. దీంతో పాటు డిసిపి కార్యాలయాన్ని కూడా ఆనం ద్ సందర్శించి కొత్త పోలీసు స్టేషన్ల నిర్మాణ పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా అక్కడి అధికారులు, సిబ్బందికి కొత్వాల్ పలు సూచనలు చేశారు. పోలీసు స్టేషన్ కు వచ్చే సిబ్బంది విషయంలో పోలీసులు గౌరవంగా మసలు కోవాలని కమిషనర్ కోరారు. కొత్త పోలీసు స్టేషన్లు ఏర్పాటయ్యాక పాత పోలీసు స్టేషన్లకు వచ్చే వారికి అ క్కడి సిబ్బంది తగిన సూచనలు చేయాలని ఆనంద్ ఆదేశించారు. కమిషనర్ ఆనంద్ వెంట అదనపు పోలీసు కమిషనర్ (ట్రాఫిక్) సుధీర్ బాబు, సౌత్, వెస్ట్ జోన్ డిసిపి కిరణ్ ఖారె తదితరులు వున్నారు.

## డబ్ల్యుఎస్‌డబ్ల్యు ఆధ్వర్యంలో వైద్యులకు మెడికల్ ఎవిడెన్స్‌పై రెండు రోజుల శిక్షణ

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** మహిళలు, చిన్నారులపై జరిగే లైంగిక దాడుల కేసుల్లో నేరగాళ్లకు శిక్షలు పడేలా చేయడంలో వైద్య సంబంధిత సాక్ష్యాలు కీలకంగా వుండడంతో ఈ విషయమై రాష్ట్ర వ్యాప్తంగా ఆయా సర్కారీ ఆసుపత్రుల్లో వున్న 85 మంది వైద్యులకు మహిళా భద్రతా విభాగం (డబ్ల్యుఎస్‌డబ్ల్యు) రెండు రోజుల పా టు వర్క్ షాప్ నిర్వహించి వారికి భిన్న అంశాలలో శిక్షణను ఏర్పాటు చేసింది. పేట్లాబూర్జులోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మాలతీ పొన్నూరుతో పాటు ఫోరెన్సిక్ ల్యాబ్‌కు చెందిన సీనియర్ సైంటిస్టులు ఈ శిక్షణలో పాల్గొని 85 మంది వైద్యులకు అనేక అంశాలలో, లైంగిక దాడుల కేసుల్లో వైద్య సంబంధిత సాక్ష్యాల సేకరణ, నేరగాళ్లకు శిక్షలు పడేందుకు అవి ఎంతమేర ఉపయోగపడతాయనే విషయంలో తర్ఫీదునిచ్చారు. ఈ సందర్భంగా డబ్ల్యుఎస్‌డబ్ల్యు చీఫ్ శిఖా గోయల్ మాట్లాడుతూ నేరగాళ్లు ఎంతటి వారైనా కచ్చితంగా శిక్షలు పడాల్సిందేనని ఆమె తెలిపారు.వైద్యులు అందించే సాక్ష్యాలే నేరగాళ్లకు శిక్షలు పడేలా చేస్తాయని ఆమె అన్నారు. డబ్ల్యుఎస్‌డబ్ల్యు ప్రాంగణ ంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మాలతీ పొన్నూర్, అదనపు ఎస్పీ అశోక్, ఫోరెన్సిక్ సైంటిస్ట్ డాక్టర్ సుధా, డాక్టర్ మమత రఘు వీర్ తదితరులు పాల్గొన్నారు.

# నా జీవితంలో మర్చిపోలేని వేడుక ఇది: అశ్వనీదత్

స్వప్న మీడియా నుంచి ఇటీవల విడుదలైన చిత్రాలన్నీబాక్సాఫీసు వద్ద అద్భుతాలు, సృష్టించటానికి ముందు మ్యూజికల్ హిట్స్, ఇపుడు నందినిరెడ్డి దర్శకతవ ంలో సంతోష్ శోభన్, మాళ్వికనాయర్ ప్రధానపాత్రలు పోషించిన మరో మ్యూజికల్ హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అన్నీ మంచి శకునములే.తో వస్తున్నారు.. రాజేంద్రప్రసాద్ రావు రమేష్, నరేష్, గౌతమి, షావుకారు జానకి, వాసుకి తదితరులు నటిస్తున్నారు.. తాజాగా మేకర్స్ నాల్గవ పాటను విడుదల చేశారు. కె.రాఘవేంద్రరావు, ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్, అశ్వనీదత్ ఈ సాంగ్ లాంచ్‌లో పాల్గొన్నారు. కె.రాఘవేంద్రరరావు మాట్లాడుతూ, ఈసినిమాలో హీరోయిన్ చాలాబాగుందన్నారు. సంతోష్ శోభన్‌కు ఆల్‌ది బెస్ట్ అని అన్నారు. అశ్వనీదత్‌మాట్లాడుతూ, నా జీవితంలో మర్చిపోలేని వేడుక అన్నారు. 49ఏళ్ల క్రితం సినిమా తీద్దామని విజయవాడ నుంచి బయలుదేరి నవయుగ ఫిల్మ్స్ వారు



మద్రాసులో అల్లు రామలింగయ్యగారి అబ్బాయి అరవింద్‌తో స్నేహంచేశాయి, నీకు అంతా సక్సెస్ జరుగుతుందని చెప్పారు (నవ్వుతూ)... ఇక్కడికి వచ్చిన తర్వాత అరవింద్‌గారితో రాఘవేంద్రరావుగారితో గొప్ప స్నేహం ఏర్పడిందన్నారు. చాలా ఏళ్ల స్నేహం తర్వాత పెళ్లిసందడి చేశామన్నారు..కోటి ఇవర్తై లక్షలతోసినిమాచేస్తే 14 కోట్లు పే చేసిందన్నారు. మేం విడుదల చేశాం.. మేమే పంచుకున్నాం అన్నారు. ఎపుడూ ఒకేలా ఉన్నామన్నారు. స్వప్న సినిమా, సినీమీడియా, రాఘవేంద్ర మూవీ మీద మేం ముగ్గురం ఎన్నో గొప్ప సినిమాలు తీశామన్నారు. నా సినిమాలు కంటే వాళ్ల సినిమాల వంక చూసినపుడే ఎక్కు గర్వంగా ఉంటుందన్నారు. నందినిరెడ్డి, ప్రియాంక దత్, స్వప్నదత్‌మాట్లాడారు. మిత్ర విందా మూవీస్‌తోకలిసి ప్రియాంక దత్ ఈచిత్రాన్ని నిర్మించారు..

# మాధవే మధుసూదన... సాంగ్

బొమ్మదేవర శ్రీదేవి సమర్పణలో సాయిరత్న క్రియేషన్స్ పతాకంపై తేజ్ బొమ్మదేవర , రషిక లోక్రే జంటగా బొమ్మదేవర రామచంద్రరావు దర్శక, నిర్మాణ సారథ్యంలో తెరకెక్కుతునన ప్రొడక్షన్ నెం2 చిత్రం మాధవ మధుసూదన.. రెండవలిరికల్ సాంగ్ డాక్టర్ పద్మశ్రీ బ్రహ్మానందం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారుఎ.. మాధవే మధుసూదన సినిమానుంచి సైయారా,, సైయారారా సాంగ్ చూడటం జరిగిందని, నేను బాగోక పోతే ఎవ్వరినీ పొగడను అన్నారు. బొమ్మదేవర కుమారుడైన తేజ్ బాగా నటించాడని అన్నారు. తేజ్‌కు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు.. కొత్తకుర్రాడు అయినా చాలా ఈజ్ ఉంద న్నారు. డాన్స్ బాగా చేశాడని అన్నారు..దర్శకుడు మంచి అభిరుచి ఉన్న వ్యక్తి



అన్నారు.. నిర్మాతగా కూడ మంచి విజ యం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. దర్శక, నిర్మాత బొమ్మదేవర మాట్లాడుతూ, త్వరలో ఈచిత్రానికి సంబంధించి మరిన్ని వివరాలను తెలియజేస్తామన్నారు.. తేజ్ బొమ్మదేవర, రిషిక లోక్రే, జయప్రకాష్, సుమన్, రామచందర్, శైలజా ప్రియ, నవీన్ నేని, విజయ మాస్టర్ తదితరులు మాట్లాడారు.

# ఓటిటిలో నేరుగా స్ట్రీమింగ్‌కు రెడీ



బెన్ ఎఫ్లెక్ నటించిన ఎయిర్.. చిత్రం డిజిటల్ ప్రీమియర్ అందించబోతున్నట్టు భారత దేశం మెచ్చిన ప్రైమ్ వీడియో ప్రకటించింది.. ఆమెజాన్ స్టూడియోస్, స్కైడ్యాన్స్, స్పోర్ట్స్.మాండలే పిక్చర్స్ నిర్మించాయి.. ఇది ఎఫ్లెక్, మ్యాట్ డామన్‌కు చెందిన ఆర్టిస్ట్స్ ఈక్విటీ చేపట్టిన తొలి ప్రాజెక్టుకూడ. మే 12 నుంచి ప్రపంచ వ్యాప్తంగా 240కి పైగా దేశాలు, ప్రాదేశిక ప్రాంతాల్లో స్ట్రీమ్ కానుంది..ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలు పొందిన ఎయిర్ ప్రస్తుతం టమోటో మీటర్ నుంచి 92శాతం సర్టిఫైడ్ ఫ్రెష్ రేటింగ్ అందుకుంది.. నైకీకి చెందిన బాస్కెట్ బాల్ డివిజన్‌కు చెందిన మైఖేల్ జోర్డన్‌కు చెందిన నమ్మశక్యం కాని ఆటను మలుపు తిపిపన భాగస్వామ్యాన్ని వెల్లడిస్తుంది.. అన్నింటినీ పాటిస్తూ సంప్రదాయాన్ని ధిక్కరించేలా సాగే ఆట, అందరినీ కదిలిస్తుంది.. తన కుమారుడిలో ఉన్న అద్భుత నైపుణ్యం గురించి ఏమాత్రం రాజీపడని తల్లి, చరిత్రలో నిలిచిపోయిన దిగ్గజ బాస్కెట్‌బాల్ ఆటగాడి కథ ఇది. మ్యాట్ డ్యామన్ నటించిన చిత్రాన్ని బెన్ ఎఫ్లెక్ దర్శకత్వం వహించటం ఇదే మొదటిసారి..

# 'మేమ్ ఫేమస్' న్యూ రిలీజ్ డేట్



రైటర్ పద్మభూషణ్ బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత లహరి ఫిల్మ్స్, చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ కలిసి చేస్తున్న మరో ఆసక్తికరమైన ప్రాజెక్టు మేం ఫేమస్.. సుమంత్ ప్రభాస్ ప్రధానపాత్ర పోషించటం తో పాటు దర్శకత్వం వహిస్తున్నారు.. ఈ హిలేరియస్ మ్యూజికల్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌ను అనురాగ్‌రెడ్డి, శరత్ చంద్రు మనోహరన్ కలిసి నిర్మిస్తున్నారు.. మణి ఏగుర్ల, మౌర్య చౌదరి, సార్య, సిరి రాసి ఇతర కీలకపాత్రలు పోషిస్తున్నారు.. ఈచిత్రాన్ని జూన్ 2న విడుదల చేస్తున్నట్టు గతంలో అనౌన్స్ చేశారు. మేకర్స్.. అయితే ఇపుడీ చిత్రం విడుదల ప్రీపోన్ అయ్యింది.. ముందుచెప్పిన డేట్ కంటే ముందే విడుదల కానుంది.. మే 26న ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నట్టు తాజాగా ప్రకటించారు. ఫేమస్ విజయ్ దేవరకొండ మేం ఫేమస్ కొత్త విడుదల తదేఈని వన్‌వేలో అనౌన్స్‌చేసి యంగ్ టీమ్‌ను ప్రోత్స హించారు. మే 26 నుంచి థియేటర్లలో మేం ఫేమస్‌ను చూడమని తన స్టైలో తెలిపారు. టీం వడుదల చేసిన ఫన్ వీడియో ఆసక్తికరంగా ఉంది.. త్వరలోనే ఈచిత్రంలోని ఇతర పాటలను, యూత్‌ఫుల్ ట్రైలర్‌ను యూనిట్ విడుదల చేయనుంది.. కళ్యాణ్ నాయక్ సంగీతం అందిస్తున్నారు..



# 'ఐక్యూ'రిలీజ్‌కు రెడీ

కాయగూరల రాజేశ్వరి సమర్పణలో కెఎల్‌పి మూవీస్ పతాకంపై సాయి చరణ్, పల్లవి ట్రాన్నీ నటీనటులుగా జిఎల్‌బి శ్రీనివాస్ దర్శకత్వంలోకాయగూరల లక్ష్మీపతి నిర్మించిన చిత్రం ఐక్యూ... అన్ని కార్య క్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైన సందర్భంగా చిత్రయూనిట్ పాత్రికేయుల సమావేశం ఏర్పాటుచేయటం జరిగింది ముఖ్యఅతిథిగా వచ్చిన నటుడు సుమన్,ప్రతాని రామకృష్ణ గౌడ్, పాండుగోడ్, సేతు మాధవ్ పాల్గొన్నారు..అనంతరం నటుడు సుమన్ మాట్లాడారు.. చాలాకొత్త పాయింట్‌ను సెలక్ట్ చేసుకుని తీసిన ఈసినిమా ప్రేక్షకులకు చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. జిఎల్‌బి శ్రీనివాస్ చక్కటి దర్శకత్వం వహించారు.. సురేందర్‌రెడ్డి మంచి సినిమాటోగ్రఫీ అందించారని అన్నారు. తనకు ఈ సినిమా బిగ్‌హిట్ అవ్వాలని అన్నారు. ప్రతాని రామకృష్ణగౌడ్ మాట్లాడుతూ,సుమన్‌గారు ఇందులో అద్భుతమైన పోలీసు పాత్రలో నటించారు.. చిత్ర నిర్మాతలు లక్ష్మీపతి,చిత్ర దర్శకుడు శ్రీనివాస్ జిఎల్‌బి , సంగీత దర్శకుడు పోలూరి ఘటికాచలం, డిఓపి సురేందర్‌రెడ్డి, చిత్ర హీరోసాయి చరణ్ తదితరులు మాట్లాడారు.



# సూపర్‌స్టార్ 'లాల్ సలాం'

భారీ బడ్జెట్ విజువల్ వండర్స్ చిత్రాలతోపాటు డిఫరెంట్ కంటెంట్ చిత్రాలను ప్రేక్షకులకు అందిస్తూ చిత్ర నిర్మాణ రంగంలో తమకంటూ ఓ ప్రత్యేక స్థానానిన సంపాదించుకున్న ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్, రీసెంట్‌గా విడుదలైన పాన్‌ఇండియా మూవీ పొన్నియిన్ సెల్వన్ 2తో సూపర్ సక్సెస్ సాధించిన లైకా ప్రొడక్షన్స్ నిర్మాణంలో రానున్నమరో క్రేజీ ప్రాజెక్టు లాల్: సలాం.. ఐశ్వర్య రజనీకాంత్ దర్శకతవ ంలో సినిమా తెరకెక్కుతోంది.. విష్ణు విశాల్, విక్రాంత్ హీరోలుగా నటిస్తున్న సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. ఈచిత్రంలో సూపర్‌స్టార్ రజనీకాంత కీలకపాత్రను పోషిస్తున్నారనే సంగతి తెలిసిందే. సోమవారం సూపర్‌స్టార్ రజనీకాంత్ లాల్‌సలాం చిత్రంలో పోషిస్తున్న మెయిద్దీన్ బాయ్ క్యారెక్టర్‌కు సంబంధించిన ఫస్ట్‌లుక్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది.. లుక్‌ను గమనిస్తే ముస్లీం గెటప్‌లోరజనీకాంత్ రాయల్‌గా కన్పిస్తున్నారు.. తలైవర్ మాస్ గెటప్ ఓ రేంజ్‌లో ఉంది.. బాషా మాణిక్ బాషాగా అలరించిన సూపర్‌స్టార్ ఇపుడు లాల్ సలాంలో మెయిద్దీన్ బాయ్‌గా మెప్పించబోతున్నారు.. ఈసందర్భంగా లైకా ప్రతినిధులు మాట్లాడారు. డిఫరెంట్ చిత్రాలను అందించటానికి మా లైకా సంస్థ ఎపుడూ సిద్ధంగా ఉంటుందన్నారు.. లాలా సలాం విషయానికొస్తే ఐశ్వర్య రజనీకాంత్ గారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈసినిమాలో సూపర్‌స్టార్ రజనీకాంత్‌గారు మెయిద్దీన్ బాయ్ అనే పవర్‌ఫుల్ రోల్‌లో కన్పించబోతున్నారు.. ఆయన పాత్రకు సంబంధించిన లుక్‌ను విడుదల చేయటం చాలా హ్యాపీగా ఉంటుంది.. ఆయన తనదైన శైలిలో రాకింగ్ పెర్ఫామెన్స్‌తో ఈచిత్రంలో ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటారనటంలో సందేహం లేదు.. ఈచిత్రానికి ఆస్కార్ విన్నర్ ఎఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు.. విష్ణు రామస్వామి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు అని తెలిపారు.



న్యూ ఫొటోషూట్: ఐశ్వర్య మీనన్

# 'ఫర్హానా' చాలా డిఫరెంట్ మూవీ: ఐశ్వర్యరాజేష్

ఒకే ఒక జీవితం,సుల్తాన్, ఖైదీ, ఖాకీ వంటి విలక్ష ణమైన విజయవంతమైన చిత్రాలుఅందించే డ్రీమ్ వారియర్ పిక్చర్స్ మరోయూనిక్‌కథతోప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. టాలెం టెడ్ హీరోయిన్ ఐశ్వర్యా రాజేష్, ప్రధాన పాత్రలోడ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మించిన ఫర్హానా తమిళంలో సూపర్‌హిట్ అయిన మాన్‌స్టర్, ఒరు నాల్‌కూత్తు చిత్రాలు అందించిన నెల్సన్ వెంకటేశన్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తు న్నారు. ఇప్పటిఏ విడుదలైన ఈచిత్రం టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. మే 12న సినిమా విడుదల అవుతున్న నేపథ్యంలో యూనిట్ ప్రెస్‌మీట్‌నిర్వహించింది. హీరోయిన్



ఐశ్వర్య రాజేష్ మాట్లాడుతూ, ఫర్హానా నాకు చాలా స్పెషల్ మూవీ అన్నారు. నామీద నమ్మకంతో డ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మాతలు ఈచిత్రాన్నితెలుగు, హిందీ, తమిళ్‌లోవిడుదల చేయటానికి ముందుకు వచ్చి ఇంత భారీగా విడుదలచేస్తున్న నిర్మాతలకు కృతజ్ఞతలు అన్నారు. దర్శక, నిర్మాతలు నాపై పెట్టుకున్న నమ్మకం ఒకధైర్యానిన ఇచ్చిందన్నారు. ఒక ఫిమేల్ సెంట్రిక్ ఫిల్మ్ మూడు భాషల్లో విడుదలకావటం పెద్ద విషయం అన్నారు. నెల్సన్ గారి చిత్రాలు యూనిక్‌గా ఉంటాయన్నారు. ఫర్హానా కూడ చాలా డిఫరెంట్ మూవీ అన్నారు. ఇందులో చాలా బరువైన పాత్ర ఇంటెన్స్ రోల్ షూటింగ్‌కు వెళ్లినపుడు ఒక సవాల్‌గా ఉండేదన్నారు. అన్నీ లైవ్ లొకేషన్స్‌లోషూట్ చేశామన్నారు. మే 1న ఫ్రెండ్స్ అండ్ ఫ్యామిలీతోకలిసి చూడండి అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు నెల్సన్ , నిర్మాత ఎస్‌ఆర్‌ప్రభు, జస్టిస్ ప్రభాకరన్, ఐశ్వర్య దత్తా, జితన్‌రమేష్ మాట్లాడారు.

# కొత్త చై ని చూడబోతున్నారు: నాగచైతన్య

యంగ్ హీరో అక్కినేని నాగచైతన్య, లీడింగ్ ఫిల్మ్‌మేకర్ వెంకట్ ప్రభు తెలుగు, తమిళ ద్విభాషా చిత్రం కస్టడీ.. మోస్ట్ ఎవైటెడ్ మూవీస్‌లోఒకటి.. కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై భారీ నిర్మాణ విలువలతో తెరకెక్కింది.. ఈప్రతిష్టాత్మక చిత్రాన్ని పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు.. శ్రీనివాసచిట్టూరి నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. మే 12న ఈచిత్రం విడుదల కానుంది.. ఈనేపథ్యంలోప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. హీరో నాగచైతన్య మాట్లాడారు. కస్టడీ కథ వెంకట్ ప్రభ గారు చెప్పినపుడు లేని ఆయన్ని గట్టి హగ్ చేసుకున్నానని అన్నారు. నాకు అంత ఎక్సయిట్‌మెంట్ ఇచ్చిందన్నారు.. వెంకట్ ప్రభుగారికి థాంక్స్ అన్నారు. తమిళ్‌లో ఎన్నో హిట్లు ఇచ్చారు. ఇపుడు తెలుగు



ప్రేక్షకులను అలరించటానికి వచ్చిన ఆయనకు స్వాగతం పలుతున్నానని అన్నారు. అలాగే ఈ అవకాశం ఇచ్చిన నిర్మాతలకు కృతజ్ఞతలు అన్నారు. నా కెరీర్‌లోమోస్ట్ ఎక్స్‌పెన్సివ్ మూవీ అన్నారు. ఎక్కడా రాజీ పడకుండా నిర్మించారని అన్నారు. అరవింద్ స్వామిగారు ఈ కథకి ఓకే చెప్పటంతో మా అందరికీ చాలా కాన్ఫిడెన్స్ వచ్చిందన్నారు. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నానని అన్నారు. శరత్‌కుమార్‌గారికి, నాకు చాలా యూనిక్ యాక్షన్ డిజైన్ చేశారన్నారు. ఈచిత్రంలో అద్భుతమైన యాక్షన్ సీన్స్ ఉంటాయన్నారు.. మీరు కొత్త చై ని చూడబోతున్నారని అన్నారు. వెంకట్ ప్రభుగారు అలా డిజైన్ చేశారన్నారు. మీ అందరూ నా కస్టడీలోకి రావాలని, నా కస్టడీలోనే ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. దర్శకుడు వెంకట్ ప్రభు, కృతిశెట్టి, ప్రియమణి, అబ్బూరి రవి మాట్లాడారు.

# స్వీడిష్ ఇంటర్నేషనల్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో 'బలగం'కు అవార్డులు

హిట్ చిత్రాల నిర్మాత దిల్‌రాజు సమర ్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హర్షిత్‌రెడ్డి, హన్షిత నిర్మాతలుగా రూపొందిన చిత్రం బలగం.. కమెడియన్ వేణు వెల్దండి దర్శకత్వం వహిం చారు. హార్ట్‌టచింగ్ ఫ్యామిలీ డ్రామాగా ఈసినిమా ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలు అందుకుంది.. ఈ ఏడాది విడుదలైన





చిత్రాల్లో బలగం తనదైన స్థానాన్ని సంపాదించుకుంది.. ఇపుడు అంతర్జాతీయం గా అనేక అవార్డులను గెలుచుకుంది.. బెస్ట్‌ఫిల్మ్ బెస్ట్ డైరెక్టర్,బెస్ట్‌డ్రామా మూవీ, బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్, బెస్ట్ సినిమాటోగ్రాఫర్ ఇలా పలు అవార్డులను అంతర్జాతీయంగా దక్కించుకోవటం బలగం సినిమా తాజాగా ఈ లిస్టులోమరో రెండు అంతర్జాతీయ అవార్డులు వచ్చిపడ్డాయి.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టి ఎన్నో ఇంటర్నేషనల్ అవార్డులను దక్కించుకోబోతున్న బలగం స్వీడిష్ ఇంటరే ్నషనల్ ఫిల్మ్ ఫెస్టివల్2023లో ఉత్తమ నటుడు అవార్డు ప్రియదర్శికి, ఉత్తమ సహాయనటుడు అవార్డును కేతిరి సుధాకర్‌రెడ్డికి వచ్చింది.. ఇది నిజంగా గొప్ప ఎచీవ్‌మెంట్, ఎందుకంటే ఈ స్వీడిష్ ఇంటర్నేషనల్ ఫిల్మ్‌ఫెస్టివల్స్‌లో2021 ఏడాదిలో ఫహద్ ఫాజిల్ జోజికు ఉత్తమ నిర్మాత చిత్రంగా అవార్డు వచ్చింది.. అలాగే గత ఏడాది మలయాళ చిత్రం నాయట్టు సినిమాకు అవార్డు వచ్చింది.. తర్వాత జాబితాలో బలగం సినిమా చేరింది..

# ఎన్టీఆర్ శతజయంతి పురస్కారాలు

నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలు ఈ ఏడాది మొత్తం తెలుగు రాష్ట్రాల్లో వైభవంగా జరుగుతున్నాయి.. అందులో భాగంగా హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన వేడుకలో కళావేదిక స్పెషల్‌మ్యాగజైన్‌ను విడుదలచేశారు.. నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు తొలికాపీని ఆవిష్కరించారు.. శ్రీమతి అనురాధా దేవి అందుకున్నారు..అనంతరం ఎన్టీఆర్ లైఫ్‌టైం




ఎక్సలెంట్ అవార్డును ఆమెకు అందజేశారు. ఆర్‌విరమణ మూర్తి లైఫ్‌టైం ఎచీవ్‌మెంట్‌ను పొత్తూరి రంగారావుకు, ఎన్టీఆర్ కళావేదిక ఫిల్మ్ అవార్డులను రోజారమణి, రాజ్‌కందుకూరికి, పృథ్వీ, సంగీత దర్శకుడు కెఎంరాధాకృష్ణన్, శివ కందుకూరి కృష్ణసాయి, గాయకుడు సాకేత్ వేగి, వివి రష్మిక,నిర్మాత విజయబాబు, త్రినాద్ పంపన తదితరులకు అందజేశారు. అనురాధా దేవి మాట్లాడుతూ, ఎన్టీఆర్‌ను దేవునిలా భావించే కోట్లాది మందిలో నేను ఒక్కదాన్ని అని, ఆయన మానాన్నగారు రమణమూర్తిగారు మంచిస్నేహితులు అన్నారు. వాళ్లిద్దరూ కళా సేవలోనే జీవితమంతా ఉండిపోయారన్నారు. అలాంటి మహానుభావుడి 100 సంవత్సరాల జయంతిసందర్భంగా కళావేదిక స్పెషల్‌మ్యాగజైన్ ఆవిష్కరణ జరగటం ఆనందంగా ఉందన్నారు.. తెలుగుచలనచిత్ర నిర్మాతల మండలి అధ్యక్షుడు కెఎల్ దామోదర్ ప్రసాద్, కార్యదర్శి ప్రసన్నకుమార్, వైవిఎస్ చౌదరి, అనుపమరెడ్డి, రామసత్యనారాయణ, వివి రష్మిక, దర్శకుడు బాబ్జీ, ఉప్పల శ్రీనివాస్ గుప్తా, జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సినిమా 'సర్కిల్' మోషన్ పోస్టర్

మోస్ట్ టాలెంటెడ్ అండ్ నేషనల్ అవార్డు విన్నింగ్ డైరెక్టర్ నీలకంఠ నుంచి మరోఇంట్రెస్టింగ్ సినిమా రాబోతోంది.. గతంలో షో అనే ఫీచర్‌ఫిల్మ్‌తో బెస్ట్ ఫీచర్ ఫిల్మ్, బెస్ట్ స్క్రీన్‌ప్లే విభాగాల్లో రెండు జాతీయ అవార్డు లు,. అలాగే విరోధి, షోచిత్రాలు ఇండియన్ పనోరమలోకూడ సెలక్ట్ అయ్యాయి.. ఈచిత్రాల దర్శకుడు నీలకంఠ ఆ తర్వాత కమర్షియల్ సక్సెస్‌తోపాటు విమర్శకుల ప్రశంసలు కూడ అందుకున్న మిస్సమ్మ, సదా మీ సేవలు వంటిచిత్రాలతో ఆకట్టుకున్నారు. కొంత గ్యాప్ తీసుకుని ఇపుడు మరోసారి సర్కిల్ అనే చిత్రంతో వస్తున్నారు.. ఈచిత్రానికి ఎవరు. ఎపుడు, ఎందుకు శత్రువులవుతారో అనే ట్యాగ్‌లైన్ ఆకట్టుకుంటోంది.. తాజాగా ఈచిత్రం టైటిల్‌తోపాటు మోషన్ పోస్టర్‌ను కూడ విడుదల చేశారు.. ఈ మోషన్ పోస్టర్ ఆసక్తికరంగా ఉంది... ఒక మోడల్ ఫొటో కెమెరా లెన్స్ తిరుగుతుండగా, దానితో పాటు ఎవరు, ఎపుడు, ఎందుకు శత్రువులవుతారో అనే ట్యాగ్‌తో ఎండ్ అవుతుంది. పోస్టర్‌ను చూస్తుంటే ఇది మరోసారి నీలకంఠ తరహాలోనే సాగే వైవిధ్యమైన సినిమాగా కన్పిస్తోంది.. దీంతోపాటు చిత్ర తారాగణం సైతం ఆసక్తికరంగానే ఉంది.. ఆరా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ సర్కిల్ మూవీలో సాయి రోనక్, బాబా బాస్కర్, అర్షిణ్ మెహతా, రిచా పనై, నైనా,పార్థవ సత్య తదితరులు మాట్లాడారు.



# వేసవిలో హుషారుగా..



ఉన్నట్లుండి నీరసంగా, కళ్లు తిరుగుతున్నట్లనిపించడం.. ఈ వేసవిలో చాలామందికి ఎదురయ్యే సమస్యే. శరీరం బలహీనంగా ఉండడం, రక్తహీనత, విటమిన్ల లోపం, ఎండలో ఎక్కువగా తిరగడం.. వంటివన్నీ ఇందుకు కారణాలు. ఈ సమస్యల నుంచి బయటపడాలంటే ఏం చేయాలో చూద్దామా..

- సమయానికి ఆహారం తీసుకోవాలి. అలాగే రోజులో కనీసం 10 గ్లాసుల నీళ్లు తాగాలి. శరీరంలో ఆహారంతో పాటు నీటి శాతం తగ్గఊడదు. అలా తగ్గితే కళ్లుతిరిగినట్లుఅనిపిస్తుంది. గంటకోసారి గ్లాసు నీటిని తాగుతూ ఉంటే సమస్యకు దూరంగా ఉండచ్చు.
- అప్పుడప్పుడు శరీరానికి విశ్రాంతినిస్తూ ఉండాలి. లేదంటే శరీరం త్వరగా అలసిపోతుంది. కొనిసార్లు నిద్రలేమితోనూ అలసటగా, ఒత్తిడిగా అనిపిస్తుంది. అప్పుడు కూడా విపరీతమైన నీరసం, కళ్లు తిరుగుతున్నట్లు అనిపించడం వంటి సమస్యలు ఎదురవుతాయి. కాబట్టి వేళకు నిద్రపోయేలా, సరైన సమయం నిద్రకు కేటాయించేలా చూసుకోవాలి. అలాగే ఒత్తిడిని అదుపులో ఉంచుకోవడం కూడా ముఖ్యమే.
- ఉసిరి రసం, అల్లం రసం, చక్కెర.. ఈ మూడూ కప్పు చొప్పున తీసుకొని కలిపి, మరిగించి పానీయంలా తయారుచేసి భద్రపరుచుకోవాలి. ప్రతిరోజూ రెండు పూటలా 30 ఎంఎల్ పరిమాణంలో ఈ పానీయాన్ని తాగితే నీరసం దరిచేరదు. అలాగే అరకప్పు పానీయంలో అరకప్పు మంచినీటిని కలిపి తాగొచ్చు. ఇది తక్షణ శక్తినిస్తుంది.
- గ్లాసు పల్చని మజ్జిగలో చెంచా గులాబీ రేకల ముద్ద, చెంచా చక్కెర కలపి తాగితే నీరసం నుంచి ఉపశమనం కలుగుతుంది.
- గ్లాసు పల్చని మజ్జిగలో పుదీనా రసం, నిమ్మరసం చెంచా చొప్పున కలిపి అందులో చిటికెడు ఉప్పు వేసి తాగాలి. దీంతో కళ్ల తిరగడం తగ్గి , శక్తి వస్తుంది.
- గ్లాసు నల్లద్రాక్ష రసం తాగినా నీరసం నుంచి తేరుకోవచ్చు.
- మంచి కర్పూరం, కొంచెం కొబ్బరి నూనె కలిపి నుదుటిపై లేపనంలా రాసుకుంటే అలసట, నీరసం నుంచి బయటపడచ్చు. ❑

# జరిమానాలతో కోటి రూపాయలు వసూలు..



**నిజాయితీగా ఉండటం.. విధుల్లో కచ్చితంగా వ్యవహరించడం ఈ రోజుల్లో అంత తేలికైన విషయాలా? ఎన్నో బెదిరింపులు ఉంటాయి. పై అధికారుల నుంచి ఒత్తిడి ఉంటుంది. అవన్నీ తట్టుకునే చీఫ్ టీకెట్ ఇన్‌స్పెక్టర్‌గా తను చేస్తున్న వృత్తికి న్యాయం చేశారు రోసలిన్ ఆరోకియా మేరీ. జరిమానాల రూపంలో కోటి రూపాయల వసూలు చేసి, రైల్వే మంత్రిత్వశాఖ నుంచి ప్రశంసలు అందుకొన్నారు ఈ చెన్నై మహిళ. ఈ క్రమంలో తనకెదురైన సవాళ్లను ఆమె మాటలో తెలుసుకుందాం..**

మాది మధ్యతరగతి కుటుంబం. నాన్న టైలర్. ఉపాధి కోసం తిరునల్వేలి నుంచి చెన్నైకి వలసొచ్చారు. ముగ్గురు పిల్లల్లో నేను పెద్దదాన్ని. చిన్నతనం నుంచీ ఆటలంటే ఆసక్తి. కానీ ఆ రోజుల్లో ఆడపిల్లల్ని ఆటలకు పంపించడం అరుదు మొదట్లో ఈ ఆటలు నీకెందుకులే' అనేవారు నాన్న. పదో తరగతి స్కూల్ క్రీడోత్సవాల్లో నా పరుగుని గమనించిన నాన్న ఆటలలో ప్రోత్సహించారు. డిగ్రీ పూర్తయ్యేలోపు అథ్లెటిక్స్‌లో జాతీయస్థాయి క్రీడాకారిణిగా రాణించా. 400 మీ హర్డిల్స్‌లో తిరుగులేదనిపించుకున్నా. సీనియర్ నేషనల్స్‌లో 59.2 సెకన్లలోనే 400మీ హర్డిల్స్‌లో రికార్డు సాధించా. యూనివర్సిటీ క్రీడల్లోనూ అదే హవా. అప్పటిదాకా కేవలం పరుగే నా లోకంగా ఉండేది.

**8 ఇంక్రిమెంట్లతో స్వాగతం..** 2002లో ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎన్నో పోటీపరీక్షలు రాశా. ఇతర ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ అవకాశం వచ్చినా.. స్పోర్ట్స్ కోటాలో టికెట్ కలెక్టర్‌గా ఉద్యోగం సాధించా. నా ప్రతిభను చూసి మెరిట్కోటాలో 8 ఇంక్రిమెంట్లు ఇచ్చి మరీ స్వాగతించారు. మా కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన మొదటి అమ్మాయిని. ఆ జీతం వల్లే నేను, నా కుటుంబం మంచి జీవితాన్ని పొందాం. అందుకే నా వృతికి న్యాయం చేయాలని ఆ రోజే అనుకున్నా.

**ఫిర్యాదుల్ని లెక్కచేయలేదు. .** టికెట్ కలెక్టర్ ఉద్యోగంలో ఎన్నో సవాళ్లు ఉంటాయి. వాటిని అధిగమించే చీఫ్ టికెట్ ఇన్‌స్పెక్టర్ స్థాయికి వచ్చా. ఏవో కారణాలు చెప్పి టికెట్ లేకుండా రైలెక్కేవారుంటారు. టికెట్ కొనే సమయంలేదని కొందరు. పాత టికెట్టు చూపించేవారు మరికొందరు. కానీ రైల్వే ఎంతోమందికి జీవనోపాధినిస్తోంది. అతి పెద్ద రవాణా వ్యవస్థ. అలాంటి సంస్థను కాపాడాల్సిన బాధ్యత ప్రయాణికులకు ఉంది. అందుకే ముందు వాళ్ల బాధ్యతారాహిత్యాన్ని గుర్తుచేస్తా.. ఆ తర్వాతే ఫైన్లు వేస్తాం. ఎవరెన్ని సాకులు చెప్పినా నా డ్యూటీ నేను చేయాలికదా. ఈ నేపథ్యంలో నాపై ఎన్నో ఫిర్యాదులు పై అధికారులకెళ్లాయి. అలా 10 సార్లు సమాధానం చెప్పా. నా తప్పులేదని తేలింది. నిజాయితీగా, పారదర్శకంగా ఉండటకూడా అంత తేలికైన విషయం కాదు. కానీ నా ఉద్యోగాన్ని కచ్చితంగా చేశాను కాబట్టే ఏప్రిల్ 2022 నుంచి మార్చి 2023 మధ్య ఏడాదిలో రూ.1.06 కోట్ల జరిమానా సొమ్మును సంస్థకి ఇవ్వగలిగా. అలాగని ప్రయాణికుల కష్టాలు పట్టవు అనుకొంటే



పొరపాటు. ఓసారి రద్దీ బాగా ఉన్న రైల్లే ఓ పాపకు మూర్ఛ వచ్చింది. పాపం వాళ్లమ్మకి ఏం చేయాలో తెలీక ఏడుస్తోంది. వెంటనే నేను ఆ పాపను మోసుకుని వేగంగా పరుగెత్తి ఆసుపత్రిలో చేర్పించా. మరోసారి. రద్దీ రైల్లో జనాలమధ్య ఊపిరాడక వేదన అనుభవిస్తున్న ఇద్దరు వృద్ధుల్ని బయటికి తెచ్చి ప్రాణాలు కాపాడాను. ఇదే తృప్తిగాఉంది. రైల్వేలో 20 ఏళ్ల అనుభవం నాకు ఉంది. ఈఢ్లెట్గా వచ్చిన గుర్తింపుకంటే రైల్వేలో వచ్చిందే ఎక్కువ చేసే పనిని ఇష్టంగా, బాధ్యతగా చేస్తే ఏ సంస్థయినా అక్కున చేర్చుకుంటుంది. అందుకు నేనే ఉదాహరణ. మహిళలు ఏ రంగంలోకి వెళ్లినా కుటుంబ సహకారం తప్పనిసరిగా ఉండాలి. మావారు పోలీస్‌శాఖలో ఉన్నారు. మాకో పాప. వాళ్ల ప్రోత్సాహంతోనే విధుల్లో రాణించగలుగుతున్నా. ❑

# కూరగాయలతో కొవ్వు తగ్గించుకోండి..



**కొంతమందికి పొట్ట వద్ద కొవ్వు పేరుకుపోయి చూడటానిక ఎబ్బెట్టుగా అనిపిస్తుంది. అయితే కూరగాయలతోనే ఈ కొవ్వును తగ్గించుకోవచ్చు .**

- కొవ్వును కరిగించేందుకు గుమ్మడికాయ తీసుకోవడం మంచిది. మంచి గుమ్మడితో కూర చేసుకుని తినడం, బూడిద గుమ్మడి జ్యూస్ చేసుకుని తాగడం మంచి ఫలితాలనిస్తుంది.
- ఆహారంలో పచ్చి మిరపకాయలను విరివిగా వాడటం ద్వారా కూడా కొవ్వు కరుగుతుందని నిపుణులు మాట.
- కాలీఫ్లవర్, క్యాబేజీలను మన ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల వీటిలో ఉండే పీచు పదార్థాలు పొట్ట పెరగడాన్ని ఆరోగ్యంగా అరికడతాయి.
- అదేవిధంగా వారానికి రెండు మూడు సార్లు పుట్టగొడుగులు తీసుకో వడం కూడా కొవ్వు కరిగించడానికి తోడ్పడుతుంది. పుట్టగొడుగుల్లో ఉన్న ప్రోటీన్లు మన శరీరంలో మెటబాలిజంను బాగా పెంచుతాయి. దీంతో కొవ్వు బాగా కరుగుతుంది.
- ఎక్కువ మోతాదులో ఆకుకూరలు తీసుకోవడమూ శరీరంలోని అదనపు కొవ్వును కరిగించడానికి తోడ్పడుతుంది. ❑

**చెలి చిట్కా**

దుస్తులపై కుంకుమ మరకలు పడితే.. ఆ ప్రాంతాన్ని ముందుగా చల్లని నీటితో తడ పండి. తర్వాత మొక్కజొన్న పిండితో రుద్ది కాసేపయ్యాక ఉతికేయండి. ❑

# ఎండలో బార్లీ దివ్యౌషధం



**పోషకాలు అందించే బార్లీ ఈ వేసవికి సహజసిద్ధమైన ఔషదం లాంటిది. శరీరంలోని వేడిని దగ్గించి, తక్షణ శక్తిని అందించే గుణాలు ఇందులో పుష్కలం. అసలు ఇది ఎలా మేలుచేస్తుందంటే..**

- బార్లీలోని పీచు పదార్థాం జీర్ణాశయాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.
- క్యాల్షియం, ఇనుము, మాంగనీసు, మెగ్నీషియం, జింక్, రాగి.. వంటి ఖనిజ లవణాలతో పాటు విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తుంది బార్లీ.
- ఈ గింజలు హృద్రోగాలను దరి చేరనివ్వవు. అధిక బరువును తగ్గిస్తాయి. అలాగే కొలెస్ట్రాల్ తగ్గడమే కాదు. వ్యాధినిరోదక శక్తి కూడా పెరుగుతుంది.
- బార్లీ శరీరంలో అధిక నీటిని తొలగిస్తుంది. మూత్ర సంబంధ సమస్యలను కూడా అదుపులో ఉంచుతుంది.
- బార్లీ నీటికి మజ్జిగ, నిమ్మరసం, తేనె, నారింజ రసాన్ని కలుపుకొని తాగితే .. రుచిగా ఉండడమే కాదు వేసవిలో శరీర ఉష్ణోగ్రత అదుపులో ఉంటుంది. ఎవరైనా బార్లీ నీటిని తాగచ్చు.
- బార్లీని లేత గోధుమ వర్ణం వచ్చే వరకు వేయించుకొని, పొడి చేసుకోవాలి. మూడు కప్పుల నీటిని పొయ్యి మీద పెట్టి మరిగించాలి. అలాగే రెండు చెంచా బార్లీ పొడిని పావు కప్పునీటిలో ముందుగా కలిపి ఉంచుకోవాలి. మరిగిన నీటిలో ఈ మిశ్రమాన్ని కలపాలి. పది నిమిషాలు ఉడికించి చల్లార్చి వడకట్టుకోవాలి. ఈ నీటికి పావుగ్లాసు పల్చని మజ్జిగ, చిటికెడు ఉప్పు కలిపి ఈ వేసవిలో తరచూ తాగితే మంచిది. ❑

# మామిడి ఒరుగులు ..



వేసవిలో వచ్చే పుల్లటి మామిడి కాయలంటే ఎవరికిష్టం ఉండదు. వాటితో పచ్చడి, పులిహోర చేసుకుంటాం. పప్పులు, కూరల్లోనూ వేసుకుంటాం. మరీ ముఖ్యంగా ఆవకాయ పెట్టుకుని నిల్వ చేసుకుంటాం.

కొంతమంది ఒరుగుల్లా తయారుచేసి, నిల్వ చేసుకుని వాడుకుంటారు. రెండు మూడు కిలోల మామిడి కాయలను మొదట శుభ్రంగా కడిగి తడిపోయేలా తుడావలి. ఆ తర్వాత పొట్టు తీసి నిలువుగా ముక్కలుగా కోసుకోవాలి. లోపలి టెంకను తీసేయాలి. ఇప్పుడు మరోసారి కడిగి తుడిచి పెట్టుకోవాలి. వీటిలో ఓ గుప్పెడు (దాదాపు 100 గ్రా) ఉప్పువేసి బాగా కలిపి రెండు రోజులపాటు పక్కన పెట్టాలి. మధ్యమధ్యలో కలుపుతూ ఉండాలి. ఆ తర్వాత ఈ ముక్కలను రెండు రోజులపాటు ఎండలో అరబెట్టాలి. ఆ ముక్కల్లో వచ్చిన నీటిని పారబోయొద్దు. ఎండబెట్టిన మామిడి కాయ ముక్కలను ఆ నీటి లోనే మళ్లీ నాలుగైదు రోజుల పాటు వేస్తూ, ఎండలో ఆరబెడుతూ ఉండాలి. ఇలా చేస్తే అంబురాలు ఫెళఫెళలాడుతూ తయారువు తాయి. వీటిని రెండు, మూడేళ్ల వరకు నిల్వ చేసుకోవచ్చు.

**వినియెగమిలా..** తయారుచేసి పెట్టుకున్న మామిడి ఒరుగులను పచ్చళ్లు, శాకాహార, మాంసాహార కూరల్లోనూ వేసుకోవచ్చు. రుచి కూడాచాలా బాగుంటుంది. ❑

# పోషకాలతోనే ఎదుగుదల




**సి విటమిన్..** వర్ణ మయమైన బెలొ ఎప్పర్స్, కాలీఫ్లవర్, బ్రొకోలీ వంటి తాజా కూరగాయలు, నారింజ, బత్తాయి, ఫైనాపిల్,జామ, స్ట్రాబెర్రీ, బొప్పాయిని రోజూ ఆహారంలో ఉండేలా చూడాలి. వీటిలో పుష్కలంగా ఉండే విటమిన్–సి పిల్లల్లో వ్యాధినిరోదక శక్తిని ఇనుమడింప చేస్తుంది. వారి జ్ఞాపకశక్తిని పెంచుతుంది. ఐరన్ లోపాన్ని సరిచేస్తుంది. పండ్లలోని పీచు జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది.

**విటమిన్ ఇ :** ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ నరాల వ్యవస్థను బలోపేతం చేస్తుంది. కణ విభజనలో ప్రధానపాత్రలో ఈ విటమిన్ ఎక్కువగా తీసుకుంటుంది. వెజిటబుల్ ఆయిల్స్, గింజధాన్యాలు, విత్తనాలు, ఆకుకూరల తోపాటు ఆకుపచ్చగా ఉండే కూరగాయలన్నింటినీ పిల్లల ఆహారంలో భాగం చేయాలి. వీటిలోని విటమిన్ ఈ వ్యాధినారో ధక శక్తిని పెంచు తుంది. విటమిన్ కే2 ఎముకలకు క్యాల్షియం అందేలా చేస్తుంది. పులియబెట్టిన పెరుగు వంటి ఆహారం తోపాటు గుడ్డు, మాంసాహారం ద్వారా కె2 విటమిన్ పిల్లల ఎముకలను బలోపేతం చేస్తుంది.

**సెలెనొయ ..** ఖనిజ లవణాల్లో ఒకటైన సెలెనియం యాంటీ ఆక్సి డెంట్స్‌గా పనిచేస్తుంది. బీన్స్, చిక్కుడు, పుట్ట గొడుగులు, పొద్దుతిరుగుడు విత్తనాల్లో ఉండే సెలెనియం చిన్నారులకు అందిస్తే చాలు. అమినో యాసిడ్ ఉండే పాల ఉత్పత్తులు, గుడ్లు, మాంసాహారం, గింజలు వంటివి పిల్లల ఎదుగుదలకు తోడ్పడుతాయి.

**ఐరన్...** కండరాలు బలోపేతంగా ఉండాలంటే జింక్, ఐరన్ ఉండే ఆహారాలను అందించాలి. ముదురాకుపచ్చ ఆకుకకూరలు, కూరగాయలతోపాట గుమ్మడి విత్తనాలు, గుడ్లు, మాంసాహారం ద్వారా జీవక్రియల ను సక్రమంగా జరిగేలా చేయొచ్చు. బాల్యం నుంచి పోషక విలువలున్న ఆహారం అందితేనే పిల్లల ఎదుగుదల బాగా జరుగుతుంది. ❑

# అభయముద్ర



కొంతమంది ఎదుటివారిని చూసి వారు రెండు చేతలతో సంపాదిస్తున్నారంటారు. అంటూ కేవలం చేతు లే సంపాదిసాతయా? కాదు. ఆ చేతులతో కష్టపడి పనిచేస్తేనే ఎవరికయినా ఆర్థికంగా కాస్త బాగుంటుంది. కాకపోతే పైసలు సంపాదించటంలో చేతులదే ప్రముఖ పాత్ర. చెమటోడ్చి పని చేసే వాడికి రెండు చేతులు బాగుంటేనే రోజూ పనిచేసుకుని తన కుటుంబాన్ని పోషించు కోగలుగుతాడు. అదే విధంగా భగవంతుడు కూడా మనకు ఏ దేవాలయము లోనయినా అభయముద్ర, వరముద్రతోనే దర్శనమిస్తాడు. మనం దేవుళ్లని దర్శించుకున్నప్పుడు ఆ అభయముద్రను చూడగానే మనకు ఎంతో ఆనందంగా, మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. అంటే దేవాలయంలోని మూర్తి నుండి అభయముద్ర ద్వారా మనకు ఏదో తెలియని శక్తి, వరం ప్రసాదించినట్లుగా అనిపిస్తుంది.

అదేవిధంగా మన ఇళ్లల్లో ఉండేటటువంటి దేవుడి ఫొటోల్లో కూడా దేవుడి ఫొటోల నుండి కనిపించే అభయముద్ర, వరముద్రలో నుండి కొన్ని కిరణాలు మనవైపు ప్రసరిస్తున్నట్లుగా, అవి మనలోనికి ప్రవేశిస్తున్నట్లుగా, వాటి ద్వారా మనకు ఏవో అతీత శక్తులు వస్తున్నట్లుగా అనిపిస్తుంటుంది. అదేవిధంగా లక్ష్మీదేవి ఫొటోల్లో ఉంటాయని చేతుల నుండి బంగారు నాణేలు, రూపాయి నాణేలు ఒక పళ్లెంలో పడుతున్నట్లుగా ఉంటాయి. అంటే మనం దేవుళ్లను ఆరాధించగానే అంతటి ధన, కనకరాశులు మనకు లభిస్తాయని కాదు. భగవంతుని సేవించటం వల్ల మనకు ఆ భగవంతుడు ఎలాంటి కష్టాలు రాకుండా కాపాడతాడని అర్థం. అలాంటి ముద్రలకు అర్థం నేనున్నాననే భావనను భగవంతుడు మనకు కల్పిస్తాడు. అంతేకానీ ప్రార్థించగానే కావలసినన్ని డబ్బులు, బంగారాన్ని మనకు ఇవ్వడు. అలా సాధ్యం కాదు. అభయ ముద్రలు, వరముద్రలు మనిషికి ఒక మార్గాన్ని చూపిస్తాయి. నిర్దేశిస్తాయని చెప్ప డానికే. మంచి ఏది, చెడు ఏది, ఏ పని చేయాలి.ఏ పని చేయకూడదని చెబుతాడుభగవంతుడు. ❑

ఆధ్యాత్మికం

# రోజూ పదిహేను నిమిషాలు..




ఉద యాన్నే లేవడం.. పనులన్నీ హడావిడిగా చకచకా చక్కబెట్టుకోవడం.. మరుసటి రోజుటి పనుల ఆలోచనతో పడక మీదకి చేరడం. ఇలా హడావుడిగా సాగితే ఇక ప్రశాంతత ఎక్కడిది? శారీరక ఆరోగ్యంలో భాగంగా కొన్ని పనులు తప్పక చేస్తాం కదా! అలానే మానసిక ఆరోగ్యానికీ రోజూ 15 నిమిషాలు కేటాయించమంటున్నారు నిపుణులు.

**ఆ సమయంలో..** రోజుకో కొత్త అంశాన్ని ప్రయత్నించండి. ఆరుబయట కూర్చొని కాఫీ తాగడం, చిన్న చిన్న ఎక్స‌ర్‌సైజ్‌లు, నచ్చిన కథ చదవడం.. ఇలా దేన్నైనా ఎంచుకోవచ్చు. అయితే అది హడావుడిగా కాక ప్రశాంతంగా చేసేదవ్వాలి. ఆ పదిహేను నిమిషాలూ మీ సొంతం. వేరే పనుల ఆలోచనొద్దు. ముందుగా అనుకొని కాక.. ఆ నిమిషంలో ఏది చేయాలనిపిస్తే అది చేసెయ్యండి.

- ఆ సమయం అయ్యాక ఎలా అనిపించిందో ఓ పుస్కకంలో రాయండి. ఆ రోజంతా ఎలా ఉండాలని అనుకుంటున్నదీ దానికి చేర్చండి. రోజు పూర్తయ్యాక ఎలా గడిచిందన్న దాన్నీ రాయండి. డైరీలాగే! కాకపోతే.. భావోద్వేగాల గురించే చేర్చాలి. ఇది మనసుకు సానుకూల ఆలోచనలు వెళ్లేలా ప్రేరేపిస్తుంది. మీరోజు ఎలా సాగాలని ఆశిస్తున్నారన్న దానిపై స్పష్టత రావడమే కాదు. అందుకు ఏం చేయాలన్న అవగాహనా వస్తుంది. ఉదాహరణకు ఆ రోజు అస్సలు బాగా గడవలేదూ..దాన్నే రాయండి. ఏది నచ్చట్లేదన్నది తెలిసినా మంచిదేగా! ఆ పనులకు దూరంగా ఉండే ప్రయత్నం చేయొయచ్చు.
- ఆ రోజంతా మీటింగ్‌లే.. డల్‌గా కనిపించడానికి లేదు.పూల మధ్య గడిపితే సంతోషంగా అనిపిస్తుంది. అదే చేయండి. లేదూ.. ఆ రోజు సబ్మిట్ చేయాల్సిన పనుంది. ప్రతి నిమిషమూ అమూల్యమే. ఒత్తిడికి గురైతే తప్పుల ప్రమాదం. అలాంటప్పుడు ధ్యానమో, యోగానో ప్రయత్నిస్తే సరి. ఇలా ఆ రోజు షెడ్యూల్‌ని బట్టి.. దానికి తగ్గట్టుగా మార్పు చేసుకుంటూ వెళ్లండి.
- వారం చివర్లో ఆ వారమంతా ఎలా గడిచిందో సమీక్ష చేసుకోండి. కొద్ది రోజులయ్యాక మీ మానసిక స్థితిపై పట్టు రావడాన్ని మీరే గమనిస్తారు. అంతేకాదు. పరిస్థితిని బట్టి మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి ఏం చేయాలన్న దానిపై మీకే స్పష్టత వస్తుంది అంటే.. ఆనందానికి మార్గం అర్థమైనట్లేగా ! ❑

# సహజసిద్ధమైన క్లీనర్లలతో..

కిచెన్ ప్లాట్‌ఫామ్, ఫ్లోరింగ్, గృహోపకరణాలు.. ఇలా ఇంటిని, ఆయా వస్తువుల్ని శుభ్రం చేయడానికి మార్కెట్లో దొరికే విభిన్న క్లీనింగ్ ఉత్పత్తుల్ని కొనుగోలు చేయడం మనకు అలవాటే! ఇందుకు బ్రాండ్ పేరుతో బోలెండంత డబ్బు ఖర్చు పెట్టే వారూ లేకపోలేదు. అయితే వంటింట్లోనే సహజసిద్ధమైన క్లీనర్లుండగా బయటి వాటితో పనేముందంటున్నారు నిపుణులు. ఇంట్లో లభించే కొన్ని పదార్థాలనే ఇంటిని శుభ్రం చేయడానికీ ఉపయోగించ వచ్చుంటున్నారు. ఇంతకీ, ఏంటవి? రండి.. తెలుసుకుందాం.



- కిచెన్ సింక్, ప్లాట్‌ఫామ్, కత్తులు, చాపింగ్ బోర్డు.. వంటి వాటిపై నిరంతరం తేమ ఉండడం వల్ల ఒక్కోసారి నీచు వాసన వస్తుంటాయి. అలాంటప్పుడు నిమ్మచెక్కతో వాటిని రుద్దితే అవి శుభ్రపడతాయి. చక్కటి సువాసనా వెదజల్లుతాయి. అలాగే ఇత్తడిని మెరిపించడంలో దీనిలోని ఆమ్ల గుణాలు సహకరిస్తాయి.
- వెనిగర్, నీటిని సమపాళ్లలో తీసుకొని స్ప్రే బాటిల్‌లో నింపుకోవాలి. శుభ్రం చేయాలనుకున్న వస్తువులపై ఈ మిశ్రమాన్ని స్ప్రే చేసి పొడిగుడ్డతో తుడిచేస్తే సరిపోతుంది.



- ఇక కుళాయి, షవర్‌హెడ్.. వంటివి మూసుకుపోయినప్పుడు.. వెనిగర్‌ను నేరుగా వాటి ఓపెనింగ్ దగ్గర స్ప్రే చేసి కాసేపు అలా వదిలేస్తే ప్రయాజనం ఉంటుంది.
- బేకింగ్ సోడా, నీళ్లు కలిపి పేస్ట్‌లా తయారు చేసుకోవాలి. దీన్ని జిడ్డుగా ఉన్న ప్రదేశాల్లో, దుస్తులపై పడిన గ్రీజు మరకలపై అప్లై చేసుకొని కాసేపటి తర్వాత శుభ్రం చేసుకోవాలి. తద్వారా వాటి జిడ్డుదనం తొలగిపోవడమే కాదు.. దుర్వాసనలూ మాయమవుతాయి.



- కొన్ని పాత్రలు మాడిపోయినప్పుడు వాటిని ఎంత తోమినా ఆ మరకలు తొలగిపోవు. అలాంటప్పుడు కాఫీ పొడిని వాటిపై చల్లి.. కాసేపటి తర్వాత సాధారణంగా తోమితే ఫలితం ఉంటుంది.
- అల్లం, వెల్లుల్లి, ఉల్లిపాయ.. వంటివి కట్ చేసినప్పుడు చేతుల నుంచి అదో రకమైన వాసన వస్తుంది. అలాంటప్పుడు కాస్త కాఫీ పొడి రుద్దుకుంటే ఫలితం ఉంటుంది.
- పాత్రలు మాడిపోయినా, వాటిపై జిడ్డు మరక లైనా.. ఒకట్రెండు టీబ్యాగ్స్ నానబెట్టిన నీటిలో వాటిని వేసి రాత్రంతా అలాగే ఉంచాలి. మరుసటి రోజు తోమితే అవి శుభ్రపడతాయి.
- గాలి తగలడం వల్ల కొన్నాళ్లకు రాగి వస్తువులు నల్లగా మారతాయి. అక్కడక్కడా మరకలు పడినట్లుగా తయారవు తాయి. ఇలాంటప్పుడు కొద్దిగా టొమాటో కెచప్‌ను ఒక టిష్యూ పేపర్‌పై వేసి దాంతో ఆయా వస్తువులపై రుద్ది.. ఆపై సాధారణ నీటితో శుభ్రం చేయాలి.



- బేకింగ్ సోడాను వేడి నీళ్లలో కలిపి మిశ్రమంగా తయారుచేసుకోవాలి. దీన్ని కిచెన క్యాబినెట్స్, ప్లాట్‌ఫామ్.. వంటివి శుభ్రం చేయడానికి ఉపయోగించచ్చు. ❑

## డబ్ల్యుటిసి ఫైనల్‌కు రాహుల్ ఔట్ ఇషాన్ ఇన్..!

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ వేదికగా వచ్చే జూన్ ఏడవ తేదీనుంచి ఆస్ట్రేలియాలోప్రారంభం అవుతున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కి భారత్ జట్టులో మార్పులు చేసారు. గాయపడిన ఓపెనర్ కెఎల్ రాహుల్ స్థానంలో యంగ్ వికెట్‌కీపర్ ఇషాన్ కిషన్‌ని జట్టులోకి ఎంపికచేసినట్లు బిసిసిఐ ప్రకటించింది. ఐపిఎల్ 2023లో ఆడుతూ కెఎల్‌రాహుల్ గాయపడ్డాడు. దాంతో ఇప్పటికే ఐపిఎల్ జట్టు లక్నోసూపర్‌జెయింట్స్‌ని కెఎల్‌రాహుల్ వీడగా ఆతనిస్థానంలో కరుణ్‌నాయర్‌ని తీసుకున్నారు. ఇక తుదివిడత జట్టులో కెప్టెన్‌గా రాహుల్‌శర్మ, శుభమన్‌గిల్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, అజింక్య రహానె, ఇషాన్‌కిషన్, కెఎస్‌భరత్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, శార్దూల్ ఠాకూర్, మహ్మద్‌షమీ మహ్మద్‌సిరాజ్, ఉమేష్ యాదవ్, జయదేవ్ ఉనద్కత్‌లు ఉంటారు. స్టాండ్‌బైగా రుతురాజ్‌గైక్వాడ్, ముకేష్‌కుమార్, సూర్యకుమార్‌యాదవ్‌లను ఎంపికచేసారు.

## ధోనీ కెప్టెన్సీ ఉంటే ఆర్సీబీకి టైటిల్

### పాక్‌మాజీ కెప్టెన్ వసీమ్ అక్రమ్



**ముంబయి:** ఐపిఎల్ చరిత్రలో అత్యధిక టైటిళ్లను సాధించిన జట్టుగా ముంబయి ఇండియన్స్ పేరిట రికార్డు ఉంది. కెప్టెన్ రోహిత్ సారథ్యంలోనే ఐదు కప్‌లను ముంబయి గెలిచింది. తర్వాత ఎంఎస్‌ధోనీ సారథ్యంలోని చెన్నై సూపర్‌కింగ్స్ నాలుగు టైటిళ్లను గెలిచింది. స్టార్లతోకూడిన ఆర్సీబీ జట్టుమాత్రం ఒక్కసారి కూడా కప్ గెలవలేదు. మూడుసార్లు ఫైనల్‌కు చేరినా టైటిల్‌మాత్రం సాధించలేదు. అనిల్‌కుంబ్లే 2009, డానియల్ వెటోరి 2011, విరాట్‌కోహ్లీ 2016 సారథ్యంలో బెంగళూరు ఫైనల్‌కువెళ్లింది. ప్రస్తుత సీజన్‌లో ప్లే ఆఫ్స్ రేసులో నిలిచింది. ఈక్రమంలో ఆర్సీబీ టైటిల్‌గెలవలేక పోవడంపై పాక్‌మాజీ కెప్టెన్ వసీమ్ అక్రమ్ తీవ్ర వ్యాఖ్యలుచేసాడు. ఆర్సీబీ కూడా మూడు ఐపిఎల్ టైటిళ్లను గెలిచేది. ఎంఎస్‌ధోనీ వారికి కెప్టెన్‌గా ఉండి ఉంటే అది సాధ్యం అయ్యేది. ఇప్పటివరకూ బెంగళూరు ఒక్కటీ గెలవేలుద. అయినా ఫ్యాన్స్‌నుంచి భారీ మద్దతు వస్తోంది. టాప్ ప్లేయర్లు ఆజట్టుసొంతం. విరాట్‌వంటి స్టార్‌ప్లేయర్‌ఉన్నా దురదృష్టవశాత్తూ విజేతగా నిలవలేకపోతోంది. అదే ధోనీ ఆర్సీబీ కెప్టెన్ అయి ఉంటే ఆమూడు టైటిళ్లను గెలిచేది. జట్టుకు కెప్టెన్‌గా ఉండటం ధోనీకి అలవాటుగా మారిపోయింది. విరాట్‌కూడా ఇదేబాటలో ఉన్నా ధోనీ మాయమాత్రంప్రత్యేకం అన్నాడు. ఆతడి మదిలో మ్యాచ్‌కు సంబంధించినన రపణాళికలు సిద్ధంగా ఉంటాయని, బయటకు కూల్‌గా కనిపించినా దోనీ ప్లాన్ మాత్రం జరుపుతూనే ఉంటాడని వెల్లడించాడు. విరాట్‌కూడా ఆటగాళ్లనుప్రోత్సహిస్తాడని, ధోనీ కూడా కూల్‌గా సహచరల్లో విశ్వాసం నింపుతాడన్నాడు.



## ఐసిసి ఫస్ట్‌ర్యాంక్ 48 గంటల్లో ఆవిరి!

**కరాచి:** ఐసిసి వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో తొలిసారి నిలిచిన పాకిస్థాన్‌కు ఆ ఆనందం 48 గంటల్లోనే ఆవిరి అయిపోయింది. రెండు రోజులకే మూడోస్థానానికి పడిపోయింది. న్యూజిలాండ్‌తో జరిగిన చివరి వన్డేలో ఓడిన పాక్ తొలతిస్థానాన్ని ఆస్ట్రేలియాకు కోల్పోయింది. కివీస్‌తో జరిగిన ఐదు వన్డేల సిరీస్‌ను 4:1 తేడాతో గెలిచినా చివరి మ్యాచ్‌లో ఓడిపోవడంతో పాకిస్థాన్ టాప్ పొజిషన్‌నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. న్యూజిలాండ్‌తోజరిగిన నాలుగో వన్డేలో 102 పరుగులు తేడాతో గెలిచిన పాక్ డెసిమల్స్‌తేడాతో భారత్, ఆస్ట్రేలియా జట్లను వెనక్కినెట్టి ఐసిసి ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్‌స్థానానికి వచ్చింది. పాకిస్థాన్ వన్డేల్లో నంబర్‌వన్‌జట్టుగా నిలవడం ఇదేతొలిసారికావడంతో పాక్ ఫ్యాన్స్ సంతోషించారు. అదేసమయంలో బాబర్ ఆజమ్ 97 ఇన్నింగ్స్‌లో వన్డేల్లో వేగంగా ఐదువేల పరుగుల మైలురాయిని చేరుకున్న క్రికెటర్‌గా రికార్డు సృష్టించాడు. చివరి వన్డేలో న్యూజిలాండ్ 47 పరుగుల తేడాతో పాకిస్థాన్‌ను ఓడించింది. దీనితో పాక్ మూడోస్థానానికి పడిపోయింది. 113 పాయింట్లతో ఆసీస్ తొలిస్థానంలో ఉంటే 113 పాయింట్లతోనే భారతక్ష్ రెండోస్థానంలోనిలిచింది. 112పాయింట్లతో పాక్ తర్వాతస్థానంలోనిలిచింది. పాక్‌చేతిలో వన్డేసిరీస్‌లో ఓడిన న్యూజిలాండ్ పాయింట్లపట్టికలో ఐదో స్థానంలో నిలిచింది. న్యూజిలాండ్‌పై అద్భుతంగా ఆడినట్లు చెప్పిన బాబర్ ముగింపు మాత్రం తాము కోరుకున్న విధంగా లేదన్నాడు. చివరివన్డేలో తాము టాపర్డర్ ఆకట్టుకోలేకపోయిందన్నాడు. ఆఘా, ఇఫ్తికర్‌మంచి భాగస్వామ్యం ఇచ్చినా గెలవలేకపోయామన్నాడు.

## లక్నో జట్టుకు పేసర్ మార్క్‌వుడ్ దూరం!



**లక్నో:** ఐపిఎల్ 2023 సీజన్‌లో లక్నో సూపర్‌జెయింట్స్‌కు మరో షాక్ తగిలింది. తొడ కండరాల గాయంతో కెప్టెన్ రాహుల్ సీజన్ మొత్తానికి దూరం కాగా తాజాగా స్టార్ పేసర్ మార్క్‌వుడ్ టోర్నీ నుంచి తప్పుకున్నాడు. తన సతీమణి సారా లోన్స్‌డేల్ రెండో బిడ్డకు జన్మనివ్వడంతో ఈ ఇంగ్లండ్‌పేసర్ స్వదేశానికి వెళుతున్నాడు. ఈ అంశాన్ని ఆతడే స్వయంగా లక్నో సూపర్ జెయింట్‌సన మీడియా ప్రతినిధికి వెల్లడించాడు. ఈ విడియోను లక్నో యాజమాన్యం ట్విట్టర్ వేదికగా అభిమానులతో పంచుకుంది. ఈ సీజన్ ప్రారంభానికి ముందే మార్క్‌వుడ్ మేనేజ్‌మెంట్‌కు సైతం తెలిపాడు. రెండో బిడ్డ న్మించిన తర్వాత వెళ్లిపోతానని కూడా చెప్పాడు. మళ్లీ వస్తాడా రాడా అనేదానిపై స్పష్టత లేదు. ఆతడు చెప్పినమాటలు వింటేమాత్రం మళ్లీ వచ్చే ఛాన్స్ లేదు. ఈసీజన్‌లో ఇప్పటివరకూ నాలుగు మ్యాచ్‌లు ఆడిన మార్క్‌వుడ్ 11 వికెట్లతో జట్టు విజయంలో కీలకంగా నిలిచాడు. నాభార్య ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అందుకే స్వదేశానికి వెళ్లాలనుకుంటున్నా. మళ్లీకచ్చితంగా రావడానికి ప్రయత్నిస్తా. నన్ను క్షమించండి ఈసీజన్‌లో నాలుగు మ్యాచ్‌లు మాత్రమే ఆడాను. ఆడిన మ్యాచ్‌ల్లో వికెట్లుకూడా తీసాను అని చెప్పాడు. లక్నో ఫ్రాంఛైజీలోభాగం కావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపాడు. గాయాల బెడదతో సతమతం అవుతున్న లక్నోకు మార్క్‌వుడ్ దూరం కావడం కోలుకోలేని షాక్. ఈసీజన్‌లో ఇప్పటివరకూ 11 మ్యాచ్‌లు ఆడిన లక్నోన ఐదుమ్యాచ్‌ల్లో మాత్రమే విజయం సాధించి పాయింట్లపట్టికలో మూడో స్థానంలోకొనసాగుతోంది. చివరిమూడుమ్యాచ్‌లకు మూడు గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రెండు విజయాలుసాధిస్తే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది.



## స్పైడర్‌మ్యాన్ మూవీకి గిల్ డబ్బింగ్

**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌లో అదరగొడుతున్న టీమిండియా యువ ఓపెనర్ శుభమన్‌గిల్ కొత్త ఛాన్స్ కొట్టేస్తున్నాడు. హాలివుడ్‌మూవీ స్పైడర్ మ్యాన్ ఎక్రాస్‌ది స్పైడర్‌వెర్స్‌కు శుభమన్ గిల్ డబ్బింగ్ చెపుతున్నాడు. గిల్ హిందీతోపాటు పంజాబీ వెర్షన్‌లకు తన వాయిస్‌ను ఇస్తాడు. ఈ సమాచారం మూవీమేకర్స్ సోమవారం వెల్లడించారు. ఈ యానిమేషన్‌చిత్రాన్ని సోని పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇండియా దేశవ్యాప్తంగా జూన్‌రెండున విడుదల చేయనుంది.

ఈ మూవీ పది భాషల్లో రిలీజ్‌కానుంది. కాగా పవిత్ర ప్రభాకర్ అలియాస్ ఇండియన్‌స్పైడర్‌మ్యాన్ అనే క్యారెక్టర్‌నేపథ్యంలో ఇండియన్ వెర్షన్‌మూవీ సాగుతుంది. హిందీ, పంజాబీ భాషల్లో ఇండియన్ స్పైడర్‌మ్యాన్ చిత్రానికి వాయిస్ అందించడం చాలా సంతోషంగా ఉందని గిల్ అన్నాడు. ఈ సినిమా విడుదలకోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లుచెప్పాడు. మంచి ఫామ్‌లో ఉన్న గిల్ గుజరాత్ టైటాన్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. మెగా టోర్నీలో ఇప్పటివరకూ 11 మ్యాచ్‌లు ఆడిన గిల్ నాలుగు అర్ధసెంచరీలతో 469 పరుగులుచేసాడు.

## గిల్ మరింత దూకుడు పెంచాల్సిందే: సెహ్వాగ్




**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో చెలరేగుతున్న శుభమన్‌గిల్ ఇదే ఫామ్‌తో కొనసాగాలని, అన్ని ఫార్మాట్లలోను గిల్ ఫామ్‌లో ఉన్నా ఇంకా మెరుగ్గా పరుగులుచేయాలని మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ సూచించారు. ఒకవేళ నేనే గిల్‌ను అయితే మాత్రం ఇలాంటి ప్రదర్శనతో తృప్తిపడనని, మంచి ఫామ్‌లో ఉండి పరుగుల సంఖ్యను ఇంకా పెంచుకోడానికి కృషిచేస్తానన్నాడు. ఇపుడు గిల్ విషయంలో మాత్రం పెద్దగ ఆమెరుగుదల లేనట్లుంది. షాట్లు అద్భుతంగా పడుతున్నప్పటికీ ఇంకాస్త దూకుడు ప్రదర్శించాలని, లీగ్‌దశలో చివరి మ్యాచ్‌ల్లో భారీగా పరుగులు చేయాలని, ఈసీజన్‌లో ఆతడినుంచి సెంచరీవస్తుందని ఆశిస్తున్నట్లు సెహ్వాగ్ పేర్కొన్నాడు. చివరివరకూ మరింత దూకుడుతో ఆడాలని, మరిన్ని పరుగులుచేయాలన్నాడు. సీజన్‌ముగిసేసరికి కనీసం 600 నుంచి 700 పరుగులుచేయాలన్నాడు. లక్నో సూపర్‌ఝెయింట్స్‌పై సూపర్ ఇన్నింగ్స్ ఆడిన గుజరాత్ టైటాన్స్ ఓపెనర్‌శుభ్‌మన్‌గిల్ 94 పరుగులతో సెంచరీ మిస్‌చేసున్నాడు. గుజరాత్ తరపున అత్యధికపరుగులుచేసిన బ్యాటర్ల జాబితాలో గిల్ తొలిస్థానంలో ఉన్నాడు. 469 పరుగులుచేసాడు. ఆతడికి చాలాదూరంలో హార్ధిక్ పాండ్యా 277 పరుగులతో రెండోస్థానంలో నిలిచాడు.

## వాణిజ్యం

## ఇన్వెస్టర్లకు చాట్‌జిపిటి కాసుల పంట..

**ముంబై, మే 8:** సాధారణంగా పెట్టుబడులు పెట్టే వారు తమ సొంత పరిజ్ఞానంతో లేదా కొందరు అందించే సూచనలతో ట్రేడింగ్ చేస్తుంటారు. మరికొందరు రిస్క్ తీసుకోలేక మ్యూచువల్ ఫండ్ స్కీమ్‌లలో పెట్టుబడులు పెడుతుంటారు. కానీ ఇప్పుడు ఏఐ ట్రెండ్ ఇందులో సంచలనాలను సృష్టిస్తోంది. పర్సనల్ ఫైనాన్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. స్టాక్ పికింగ్‌లో కొంతమంది ప్రముఖ ఇన్వెస్టర్లను ఫాలో అవటం కంటే చాట్‌బాట్ మెరుగైన సలహాలు ఇస్తున్నట్లు కూడా నివేదికలు చెబుతున్నాయి. మార్చి 6-ఏప్రిల్ 28 మధ్య ఫైండర్ డాట్‌కామ్ నిర్వహించినప్రయోగంలో చాట్‌జిపిటి ద్వారా ఎంపిక చేయబడిన 38 స్టాక్‌ల డమ్మీ పోర్ట్ ఫోలియో 4.9శాతం రాబడిని అందించింది. ఇది టాప్ 10 మ్యూచువల్ ఫండ్స్ సగటు కంటే చాలా ఎక్కువని తేలింది. చాట్‌జిపిటి రాక ప్రపంచ వ్యాప్తంగా అనేక విషయాల్లో మార్పులకు నాంది పలికింది. తాజాగా ఫండ్ మేనేజర్ సూచించిన స్టాక్‌లనుంచి చాట్‌జిపిటి రూపొందించిన డైవర్సిఫైడ్ పోర్ట్ ఫోలియోతో కూడిన ఫండ్‌లు మెరుగైనరాబడిని ఇచ్చాయని తెలుస్తోంది. ఫండ్ మేనేజర్లు పెట్టుబడిదారులకు మంచి రాబడిని అందించగల ఫండ్‌లను ఎంచుకుంటారు. కానీ ఇప్పుడు చాట్‌జిపిటి ఈ పనిని చాలా బాగా చేస్తోంది. ఏఐ టూల్ చాట్‌జిపిటి సూచించిన కంపెనీలకు తక్కువ రుణ భారం ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే ఈ టూల్ సదరు కంపెనీల గ్రోత్ హిస్టరీ వంటి అంశాలను కూడా పరిగణలోకి తీసుకుంటున్నట్లు తెలుసోతనంది. చాట్‌జిపిటి సూచించిన కంపెనీలజాబితాలో మైక్రోసాఫ్ట్, నెట్‌ఫ్లిక్స్, వాల్‌మార్ట్ కూడా ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుతం చాట్‌జిపిటిలో ఈ సేవలు కేవలం పెయిడ్ యూజర్లకు మాత్రమే అందుబాటులో ఉన్నట్లు తెలుస్తోంది. దీనికోసం నెలవారీ రుసుము 20 డాలర్లుగా ఉంది. అయితే ఈ తరహా పెట్టుబడి నిర్ణయాలు ప్రస్తుతం కొత్త కాబట్టి కొంత జాగ్రత్త పాటించాలి.




## భారత కరెన్సీని వినియోగించుకోలేకపోతున్నాం: రష్యా మంత్రి

**న్యూఢిల్లీ, మే 8:** భారత బ్యాంకుల్లో తమ దేశానికి చెందిన వందల కోట్ల రూపాయలు పోగుపడి ఉన్నాయని రష్యా విదేశాంగ మంత్రి సర్గే లవ్రోవ్ అన్నారు. ఆ సొమ్మును తాము వినియోగించలేకపోతున్నామని వ్యాఖ్యానించారు. ఇటీవల గోవాలో జరిగిన షాంఘై సహకార సంస్థ విదేశాంగ మంత్రుల మండలి సమావేశంలో భాగంగా మీడియాతో మాట్లాడుతూ ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. 'ఇదొకసమస్య. మేం ఆ నగదును వినియోగించాల్సిన అవసరం ఉంది. అందుకోసం ఆ రూపాయలను మరో కరెన్సీలోకి మార్చాలి. మా భేటీలో ఈ విషయంపై చర్చించాం" అని లవ్రోవ్ తెలిపారు. ఎస్‌సిఐ సమావేశానికిఅనుబంధంగా భారత విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్, లవ్రోవ్ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో మొదటి 11నెలలు రష్యాకు భారత ఎగుమతులు 11.6శాతం తగ్గి 2.8బిలియన్ల డాలర్లకు చేరాయి. అదే సమయంలో దిగుమతులు 41.56 బిలియన్ డాలర్లకు పెరిగాయి. ఈ మేరకు వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ గణాంకాలు వెల్లడించింది. ఉక్రెయిన్‌పై దాడి వల్ల పశ్చిమ దేశాలు విధించిన ఆంక్షలతో ఆదాయం కోసం రష్యా తక్కువ ధరకే క్రూడాయిల్‌ను విక్రయిస్తుండడమే ఇందుకు కారణం. దీనిని భారత్ తనకు అనుకూలంగా మార్చుకుంది. దాంతో భారత్ మాస్కోకు అతిపెద్ద చమురు దిగుమతిదారుగా మారిపోయింది. ఏప్రిల్ నెలలో ఇరాక్, సౌదీ అరేబియా దేశాల నుంచి భారత్‌కు అయిన చమురు దిగుమతుల కంటే రష్యా వాటానే ఎక్కువగా ఉంది. ప్రస్తుతం భారత చమురు అవసరాల్లో 36శాతం ఒక్క రష్యానే తీరుస్తోంది. ఏప్రిల్‌లో భారత్ సగటున 4.6 మిలియన్ బ్యారెళ్ల చమురును దిగుమతి చేసుకోగా, అందులో ఒపెక్ దేశాలు 2.1 మిలియన్ బ్యారెళ్లు ఎగుమతి చేయగా, రష్యా 1.67 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును భారత్‌కు ఎగుమతి చేసింది.





## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాల్లో ముగిసాయి. ఉదయమే సానుకూలంగా ప్రారంభమైన మార్కెట్లు రోజంతా అదేబాటలో పయనించాయి. ఏ దశలోనూ దిగజారలేదు. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలతో పాటు విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు, బలమైన త్రైమాసిక ఫలితాల వంటి కారణాలు సూచీలను ముందుకు నడిపించాయి. చివరికి సెన్సెక్స్ 709.96 పాయింట్లు పెరిగి 61,764.25 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 195.40 పాయింట్లు పెరిగి 18,264.40 పాయింట్ల వద్ద నిలిచింది. సన్‌ఫార్మా, ఎల్‌అండ్‌టి, నెస్లే ఇండియా వంటి షేర్లు మాత్రమే నష్టపోయాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎన్‌టిపిసి, హెచ్‌సిఎల్ టెక్, మహీంద్రా అండ్ మహీంద్రా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, మారుతి సుజుకి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మార్చితో ముగిసిన త్రైమాసికానికి సంబంధించి కోల్ ఇండియా ప్రకటించిన ఫలితాలు ఇన్వెస్టర్లను నిరాశపర్చాయి. దీంతో ఈ కంపెనీ షేర్లు మూడుశాతానికిపైగా నష్టపోయింది. చివరికి 1.83 శాతం క్షీణించి రూ.233.05 వద్ద నిలిచింది. కెనరా బ్యాంకు సోమవారం ఫలితాలను ప్రకటించింది. ఏకీకృత ప్రాతిపదికన నికర లాభం దాదాపు రెండింతలు పెరిగి రూ.3,174.74కి చేరింది. కంపెనీ షేరు 1.37శాతం పెరిగి 314.20 రూపాయల వద్ద నిలిచింది. పెన్నార్ ఇండస్ట్రీస్‌కు రూ.682 కోట్లు విలువ చేసే ఆర్డర్లు లభించాయి. దీంతో కంపెనీ షేరు సోమవారం 6.08 శాతం పెరిగి 75 రూపాయల వద్ద స్థిరపడింది.

## కేంద్రానికి ఆర్‌బిఐ నుంచి భారీ నగదు బదలీ

**న్యూఢిల్లీ, మే 8:** భారతీయ రిజర్వ్ బ్యాంకు నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం డివిడెండ్ ఆదాయాన్ని పొందుతుంది. అయితే 2024లో కేంద్రం ఈ మార్గం ద్వారా అధిక ఆదాయాన్ని పొందనుందని తెలుస్తోంది. వివరాలోలకి వెళితే విదేశీ కరెన్సీ ట్రేడింగ్ ద్వారా భారతీయ రిజర్వ్ బ్యాంకు గణనీయమైన లాభాలను ఆర్జించిందని తెలుస్తోంది. అయితే ఇవి పరోక్షంగా భారత ప్రభుత్వానికి మంచి రాబడిని అందించనున్నాయని తెలుస్తోంది. బడ్జెట్ అంచనాల ప్రకారం కేంద్రానికి రూ.48వేల కోట్లు వస్తాయని అంచనా వేశారు. అయితే పెద్ద స్థాయిలో డాలర్ అమ్మకాలు, తక్కువ ప్రొవిజనింగ్ అవసరాల దృష్ట్యా అంచనాలకు మించి డివిడెండ్ చెల్లింపులు ఉండవచ్చని నిపుణులు చెబుతున్నారు. తాజా పరిస్థితులను చూస్తుంటే రిజర్వ్ బ్యాంకు ఈ సారి కేంద్ర ప్రభుత్వానికి రూ.70 వేల నుంచి రూ.80వేల కోట్ల మధ్య ఉండవచ్చని ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంకు, భారత ఆర్థిక వేత్త గౌరా సేన్‌గుప్తా అంచనా వేశారు. గత సంవత్సరం సెంట్రల్ బ్యాంకు రూ.30,307 కోట్ల మిగులును కేంద్రానికి బదలీ చేసింది. డివిడెండ్లపై అధిక అవుట్ గో సంవత్సరంలో అధిక వడ్డీరేట్లు కారణంగా కూడా ఉండవచ్చు. ఆర్‌బిఐ రివర్స్ రెపో మోడ్‌లో ఉందని బ్యాంకు ఆఫ్ బరోడా చీఫ్ ఎకనామిస్ట్ మదన్ సబ్నవిస్ తెలిపారు. బాండ్ హోల్డింగ్‌లపై వడ్డీ ఆదాయం, లిక్విడిటీ సర్దుబాటు సౌకర్యం కూడా గణనీయంగా ఎక్కువగా ఉండదని అంచనా. అలాగే సెంట్రల్ బ్యాంకు లోన్స్ అండ్ అడ్వాన్సుల నుంచి వచ్చే వడ్డీ ఆదాయంలో తీవ్ర పెరుగుదలకు దారితీయవచ్చని తెలుస్తోంది.





## కోకాకోలా, పెప్సీలకు సూడాన్ షాక్..

**ముంబై, మే 8:** ప్రపంచ వ్యాప్తంగా కోకాకోలా, పెప్సీ కంపెనీల శీతలపానీయల ఉత్పత్తులు చాలా ప్రాచుర్యం పొందాయి. ఎన్ని స్థానిక ఉత్పత్తులు ఉన్నప్పటికీ, ఈ రెండు కంపెనీల హవా మాత్రం తగ్గడం లేదు. ఈ కంపెనీల వ్యాపారానికి సంబంధించి చరిత్ర పుటల్లో చాలా పేజీలు ఉన్నాయి. అయితే ఈ ప్రపంచ దిగ్గజ కంపెనీలు సుడాన్ దేశంలోని వివాదం కారణంగా ప్రభావితం అవుతున్నాయి. గమ్ అరబిక్ సరఫరా కొరతను అధిగమించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇది అత్యంత డిమాండ్ ఉన్న ఉత్పత్తి. కూల్ డ్రింక్స్, కాస్మెటిక్స్, మిఠాయిలు వంటి వాటి తయారీలో ఇది చాలా ముఖ్యమైన మూలపదార్థంగా ఉంది. అందుకే 1990ల నుంచి గమ్ అరబిక్ అమెరికా ఆంక్షల నుంచి మినహాయించబడింది. గమ్ అరబిక్ అకాసియా చెట్ల నుంచి లభిస్తుంది. ప్రపంచంలో 70శాతం గమ్ అరబిక్ సరఫరా ఆఫ్రికాలోని సూడాన్ సాహెల్ ప్రాంతం నుంచి ఎగుమతి జరుగుతుంటుంది. ఇది శీతల పానీయాల్లో మూలకాలను కలిపి ఉంచేందుకు దోహదపడుతుంది. రానున్న 6నెలల్లో గమ్ అరబిక్ లభ్యతఇబ్బందికరంగా మారుతుందని కంపెనీలు ఆందోళన చెబుతున్నాయి. సుడాన్‌లో పరిస్థితులు ఎప్పుడు సాధారణ స్థితికి చేరుకుంటాయో తెలియక కొనుగోలుదారులు, విక్రయదారులు ఆందోళనలోఉన్నారు. ఈ పరిస్థితుల్లో గమ్ అరబిక్ కొనుగోలుకు కంపెనీలు ప్రత్యామ్నాయ దేశాలపై ఎక్కువగా ఆధారపడుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. గమ్ అరబిక్ లేకుండా పెప్సీ, కోక్ వంటి కంపెనీలు ఫార్ములేషన్స్ చేయలేవని గ్లోబల్ టాప్- టెన్ సప్లయర్ అయిన అగ్రిగమ్ డైరెక్టర్ వెల్లడించారు.



## కృత్రిమ మేధ అణుబాంబుతో సమానం: వారెన్ బఫెట్

**వాషింగ్టన్, మే 8:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత చాట్‌జిపిటి వినియోగంపై ప్రపంచ దిగ్గజ పెట్టుబడిదారుడు వారెన్‌బఫెట్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏఐని సృష్టించడం అంటే అణు బాంబును తయారు చేయడంతో సమానమని అన్నారు. దీంతో కృత్రిమ మేధస్సు వినియోగంపై ఆందోళన వ్యక్తంచేస్తున్న ప్రముఖుల్లో వారెన్ బఫెట్ కూడా ఒకరు. చాట్‌జిపిటి టూల్స్ వినియోగం వల్ల మానం మనుగడకు ప్రశ్నార్థకంగా మారుతుందని టెస్లాసిఇఒ ఎలాన్‌మస్క్ వ్యాఖ్యానించారు. ఏఐని నిలిపివేయాలని లేఖలు కూడా రాశారు. తాజాగా ఎలాన్ మస్క్ వ్యాఖ్యలకు ఊతం ఇచ్చేలా వారెన్ బఫెట్ ఈ తరహా వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశంగా మారింది. నెబ్రాస్కాలోని ఒమాహాలో జరిగిన బెర్క్‌షైర్ హాత్‌వే వార్షిక సమావేశంలో చర్చ సందర్భంగా వారెన్ బఫెట్ ఏఐ సాంతికే పరిజ్ఞానాన్ని అణుబాంబుతో పోల్చారు. ఈ అంశాన్ని న్యూయార్క్ పోస్ట్ నివేదించింది. కొంతకాలం క్రితం ప్రముఖ బిలియనీర్, తన స్నేహితుడు బిల్‌గేట్స్ చాట్‌జిపిటి గురించి చెప్పినప్పుడు, దాని సామర్థ్యాల గురించి తెలుసుకొని ఆశ్చర్య పోయా. కానీ సాంకేతికతపై తాను కొంచెం భయపడుతున్నానని చెప్పారు. అన్ని రకాల పనులు ఒక్కరే చేయగలిగే శక్వి సామర్థ్యాలు ఉన్నప్పుడు మనం మిగిలిన పనుల్నిచేయలేం. కొత్తగా సృష్టించలేం. మనం చేసే పని మంచిదై ఉండొచ్చు. కానీ అందులోనూ కొన్ని దుష్ప్రయోజనాలు ఉన్నాయి. అందుకు సరికొత్త నిర్వచనమే అణుబాంబు. రెండో ప్రపంచయుద్ధ సమయంలో అణుబాంబు ప్రయోగం రుజువు చేసిందని గుర్తు చేశారు. మనం ఏం చేసినా, ఏది కనిపెట్టినా 200 యేండ్ల తర్వాత ప్రపంచానికి మేలు చేసేలా ఉండాలి. ప్రపంచం మొత్తాన్ని ఏఐ మార్చేస్తుందని నమ్ముతున్నట్లు చెప్పిన ఆయన ఏ టెక్నాలజీ మానవ మేధస్సు కంటే మెరుగ్గా ఆలోచిస్తాయని తాను అనుకోవడం లేదని స్పష్టం చేశారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.